సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
బుధవారం 30 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 212
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## అవన్నీ అవాస్తవాలే..

### నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు కాలేదు వార్తలను ఖండించిన కేంద్రం

న్యూఢిల్లీ,జూలై29(సాక్ష్యం): కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దయ్యిందంటూ వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఖండించాయి. అవన్నీ అవాస్తవమని పేర్కొన్నాయి. నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు కాలేదని మంగళవారం వెల్లడించాయి. నిమిష ఉరిశిక్షను రద్దు చేస్తూ యెమెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటూ

మిగతా 2 లో..



## రేవంత్ రెడ్డికి ఊరట

### భూ వివాదం కేసులో పిటిషన్ తిరస్కరణ ఫిర్యాదుదారుకు కోర్టు ధిక్కరణ నోటీసులు

న్యూఢిల్లీ,జూలై29(సాక్ష్యం): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన కేసులో.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసింది.అయితే హైకోర్టు ఆదేశాలపై ఎన్ పెద్దిరాజు

మిగతా 2 లో..

పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి కేవలం 22 నిమిషాల్లోనే సమాధానం చెప్పామని ప్రధాని మోదీ అన్నారు. సింధూ నుంచి సింధూర్ వరకు పరాక్రమం చూపామని చెప్పారు. ఆపరేషన్ సింధూర్ త్రివిధ దళాల సమన్వయానికి నిదర్శనమని కొనియాడారు. ఆపరేషన్ సింధూర్‌పై లోక్‌సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. గతంలో దాడులు చేసి ఉగ్రవాదులు హాయిగా నిద్రపోయేవారని.. కానీ ఇప్పుడు దాడులు చేయాలంటేనే వణుకుతున్నారని అన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించిన దేశానికి చుక్కలు చూపించామన్న మోదీ.. మరోసారి పాక్ దాడి చేస్తే భారీ మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. భారత్ దెబ్బకు ఇప్పటికీ పాలక్ కోలుకోలేకపోతుందని.. దాన్ని ఎయిర్ బేస్‌లు ఇంకా ఐసీయూలోనే ఉన్నాయని ఎద్దేవా చేశారు. మేకిన్ ఇండియా డ్రోన్లు పాక్ మిస్సైల్స్‌ని కూల్చేశాయని.. భారత శక్తి ఏంటో ప్రపంచానికి తెలిసిందని అన్నారు.

# దాడులు ఆపాలని ఏ దేశాధినేతా చెప్పలేదు

## సిందూర్ శపథాన్ని నెరవేర్చాం

- త్రివిధ ధళాలకు సంపూర్ణ స్వేచ్ఛనిచ్చాం
- ఉగ్రవాద స్థావరాలను భారత్ మట్టుబెట్టింది
- ఆపరేషన్ సిందూర్‌తో మట్టిలోకి ఉగ్రవాదులు
- కాల్పుల విరమణలో మూడో దేశం జోక్యం లేదు
- ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనను తోసిపుచ్చిన మోడీ
- ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకలకు బుద్ధి చెప్పాం
- సిందూర్‌లో త్రివిధ దళాలు సత్తా చాటాయి
- కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేసిన త్రివిధ దళాలు
- ఆపరేషన్‌పై కాంగ్రెస్, విపక్షాల తీరు దారుణం
- సైన్యం స్థయిర్యం దెబ్బతినేలా వ్యాఖ్యాలు
- హెడ్‌లైన్స్‌లో ఉండేలా చేస్తున్న వారికి ప్రజల్లో స్థానం లేదు
- ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో ప్రధాని మోడీ సమాధానం



న్యూఢిల్లీ,జూలై29(సాక్ష్యం): పాక్‌తో కాల్పుల విరమణలో అమెరికా పాత్రను లోక్‌సభ వేదికగా ప్రధాని మోడీ తోసిపుచా÷-చారు. ఇందులో మూడో వ్యక్తి ప్రమేయం లేదని తేల్చి చెప్పారు. ఇదే సందర్భంలో ప్రధాని మోదీ.. కాంగ్రెస్, విపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాదులను మట్టిలో కలిపినందుకు భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం, భారత సేనల శౌర్య, ప్రతాపాల ప్రదర్శన తర్వాత విజయోత్సవాలు చేసుకుంటున్నామన్నారు. 140 కోట్ల భారతీయుల ఐక్యత, ఇచ్ఛాశక్తి ఫలాలతో భారత్ విజయోత్సవాలు

మిగతా 2 లో..

## అఖిలపక్షంకన్నా ఎన్నికల ప్రచారమే ముఖ్యమా?

- ఉగ్రవాదులను ఏరివేసామని అబద్దాలు ప్రచారం చేస్తారా
- అబద్దాల కార్ఖానాలు ఏర్పాటు చేసిన బిజెపి
- సిందూర్‌పై రాజ్యసభ చర్చలో ఖర్గే ఘాటు వ్యాఖ్యలు
- నడ్డా అభ్యంతరం....విపక్షం డిమాండ్‌తో క్షమాపణలు
- సైన్యం చేతులు కట్టేసి.. పాక్‌తో సయోధ్య
- ఉగ్రదాడులకు దీటుగా సమాధానం చెప్పడంలో విఫలం
- దమ్ముంటే ట్రంప్ వ్యాఖ్యలను ఖండించాలి
- ఆపరేషన్ సిందూర్ చర్చపై రాహుల్



న్యూఢిల్లీ,జూలై29(సాక్ష్యం): ఆపరేషన్ సిందూర్ పై రాజసభ్యలోనూ వాడీవేడీ చర్చ జరిగింది. ఈ క్రమంలో రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గేపై సభాపక్ష నేత జేపీ నడ్డా అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం తీవ్ర వాగ్వాదానికి కారణమైంది. దీంతో అధికార, విపక్ష సభ్యుల చప్పుళ్లతో సభ కొద్దిసేపు దద్దరిల్లింది. చివరకు తన వ్యాఖ్యలను నడ్డా వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పడంతో సభ సద్దుమణిగింది.పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్

మిగతా 2 లో..

# ఆదర్శ హైదరాబాద్ చేద్దాం

- హైదరాబాద్‌ను కాలుష్యరహిత నగరంగా మార్చాలి
- తగిన అవసరమైన సంస్కరణలు తీసుకురావాలి
- 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు
- మహానగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలి
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై ప్రత్యేక దృష్టి సారించాలి
- అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై దృష్టి పెట్టండి
- అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి
- కాలుష్యంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం

హైదరాబాద్ నగరంలో భూగర్భ డ్రైనేజీ, కేబుల్ వ్యవస్థపై దృష్టిసారించాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు ఆయా శాఖలు సమగ్ర డీపీఆర్ తయారు చేయాలని నిర్దేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని, నిర్మాణ రంగ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో మంచినీటి సరఫరా, మురుగు నీటి వ్యవస్థను సంస్కరించాలని, ప్రజలకు నాణ్యమైన తాగునీరు, మెరుగైన సేవలను అందించాలని సూచించారు. [illegible]నకున్న వనరులను సద్వినియోగం చేసుకునే అంశంపై జల మండలి ప్రత్యేక ప్రణాళికలను తయారు చేసుకోవాలని తెలిపారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంగళవారం సీఎం సమీక్ష నిర్వహించారు

హైదరాబాద్,జూలై29(సాక్ష్యం): హైదరాబాద్ నగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని

మిగతా 2 లో..



## యూరియాపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు

- అదనంగా ఉన్న యూరియా ఎక్కడుంది?
- ప్రభుత్వం తక్షణమే జవాబు చెప్పాలి
- జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా సున్నా
- ఖమ్మం ఇక.. బీజేపీ అడ్డా కాబోతోంది
- బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ దోబూచులాల
- బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు
- జిల్లా పర్యటనలో కార్యకర్తలతో సమావేశం




ఖమ్మం,జూలై29(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం అందజేస్తున్న యూరియా లెక్కలకు సంబంధించి రేవంత్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. తెలంగాణకు ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటివరకు 6.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని కేంద్రప్రభుత్వం అందజేసిందని స్పష్టం చేశారు. ఇంకా ఎంత యూరియా కావాలంటే అంత ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. రబీ సీజన్‌లో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని... కానీ తెలంగాణలో 12.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడు యూరియా లేదని

మిగతా 3 లో..

# రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

- ప్రాజెక్టుల్లో పేరుకున్న పూడికను తొలగిస్తాం
- 26లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న సాగర్
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- మంత్రి అడ్లూరితో కలసి సాగర్ గేట్లు ఎత్తిన మంత్రి



నాగార్జునసాగర్,జూలై29(సాక్ష్యం): రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని,అలాగే పూడిక తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జున సాగర్ మనకు ఆధునిక దేవాలయం అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

మిగతా 3 లో..

## 'కావడి' యాత్రికుల బస్సుకు ప్రమాదం

### 18 మంది మృతి, మరో 23 మందికి గాయాలు

దేవఘర్,జూలై29(సాక్ష్యం): జార్ఖండ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దేవఘర్‌లో మంగళవారం ఉదయం ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. బాబా ధామ్ (దేవఘర్) నుంచి బాసుకీనాథ్ వైపుగా కావడి యాత్రికులతో వెళ్తున్న బస్సు మోహన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమునియా ప్రాంతంలో గ్యాస్ సిలిండర్లతో లోడ్‌తో వస్తున్న ట్రక్కును ఎదురుగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భారీగా ప్రాణ నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో సుమారు 18 మంది చనిపోయనట్లు స్థానిక బీజేపీ ఎంపీ నిశాంత్ దూబే వెల్లడించారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న దేవఘర్ లోక్‌సభ

మిగతా 3 లో..



# బనకచర్లను అడ్డుకోవాల్సిందే

- అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయించాలి
- పార్టీ పోరాటాలను మరింత ఉధృతం చేయాలి
- ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రజాక్షేత్రంలో నిలదీయాలి
- ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తుంది
- రైతులను నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరం
- పార్టీ శ్రేణులతో భేటీలో మాజీ సీఎం కేసీఆర్
- స్థానిక పోరుకు బీఆర్ఎస్ సమాయత్తం కావాలి
- కాంగ్రెస్ వైఫల్యాలే ఎజెండాగా ముందుకు వెళ్ళాలి
- పార్టీ శ్రేణులను మాజీ సీఎం కేసీఆర్ దిశా నిర్దేశం

హైదరాబాద్,జూలై29(సాక్ష్యం): మంగళవారం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో మాజీ సీఎం కేసీఆర్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి భేటీ అయ్యారు. ఉదయం 9గంటల నుంచి రాత్రి 10 గంటల దాకా అనేక అంశాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పటికే బనకచర్లపై ప్రజలకు అనేక రకాలుగా అవగాహన కల్పించామని, ఇక ప్రాజెక్టును అడ్డుకోవాలంటే సుప్రీంకోర్టుకు వెళ్లడమే మార్గమని వారు ఈ భేటీలో ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. కాగా.. ఇక్కడ ఏపీ సీఎం చంద్రబాబు, అక్కడ ప్రధాని మోదీ ప్రయోజనాలను కాపాడేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తహతహలాడుతున్నారని అన్నారు. గోదావరిపై ఏపీ సర్కారు నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును



మిగతా 3 లో..

# సంపాదకీయం

## పులుల సంరక్షణతోనే జీవ వైవిధ్యం !

దేశంలో పర్యావరణంపై ఆసక్తి, శ్రద్ధ లేకుండా పోతోంది. మానవజాతి పెరుగుతున్నా కొద్దీ పక్కనున్న ప్రకృతిని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారు. అడవులను నరికివేస్తూనే..అడవుల్లోని జంతుజాలాన్ని కూడా ఉనికి లేకుండా చేస్తున్నారు. దీంతో ఇప్పటికే అనేక జంతుజాతులు నశించాయి. మనం బతికితే చాలు...మిగతా ఏమయితే ఏమిటన్న ధోరణి ప్రబలింది. ఈ క్రమంలో అడవుల విధ్వంసంతో జంతుజాలం నశిచింది. ప్రపంచవ్యాప్తంగా విచక్షణారహితంగా అడవుల నరికివేత, అక్రమంగా పులులను వేటాడడం లాంటి పలు కారణాలతో పులి జాతి అంతరించే స్థాయికి చేరడాన్ని గమనించిన ఐరాస ప్రతి ఏట 29 జులై రోజున 'అంతర్జాతీయ పులుల దినం లేదా ఇంటర్నేషనల్ టైగర్ డే' పాటించడం ఆనవాయితీగా మారింది. 2010 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. పులులను కాపాడుకోవడం, వాటి ఆవాసాలను సంరక్షించుకోవడం, అక్రమ వేటలను మానుకోవడం, జీవ వైవిధ్యాన్ని కాపాడే ప్రాధాన్యాన్ని వివరించడం, టైగర్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయడం, టైగర్ రిజర్వులను నియంత్రించడం లాంటి అంశాల్లో సామాన్య జనాలకు అవగాహన కల్పించడానికి ఈ వేదికలను ఉపయోగించుకోవాలి. పిల్లుల జాతిలో అతి పెద్ద జంతువుగా పులికి పేరుంది. 2025 అంతర్జాతీయపులుల దినం ఇతివృత్తంగా మానవులు, పులులు సామరస్యంగా సహజీవనం చేయడం అనే అంశాన్ని తీసుకొని పులుల సంరక్షణ బాధ్యతలను వివరించడం జరుగుతుంది. ఇటీవల ఆదిలాబాద్ కవ్వాల్ రక్షణకు జివో 49ని తెలంగాణ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. కానీ అందరూ ఒక్కటై దానిని అమలు చేయకుండా పక్కన పెట్టేయించారు. ఇది అమలు చేయడం ద్వారా పులుల సంరక్షణకు ప్రభుత్వం పూనుకుంది. కానీ గిరిజనుల జీవనానికి ఇది అడ్డంకిగా మారిందన్న ఆందోళనతో పులుల రిజర్వ్ ఫారెస్ట్ రోణ పక్కకు పోయింది. నిజానికి ఇది ప్రజల్లో అవగాహన లేమి కారణంగా జరుగుతున్నదని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. జీవవైవిధ్యం కాపాడటంలో పులులదే కీలక పాత్ర. వాటికి తెలియకుండానే అడవిని రక్షిస్తుంటాయి. మొక్కలను తినే జీవ జాతులను పులులు చంపి తినకపోతే అడవి అనేదే మిగలదు. అంటే...సాధు జంతువులను వేటాడుతూ...పులులు ఎకో సిస్టమ్‌ను బ్యాలెన్స్ చేస్తూ ఉంటాయి. అయితే రానురాను అడువులు ధ్వంసం అవుతుండటం వల్ల వీటి సంఖ్య తగ్గిపోతోంది. అవి మనుగడ సాగించేందుకు అవసరమైన అనుకూల వాతావరణం ఉండటం లేదు. క్రమంగా ఇవి అంతరించి పోయే ప్రమాదముందని గుర్తించిన ప్రపంచ దేశాలు, ఏటా జులై 29న అంతర్జాతీయ పులుల దినోత్సవం జరుపుకుంటున్నారు. ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టు-పక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్నిరకాల జంతువులుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతో కూడిన దట్టమైన అడవి ఉండాలి. అందుకే ఈ లెక్కన ఇప్పుడున్న పరిస్థితుల్లో పులులు. మనుగడ సాగించాలంటే...ఒక్కో పులికి 25 వేల ఎకరాల అడవిని కాపాడుకోవాల్సి ఉంటుందని శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. పులి తన ప్రాణాలు కాపాడుకోవడానికి నానా తంటాలు పడుతుంది. మూడేళ్ల వయసు రాగానే మగ పులి సొంత సామ్రాజ్యాన్ని ఏర్పాటు- చేసుకునేందుకు ప్రయత్నిస్తుంది. అయితే అడవులు అంతరించడం. అడవుల్లో నీటి కుంటలు లేకపోవడం వల్ల అవి ఊళ్లలోకి రావాల్సి వస్తోంది. నగరాలు పెరగడం, గ్లోబలైజేషన్ ప్రభావంతో రానురానూ అడవులు తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం 93 శాతం పులులు కేవలం అడవుల నరికివేత వల్ల అంతరించిపోతున్నాయని ఓ అధ్యయనంలో వెల్లడైంది. ప్రస్తుతం కేవలం ఆరు జాతుల పులులు మాత్రమే మనుగడ సాగిస్తున్నాయి. అనేక టైగర్ జాతులు పూర్తిగా అంతరించి పోయాయి. 2014 వరల్డ్ వైడ్ ఫండ్ లెక్కల ప్రకారం వందేళ్ల క్రితం సుమారు లక్ష పులులు ఉండేవి. కాని ఇప్పుడు వాటి సంఖ్య చాలా తగ్గిపోయిందని వరల్డ్ వైడ్ ఫండ్ ప్రతినిథులు చెబుతున్నారు. పులుల సంఖ్య పెరగడం ద్వారా ఎకో సిస్టమ్ లో మంచి మార్పులు రావడమే కాకుండా, పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుంది. పులులు అంతరిపోవడానికి వేట, వాతావరణ మార్పులతోపాటు, పులులకు షెల్టర్ లేకపోవడం ముఖ్యమైన కారణాలు. అంతేకాకుండా పులి చర్మం, గోళ్లకు డిమాండ్ ఎక్కువ. చైనీస్ సంప్రదాయ వైద్యంలో పులుల గోళ్లు, పళ్లు,మీసాలను ఉపయోగిస్తారు. వాటి కోసం ఎక్కువ ధర చెల్లిస్తారు. అందుకే పులుల వేట, స్మగ్లింగ్ కూడా ఎక్కువైంది. దీంతో కేవలం పులులు మాత్రమే కాదు. ఇతర జీవులు కూడా మెల్లగా అంతరిస్తున్నాయి. కేవలం అడవుల్ని నరకడం వల్లనే దాదాపు 93 శాతం వాటి ఆవాసాల్ని కోల్పోతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయి. పులుల్ని, ఇతర జీవరాశులని సంరక్షించుకోవాలంటే.. అడవులు పెంచడం ఒక్కటే మార్గమని అర్థం అవుతోంది. అడవులు పెంచడం ద్వారా జంతువుల సంఖ్య పెరగడమే కాక పర్యావరణ సమతుల్యం కూడా దెబ్బ తినకుండా ఉంటుంది. వాతావరణ మార్పులు కూడా జంతువులు అంతరించ డానికి కారణం కాబట్టి వాతావరణ మార్పులకు కారణమయ్యే ప్లాస్టిక్, కాలుష్యాన్ని కూడా తగ్గించాల్సిన అవసరం ఏర్పడింది. మనదేశంలో పులి జాతీయ జంతువు కాబట్టి కొంతవరకైనా పులుల్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా మేలుకోకపోతే ఉన్న నాలుగు జాతులు కూడా అంతరించిపోయే ప్రమాదం ఉందని గత కొన్నేళ్ల నుంచి -టైగర్ ట్రాకర్స్ వ్యవస్థను బలపరిచారు. ప్రపంచం మొత్తం మీద ఉన్న పులుల సంఖ్యలో సగానికి పైగా మనదేశంలోనే ఉన్నాయి. పులులను కాపాడుకోవల్సిన అవసరాన్ని మనదేశం ఎప్పుడో గుర్తించింది. 1972లోనే పులిని జాతీయ జంతువుగా ప్రకటించి, తర్వాతి ఏడాది నుంచే ప్రాజెక్ట్ -టైగర్ ను ప్రారంభించింది. పులుల్ని వేటాడే వారికి కఠిన శిక్షలు పడేలా చట్టాలు తెచ్చినా వాటి అంతం ఆగడం లేదు. వాటి సంరక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తోంది. దేశంలో 48 పులి అభయారణ్యాలను ఏర్పాటు- చేశారు. పులుల సంరక్షణ గురించి ప్రజల్ని చైతన్యవంతం చేయడం కోసం ఇండియన్ రైల్వే.. టైగర్ ఎక్స్ ప్రెస్ పేరుతో టూరిస్ట్ రైలు సేవలను కూడా ప్రారంభించింది. ఇందులో బాంధవగడ నేషనల్ పార్క్, కన్హా నేషనల్ పార్కులో సఫారీకి తీసుకెళ్తారు.ప్రపంచ పులుల్లో 70 శాతానికి పైగా భారత్‌లోనే ఉండడం విశేషం. నేడు పులుల జనాభా వృద్ధి రేటు- 6.1 శాతంగా నమోదు అవుతున్నది. శతాబ్దం క్రితం ఒక లక్ష వరకు ఉన్న పులులు నేడు కేవలం 5,574 మాత్రమే ఉండడం విచారకరం. పులుల ఆవాసాలైన అడవులను నరికి వేస్తుండటంతో అవి మానవ ఆవాసాల్లోకి రావడం జరుగుతోంది.పులుల్లో చాలా అరుదైన జాతి రాయల్ బెంగాల్ -టైగర్.. దీన్ని పెద్ద పులి అంటారు. ఇది మన దేశం లో తప్ప ఇంకెక్కడా కనిపించదు. బెంగాల్ టైగర్ గాండ్రింపు సుమారు రెండు కిలోమీటర్ల వరకు వినిపిస్తుంది. ఇవి రోజుకు దాదాపు 21 కిలోల మాంసాన్ని తింటాయి. పులులు అడవిలో వాటి సరిహద్దులను అవే ఏర్పాటు- చేసుకుంటాయి. ఆ సరిహద్దులకు లోపల వున్న ప్రాంతమంతా వాటి సామ్రాజ్యమే. ఆ సరిహద్దులు దాటి ఏ ఇతర జంతువులు ప్రవేశించినా వాటికి మరణమే. ప్రతి రెండేళ్లకోసారి ఒక్కో ఆడ పులి రెండు నుంచి నాలుగు పిల్లల్ని పెడుతుంది. పులులు పుట్టిన 18 నెలల నుంచే వేటాడటం మొదలు పెడతాయి. ఇలా పులలను రక్షిస్తేనే అడవులు పెరుగుతాయి. జీవవైవిధ్యం పెరుగుతుందని గుర్తించాలి.

# రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం



మొదటిపేజీ తరువాయి..

సాగర్ నుంచి గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 18 ఏళ్ల తర్వాత జులైలోనే నాగార్జున సాగర్ జలాశయం నిండిందని తెలియజేశారు. సాగర్ కు దివంగత ప్రధాని నెహ్రూ గాంధీ పునాది వేస్తే దివంగత ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారని, 26 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించిన గొప్ప ప్రాజెక్టు ఇది అని కొనియాడారు. సాగర్ కాలువల ద్వారా రెండు రాష్ట్రాల్లోని ప్రతీ ఎకరాకు నీరు చేరిందని, మన రాష్ట్రంలో రికార్డు స్థాయిలో వరి పండిందని ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు .జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహుదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు- వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు ,ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు. నిర్వహించడం జరిగిందని చెప్పారు.తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా,ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు- అయిన తర్వాత గత వానాకాలం,యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు. సాగునీటితో పాటు- నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో,700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహాన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ మల్లికార్జునరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. కాగా నాగార్జున సాగర్ ప్రాజక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువ కు వదిలిన తర్వాత అధికారులు 14 గేట్ల ద్వారా 10932 క్యూసెక్కుల నీరు వదిలారు.మంగళవారం సాయంత్రం వరకు 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలనున్నట్లు- ప్రాజక్ట్ అధికారులు తెలిపారు. అనంతరం మంత్రులు,అధికారులు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు.

# ఆదర్శ హైదరాబాద్ చేద్దాం

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. ఇందుకు సంబంధించి దిల్లీ, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని సూచించారు. హైదరాబాద్ కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని, మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. కాలుష్య రహితంగా మార్చే ప్రణాళికలతో పాటు పాతబస్తీ మెట్రో విస్తరణ పనులు, మూసీ రివర్ ఫ్రంట్, మిరాలం ట్యాంక్ ప్రాంతాన్ని పర్యాటక అభివృద్ధి వంటి అంశాలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితి హైదరాబాద్ నగరంలో తలెత్తకూడదని అన్నారు. నగరాన్ని కాలుష్య రహితంగా మార్చడంతో పాటు 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. ఆ ప్రణాళికలు రూపొందించడంలో ఆయా మహానగరాల్లో ఎదురవుతున్న సమస్యలను అధ్యయనం చేయాలని



పేర్కొన్నారు."నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని, నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని నిఘా పెట్టాలని చెప్పారు. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.హైదరాబాద్ నగరంలో మంచినీటి సరఫరా, మురుగు నీటి పారుదల వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా, సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బోర్డు తమకున్న వనరులను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక రూపొంచుకోవాలి.ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేలా కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలి.పాతబస్తీలో మెట్రో పనులకు అవసరమైన నిధులు ఇప్పటికే విడుదల చేసినందున అక్కడ మెట్రో పనులు వేగవంతం చేయాలి. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యాన్ని సహించేది లేదు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలి. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలి.." అని చెప్పారు.మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ప్రత్యేకత కలిగిన ఒక ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలి.నెహ్రూ జూ పార్క్, మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనుల్లో పురోగతిపైనా ముఖ్యమంత్రి గారు సమీక్షించారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో టూరిజం ప్లాజా నిర్మించాలని అభిప్రాయపడ్డారు.సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారితో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అవన్నీ అవాస్తవాలే..

మొదటిపేజీ తరువాయి..

భారత గ్రాండ్ ముఫ్తీ, సున్నీ మత ప్రబోధకుడు కాంతపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం సోమవారం రాత్రి ప్రకటించింది. అక్కడ జరిగిన ఉన్నత స్థాయి భేటీలో ఉరిశిక్షణ రద్దు నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. దీనిపై భారత విదేశాంగ శాఖ వర్గాలు తాజాగా స్పందించాయి. నిమిష మరణశిక్ష రద్దు చేశారంటూ కొంత మంది వ్యక్తులు నుంచి వచ్చిన సమాచారం అవాస్తవమని వెల్లడించాయి. ఈ విషయంపై తమకు యెమెన్ నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని పేర్కొన్నాయి.యెమెన్ జాతీయుడు మహద్ హత్యకేసులో నిమిష ప్రియకు మరణశిక్ష పడిన విషయం తెలిసిందే. మహద్‌తో కలిసి ఆమె వ్యాపారం చేసింది. అయితే ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఆమె తన పాస్‌పోర్టు కోసం అడిగింది. కానీ పాస్‌పోర్టు ఇచ్చేందుకు మహద్ నిరాకరించడంతో అతడికి మత్తుమందు ఇచ్చి తీసుకునేందుకు నిమిష ప్రయత్నించింది. అయితే డోస్ ఎక్కువ కావడంతో మహద్ మరణించాడు.దాంతో యెమెన్ పోలీసులు నిమిషను హత్య కేసులో అరెస్ట్ చేశారు. ఆమె ముందుగా స్థానిక కోర్టు మరణశక్ష విధించింది. ఆ శిక్షను టాప్ కోర్టు సమర్థించింది. దాంతో ఈ నెల 16న నిమిషకు ఉరిశిక్ష అమలు చేయనున్నట్లు- ప్రకటించారు. నిమిషకు శిక్ష తప్పించేందుకు చివరి నిమిషం వరకు ప్రయత్నించిన భారత ప్రభుత్వం.. ఇక తాను చేసేదేమీ లేదని చేతులెత్తేసింది. జూలై 16న అమలు చేయాల్సిన మరణశిక్ష చివరి నిమిషంలో వాయిదా పడింది.

# రేవంత్ రెడ్డికి ఊరట

మొదటిపేజీ తరువాయి..

సుప్రీంకోర్టులో సవాలు వేశారు. ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సుప్రీంను ఆశ్రయించారు. ఆ పిటిషన్‌లో హైకోర్టు తీర్పునకు సంబంధిన అంశాలతో పాటూ జడ్జి పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు- సమాచారం. ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. అలాగే ఎన్ పెద్దిరాజుతో పాటు-, ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి తదుపరి విచారణకు పిటిషనర్ అండ్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు. భూ వివాదం వ్యవహారంలో సొసైటీ- స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మయ్య పై పెద్దిరాజు ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పీఎస్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.

# దాడులు ఆపాలని ఏ దేశాధినేతా చెప్పలేదు

మొదటిపేజీ తరువాయి..

చేసుకుంటోందని తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో వాడీ వేడిగా జరిగిన చర్చకు సమాధానం గా ప్రధాని మోదీ ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేత కూడా మాకు చెప్పలేదు. మే 9న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాతో ఫోన్‌లో మాట్లాడారు. పాక్ భారీగా దాడి చేయబోతోందని ఆయన హెచ్చరించారు. పాక్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని జేడీ వాన్స్‌కు చెప్పా. పాక్‌కు ఎవరు సాయం చేసినా.. చూస్తూ ఊరుకొనేది లేదని చెప్పాం. పాక్ ఎలాంటి దాడి చేసినా మేం చూసుకుంటామని వాన్స్‌కు చెప్పాం. బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం చెప్తామని జేడీ వాన్స్‌కు చెప్పాం. పాక్‌కు ఎవరు సహాయం చేసినా.. చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశాం. పాక్‌కు చిరకాలం గుర్తుండి పోయే సమాధానం ఇచ్చాం. పాక్ డీజీఎం అర్ధరాత్రి ఫోన్ చేసి దాడులు ఆపాలని బతిమాలితేనే ఆపరేషన్ సిందూర్ నిలిపివేశామని అన్నారు. ఈ ఆపరేషన్ సందర్భంగా త్రివిధ ధళాలకు సంపూర్ణ స్వేచ్ఛ నిచ్చామని మోదీ తెలిపారు. భారత సైన్యం పాక్‌లో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టిందని, ఊహలకు కూడా అందని విధంగా టెర్రరిస్టులను శిక్షించామని, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులను మట్టిలోనే కలిపేశామని అన్నారు. ఏప్రిల్ 22న కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్



పూర్తి చేశామన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే పహల్గాం దాడులు అన్నారు. ఈ దాడి తర్వాత ఉగ్రవాదులను మట్టిలో కలుపుతామని ప్రతినబూనాం. ద్రోహులకు కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తామని చెప్పాం. ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాలని అఖిలపక్ష భేటీలోనూ చర్చించాం. పాక్ భూభాగంలోకి వెళ్లి ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం. పాక్ ఎయిర్ బేస్‌లు ఇప్పటికీ ఐసీయూలో ఉన్నాయి. అణుబాంబులు బెదిరింపులు చెల్లవని పాక్‌ను హెచ్చరించాం. 193 దేశాల్లో 190 దేశాలు ఆపరేషన్ సిందూర్‌ని సమర్థించాయి. పాక్‌కు కేవలం మూడు దేశాలే అండగా నిలిచాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను కాంగ్రెస్ మాత్రమే తప్పుపడుతోందని,స్వార్థ రాజకీయాల కోసం సైనికుల పరాక్రమాలను తక్కువ చేస్తోంది. తమ స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మోదీ మండిపడ్డారు.తద్వారా సైన్యం మనోస్థయిర్యాన్ని దెబ్బతీస్తున్నారు. మీడియా హెడ్‌లైన్లలో వచ్చేందుకు కొందరు నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు మీడియా హెడ్‌లైన్లలో ఉండొచ్చేమో గానీ.. ప్రజల మనస్సుల్ని గెలవలేరని అన్నారు. పాకిస్థాన్‌ను కాంగ్రెస్ వెనకేసుకురావడం దౌర్భాగ్యం. సర్జికల్ ÷-టస్రైక్స్ విషయంలోనూ కాంగ్రెస్ నేతలు ఇలాగే మాట్లాడారు. పైలట్ అభినందన్ పాక్‌కు చిక్కినప్పుడూ ఇలాగే మాట్లాడారు. పాక్ నుంచి అభినందన్‌ను మోదీ ఎలా తెస్తారో చూస్తామన్నారు. మేం ఆయన్ను సురక్షితంగా భారత్‌కు తీసుకొచ్చాం. విపక్షాల తీరు చూసి దేశమంతా నవ్వుకుంటోంది. భారత రక్షణ దళాల శక్తి, సామర్థ్యాలపై పూర్తి విశ్వాసం ఉంది. భారత రక్షణ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం. నేనెప్పుడూ భారత ప్రజల పక్షమే. భారతీయుల భావనలతో నా స్వరం మిళితం చేసుకొని ముందుకెళ్తున్నా. ఆపరేషన్ సిందూర్ సమయంలో నాపై నమ్మకం ఉంచినందుకు దేశ ప్రజలకు రుణపడి ఉన్నానని మోదీ అన్నారు. పాకిస్థాన్ మళ్లీ ఎలాంటి కుయుక్తులు చేసినా ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుంని స్పష్టం చేశారు. పాక్ ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడినా దీటుగా బదులిస్తాంఅని ప్రధాని మోదీ హెచ్చరించారు. పహల్గాం దాడి ఉగ్రవాదులను సైతం మట్టు-బెట్టామన్నారు. ఆపరేషన్ మహాదేవ్ చేపట్టి ఉగ్రవాదుల్ని ఏరివేస్తున్నట్లు- చెప్పారు.

ఉగ్రవాదుల ఏరివేతకు తిథివారనక్షాత్రాలు చూడాలా అని ప్రధాని ఘాటు విమర్శలు చేశారు. ఎవరి హయాంలో పివోకే పాక్ ఆధీనంలోకి వెళ్లిందో తెలియదా అని విమర్శించారు. 1971లో పివోకెను స్వాధీనం చేసుకునే అవకాశం వచ్చినా చేజార్చుకున్నామని అన్నారు. ఆపరేషన్ మహాదేవ్ ద్వారా పహల్గాంలో దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చినట్లు ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆపరేషన్ మహాదేవ్ నిన్న ఎందుకు చేపట్టారని ఆరోపిస్తున్నారు. ఎప్పుడు పట్టుకున్నారు.. నిన్ననే ఎందుకు కాల్చారంటూ ప్రశ్నిస్తున్నారు. ఉగ్రవాదుల్ని హతం చేయడానికీ తేదీలు, వారాలు చూడాలా అని ప్రశ్నించారు.ఎవరి కాలంలో పీవోకే.. పాక్ కబ్జాలోకి వెళ్లిందో అందరికీ తెలుసు. దేశభద్రత విషయంలో కాంగ్రెస్ మొదటు-÷-నంచీ ఉదాసీనంగానే వ్యవహరించిందని ప్రధాని మోదీ ఆక్షేపించారు. 1971లో పీవోకేను వెనక్కి తీసుకొనే అవకాశం వచ్చినా ఉపయోగించుకోలేదు. అప్పుడు వేలాది మంది పాక్ సైనికులు మనకు బందీలుగా చిక్కారు. 1971లో మన సైన్యం పాక్ భూభాగంలో వేల కిలోమీటర్లు ముందుకెళ్లింది. ముందుచూపుతో వ్యవహరించి ఉంటే పీవోకేను అప్పుడే తిరిగి పొందేవాళ్లం.

# అఖిలపక్షంకన్నా ఎన్నికల ప్రచారమే ముఖ్యమా?

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దాదాపు గంటపాటు- ప్రసంగించారు. ఈ క్రమంలో ప్రధాని మోదీపైనా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఖర్గే ప్రసంగం ముగిసిన వెంటనే స్పందించిన నడ్డా.. కాంగ్రెస్ అధ్యక్షుడు 'మానసిక సమతుల్యత' కోల్పోతున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మోదీపై ఖర్గే చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.దీంతో నడ్డా చర్యలను తీవ్రంగా తప్పుపట్టిన విపక్షాలు క్షమాపణ చెప్పాలంటూ బల్లలు చరుస్తూ ఆందోళన చేపట్టాయి. అనంతరం ఖర్గే కూడా మాట్లాడుతూ.. ఎన్డీయే ప్రభుత్వంలో తాను గౌరవించే మంత్రుల్లో నడ్డా కూడా ఒకరని, అయినప్పటికీ తనపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండు చేశారు. వెంటనే కేంద్ర మంత్రి నడ్డా స్పందిస్తూ.. ఇప్పటికే తన మాటలు వెనక్కి తీసుకున్నానని, క్షమాపణ కూడా చెప్పానని అన్నారు. నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ఆదరణ ఉన్న నాయకుడు. అందుకు భాజపానే కాదు దేశం మొత్తం గర్విస్తోందని కేంద్ర మంత్రి నడ్డా పేర్కొన్నారు. ఖర్గే మాత్రం ఆయన స్థాయిని పట్టించుకోకుండా అభ్యంతరకరంగా మాట్లాడారని విమర్శించారు. కాంగ్రెస్ అధ్యక్షుడికి సుదీర్ఘ అనుభవం ఉన్నప్పటికీ తన పరిధిని దాటి ప్రధానిపై వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అవి ఆయన స్థాయికి తగినట్లు- లేవని, వాటిని రికార్డుల నుంచి తొలగించాల్సిన అవసరం ఉందని జేపీ నడ్డా పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై ఉభయసభల్లో చర్చ జరుగుతుండగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభలో లేకపోవడాన్ని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే తప్పుపట్టారు. తామంతా అఖిల పక్ష సమావేశంలో పాల్గొంటే ఆయన బీహార్‌లో రాజకీయ ర్యాలీలో పాల్గొన్నారని అన్నారు. ఇంతటి క్లిష్ట సమయంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం అవసరమా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటయ్యాయ్యాయని ఖర్గే తెలిపారు. తమరు ప్రభుత్వ రంగ కార్ఖానాలు కాదు.. అబద్ధపు కార్ఖానాలు ఏర్పాటు- చేశారని అన్నారు. కీలకమైన అంశంపై పార్లమెంటు లో చర్చ జరుగుతుంటే ప్రధాని నరేంద్రమోడీ సభలో లేరని, కీలకమైన చర్చను వదిలేసి బిహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని విమర్శించారు. పహల్గాం ఉగ్రదాడి ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరిగిందని తెలియజేశారు. పార్లమెంటుకు రాకుండా ఎన్నికల ప్రచారానికి వెళ్లడమే దేశభక్తి అవుతుందా? అని ప్రశ్నించారు. పార్లమెంటు- సమావేశాలు నిర్వహించాలని అడిగితే మోడీ స్పందించలేదని, ఘటన జరిగిన 3 నెలల తర్వాత పార్లమెంటులో చర్చ పెట్టారని మండిపడ్డారు. విపక్షాలు పాకిస్థాన్ కు మద్దతు ఇస్తున్నాయని అసత్య ఆరోపణలు చేస్తున్నారని, అసత్యాలతో ఎక్కువకాలం ప్రజలను మభ్య పెట్టలేరని అన్నారు. తాము ఎప్పుడూ పాకిస్థాన్ కు మద్దతు ఇవ్వలేదని, ఇవ్వబోము అని చెప్పారు. కాంగ్రెస్ దేశాన్ని నిర్మించిన పార్టీ.. కాంగ్రెస్ కు చాలా చరిత్ర ఉందని కొనియాడారు. పహల్గాం ఘటనతో సంబంధం లేని అంశాలను లేవనెత్తుతున్నారని, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పోషిస్తోందని ధ్వజమెత్తారు. తాము మొదట నుంచి చెబుతున్నామని, ఉగ్రవాద సమస్య బిజెపి హయాంలో మూడింతలు అయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదాల మూలాలు దెబ్బతీస్తున్నట్లు- కేంద్ర హోం మంత్రి అమిత్ షా జమ్మూకశ్మీర్ పర్యటనలో చెప్పారని అన్నారు. పాక్ ఉగ్రవాదులు పహల్గాం వరకు ఎలా వచ్చారని, పహల్గాం దాడికి 3 రోజుల ముందు ప్రధాని జమ్మూ పర్యటన రద్దు చేసుకున్నారని ఎద్దేవ చేశారు. ప్రధాని పర్యటన రద్దు చేసుకుంటారని.. పర్యాటకులను ఎలా అనుమతించారని నిలదీశారు. పహల్గాం దాడి కచ్చితంగా భద్రతా వైఫల్యమని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ అన్నారని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. అన్నీ తన ఘనతగా చెప్పుకునే జవాబుదారీ మోడీ.. పహల్గాం ఘటనకు ఎందుకు బాధ్యత వహించరు? అని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. సైనికులు సాధించిన విజయాన్ని కూడా రాజకీయం చేయడం తగదని.. ఆపరేషన్ సిందూర్ లో భారత విజయంపై కాంగ్రెస్ కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించిందని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సైనికుల చేతులు కట్టేశారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. సాయుధ దళాలకు మద్దతుగా నిలిచే విషయంలో ప్రభుత్వానికి రాజకీయ సంకల్పం కొరవడిందని విమర్శించారు. తాము యుద్ధం కోరుకోవడం లేదని పాకిస్థాన్‌కు భారత ప్రభుత్వమే తెలియజేసిందన్నారు. 'ఆపరేషన్ సిందూర్ 'పై చర్చ సందర్భంగా లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. పహల్గాం ఉగ్రదాడిని పాకిస్థాన్ కుట్రపన్నిన క్రూరమైన ఘటనగా పేర్కొన్నారు. సాయుధ దళాలను ఉపయోగించాలనుకుంటే.. బలమైన రాజకీయ సంకల్పం ఉండాలి. వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. కానీ.. ఆపరేషన్ సిందూర్ విషయంలో మన సైనికుల చేతులు కట్టేశారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సున్నితమైన వివరాలను దాయాదికి వెల్లడించారు. అర్ధరాత్రి 1.05 గంటలకు ఆపరేషన్ ప్రారంభమైందని.. 1.35కు పాకిస్థాన్‌కు ఫోన్ చేసి సైనికేతర లక్ష్యాలను ఛేదించామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారన్నారు. ఉద్రిక్తతలు పెంచే ఆలోచన లేదని దాయాదితో చెప్పామన్నారు. అంటే.. పాక్‌తో యుద్ధం చేసే ఆలోచన లేదని ఆయన చెప్పకనే చెప్పారని రాహుల్ గాంధీ విమర్శించారు.పాక్ విజ్ఞప్తి మేరకు యుద్ధాన్ని ఆపామని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపు.. భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటివరకు 29 సార్లు చెప్పుకొన్నారు. ఇందిరా గాంధీలా ధైర్యం ఉంటే.. ట్రంప్ 'అబద్ధాలకోరు' అని, భారత్ యుద్ధవిమానాలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని ప్రధాని మోదీ లోక్‌సభలో ప్రకటించాలని రాహుల్ డిమాండ్ చేశారు. 'ఆపరేషన్ సిందూర్'కు ముందు అన్ని పార్టీలు ఏకతాటిపై నిలిచాయని, తాను పహల్గాం దాడి బాధిత కుటుంబాలను పరామర్శించినట్లు- తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అమానుషమని, ఈ దాడి అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ప్రభుత్వానికి మద్దతు తెలిపాయని, ఇందుకు తాము గర్విస్తున్నామని రాహుల్ గాంధీ అన్నారు.హహల్గాం ఉగ్రదాడిలో పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపారని రాహుల్ అన్నారు. ఉగ్రదాడిలో పిల్లలు, యువకులు, వృద్ధులు చనిపోయారని, భార్య కళ్ల ముందే భర్తను కాల్చి చంపేశారని ఆవేదన వ్యక్తం చేసారు. విపక్షాలుగా దేశ భద్రత విషయంలో తాము ప్రభుత్వానికి అండగా నిలిచామని, ఆపరేషన్ సిందూర్‌కు ముక్తకంఠంతో మద్దతు తెలిపామని చెప్పారు.

# యూరియాపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని.. రబీలో అదనంగా ఉన్న యూరియా ఇప్పుడు ఎందుకు లేకుండా పోయిందని.. ఎందుకు కొరత వచ్చిందో రేవంత్ ప్రభుత్వం పరిశీలించుకోవాలని సూచించారు. యూరియా విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి రామచంద్ర రావు సవాల్ విసిరారు. ఆర్టీఐ చట్టం ద్వారా వివరాలు సేకరిద్దాం అని, తనది తప్పైతే రాజీనామా చేస్తానంటూ సవాల్ చేశారు. యూరియా సరఫరా విషయంలో ఆర్టీఐ చట్టం ద్వారా వివరాలు తీసుకోవచ్చని, అందులో తాను చెప్పేది అబద్ధమైతే తాను రాజీనామాకు సిద్ధమని.. మరి తుమ్మల రాజీనామా చేస్తారో చూడాలని రామచంద్ర రావు అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో రామచంద్రరావు పర్యటించారు. ఖమ్మం నగరంలో రామచంద్రరావు రోడ్ షో నిర్వహించారు. నగరంలోని సప్తపది ఫంక్షన్ హాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడారు.ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు.. అభివృద్ధి మాత్రం లేదని రామచంద్రరావు ఆరోపించారు. కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులతో ఖమ్మం జిల్లాలో కోట్లది రూపాయల అభివృద్ధి జరుగుతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఏ ఎన్నికైనా బీజేపీ అభ్యర్థులదే విజయమని జోస్యం చెప్పారు. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుల గఢ్ కాదని.. ఇకపై బీజేపీ అడ్డా కాబోతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో చాలామంది కమ్యూనిస్టులు తనకు టచ్‌లో ఉన్నారని తెలిపారు. కమ్యూనిస్టులు బీజేపీలోకి రావాలని స్వాగతం పలికారు. రాజకీయాల కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. తాను చెప్పింది తప్పయితే తాను తన పదవికి



రాజీనామా చేస్తానని.. మీది తప్పు అయితే మీరు రాజీనామా చేస్తారా అని తుమ్మలకు సవాల్ చేశారు. తుమ్మల తనకు మిత్రులే అని తర్వాత సంగతి అని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్ విషయంలో తాము చిత్తశుద్ధితో ఉన్నామని రామచంద్రరావు నొక్కిచెప్పారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆక్షేపించారు. బీసీలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లపై ఆ పార్టీ నాయకుడు లేదా ముఖ్యమంత్రి స్థాయి నేతలు ఆయా రాష్ట్రాల్లో పాదయాత్రలు చేస్తారని.. కానీ కాంగ్రెస్‌లో ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ జయంతి నటరాజన్ పాదయాత్ర చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దీన్ని బట్టి కాంగ్రెస్‌లో ఏం జరుగుతుందో అర్థమవుతోందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ వైఖరిని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ కాదని.. ముస్లిం రిజర్వేషన్ అని ఆరోపించారు. కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తోందని విమర్శించారు. తాము ముస్లిం రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని క్లారిటీ ఇచ్చారు. ముస్లింలకు ఓబీసీ రిజర్వేషన్ అమలు చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏం చేస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఖమ్మం, నల్గొండ బ్యాచ్ ముఖ్యమంత్రిని సరిగా పని చేయనీయడం లేదని రామచంద్రరావు విమర్శలు చేశారు. ఖమ్మం, నల్గొండ జిల్లా నేతలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పని చేయనివ్వటం లేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. సీఎం రేవంత్ కుర్చీ కాపాడుకోవడం కోసమే తన సమయాన్ని వెచ్చించాల్సి వస్తుందని, అందువల్లే మీనాక్షి నటరాజన్ పాదయాత్ర కూడా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వాలి, కానీ అందులో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించకూడదు. బీసీ బిల్లును బేషరతుగా మద్దతు ఇచ్చింది బీజేపీ మాత్రమే. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాల్సిందే. ఒక్క శాతం తగ్గిన ఊరుకునేది లేదు' అని హెచ్చరించారు. 'మొన్న బండి సంజయ్ చెప్పారు.. ఇది బీసీ రిజర్వేషన్ కాదు, ముస్లింల రిజర్వేషన్ అని. మేము ముస్లింలకు వ్యతిరేకం కాదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 19 నెలలు అవుతుంది. ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదు. కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద దేశంలో ప్రతి రైతుకు డబ్బులు పడ్డాయి. ఖమ్మంలో కూడా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. తెలంగాణ, ఖమ్మం జిల్లా ప్రజలు బీజేపీ మీద విశ్వాసంతో ఉన్నారు. ఖమ్మం జిల్లాలో గెలుపే లక్ష్యంగా అందరూ పని చేయాలి' అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు.

## బిహార్ సీఎం మళ్లీ నీతీశ్ కుమారే
### చిరాగ్ పాశ్వాన్ యూటర్న్



బిహార్, జూలై29(సాక్ష్యం): మరికొద్ది నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ మళ్లీ ప్రమాణ స్వీకారం చేస్తారని కేంద్రమంత్రి, ఎల్‌జేపీ (రాంవిలాస్) పార్టీ అధినేత చిరాగ్ పాసవాన్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నీతీశ్‌కు మద్దతిచ్చినందుకు చింతిస్తున్నానని రెండ్రోజుల క్రితమే విమర్శలు చేసిన చిరాగ్ తాజాగా యూటర్న్ తీసుకోవడం గమనార్హం. 'నా అంకితభావం ప్రధాని మోదీ పట్లే అని నేను ఎప్పుడూ చెబుతాను. ప్రధాని మోదీ నేతృత్వంలోనే బీహార్ ఎన్నికలు జరగనున్నాయి. ఫలితాల తర్వాత నీతీశ్ కుమార్ మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. కచ్చితంగా ఆయనే సీఎం అవుతారు.' అని ఓ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా విలేకరులతో ఈ మేరకు మాట్లాడారు. బీహార్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక పునఃసమీక్ష పై మాట్లాడుతూ, ఇదివరకు కూడా నాలుగు సార్లు ఇలా జరిగిందని అన్నారు. ఇప్పుడు డిజిటల్ టెక్నాలజీతో ప్రాసెస్ వేగవంతం అయిందని చెప్పారు. గతంలో ఫిజికల్ పత్రాలు సమర్పించాల్సివచ్చేదని, ఇప్పుడు ఆన్‌లైన్‌లో పంపించొచ్చని వివరించారు. ఆధార్ కార్డుల్లో జనన స్థలం స్పష్టంగా ఉండదని, సమస్యలు ఉన్నట్లయితే మూడు స్థాయిల్లో అప్పీల్ చేసే అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై ప్రతిపక్షం ఇంత గందరగోళం సృష్టించింది. వాస్తవానికి తప్పుగా నమోదైనవారి పేర్లే తొలగించబడతాయి. అదే సమయంలో ఎవరికీ అన్యాయం జరగకుండా చూసుకుంటాం. చొరబాటుదారులు మన ఓటర్లను ఉపయోగించకూడదనే మా ఉద్దేశం. ప్రతి ఎన్నికల తర్వాత ఓటర్ల జాబితాపై ప్రతిపక్షమే ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేస్తుంది. ఇప్పుడు ఈవీఎంలు బాగానే ఉన్నాయి. ప్రస్తుతం ఓటర్ల జాబితానే వారికి సమస్య. చాలా చోట్ల మరణించినవారి పేర్లు ఇంకా జాబితాలో ఉన్నాయి. ఇది సరిచేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే బిహార్‌లో ఈ ప్రక్రియ ప్రారంభమైంది. త్వరలో ఎన్నికలు జరగనున్న తమిళనాడు, బంగాల్ రాష్ట్రాల్లో కూడా అమలు చేస్తారు. చివరికి ఇది దేశవ్యాప్తంగా విస్తరించబడుతుంది' అని చిరాగ్ పాసవాన్ అన్నారు. రెండు రోజుల క్రితం బిహార్‌లో అంబులెన్‌లో ఓ విద్యార్థిని జరిగిన అత్యాచారంపై స్పందిస్తూ నీతీశ్ సర్కార్‌పై చిరాగ్ పాసవాన్ విమర్శలు గుప్పించారు. నీతీశ్ సర్కారుకు మద్దతిచ్చినందుకు చింతిస్తున్నానని అన్నారు. నేరస్థుల ముందు బిహార్ యంత్రాంగం తెలిపోతోందని, హత్యలు, దోపిడీలు, కిడ్నాప్‌లు, అత్యాచారాలు నిరంతరం జరుగుతున్నాయని ఆరోపణలు చేశారు. దీంతో ఆయన చేసిన కామెంట్స్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ క్రమంలోనే తాజాగా నీతీశ్ కుమారే సీఎం అవుతారని చెప్పడం గమనార్హం.

## 'కావడి' యాత్రికుల బస్సుకు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

నియోజకవర్గంలో ఈ దుర్ఘటన జరగడంతో ఎంపీ నిషికాంత్ దూబే ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు. "నా లోక్‌సభ నియోజకవర్గం అయిన దేవఘర్‌లో శ్రావణ మాసంలో కావడి యాత్రకు ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ట్రక్కును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 18 మంది భక్తులు మరణించారు. బాబా బైద్యనాథ్ జీ వారి కుటుంబాలకు ఈ బాధను భరించే శక్తిని ప్రసాదించాలి. " అని దూబే పోస్టులో పేర్కొన్నారు. దేవఘర్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 18మంది కావడి యాత్రికులు మరణించారని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే ట్వీట్ చేయగా, పోలీసులు మాత్రం ఐదుగురు చనిపోయారని తెలిపారు. మరో 23 మంది గాయపడ్డారని పేర్కొన్నారు. మోహన్ పుర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమునియా అటవీ



ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో ట్రక్కును యాత్రికులతో వెళ్తున్న బస్సు ఢీకొట్టడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని వెల్లడించారు. "దేవఘర్ లోని మోహన్ పుర్‌లోని జమునియా అడవి సమీపంలో కావడి యాత్రికులతో వెళ్తున్న 32సీట్లున్న బస్సు గ్యాస్ సిలిండర్లను రవాణా చేస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఐదుగురు మరణించగా, అనేక మంది గాయపడ్డారు" అని ఇన్ స్పెక్టర్ జనరల్ (దుమ్కా జోన్) శైలేంద్ర కుమార్ సిన్హా తెలిపారు.ఈ ప్రమాదంలో గాయపడిన 23 మందిని దుమ్కాలోని సరయ్యహాట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహా పలు ఆస్పత్రులు, పీహెచ్ సీలకు తరలించారని మరొక పోలీసు అధికారి తెలిపారు. క్షతగాత్రుల్లో చాలా మంది పరిస్థితి విషమంగా ఉందన్నారు. అందుకే మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదం తర్వాత జిల్లా యంత్రాంగం అప్రమత్తమైందని వెల్లడించారు. మృతులు బస్సులో బసుకినాథ్ ఆలయానికి వెళ్తున్నారని స్పష్టం చేశారు.ఈ రోడ్డు ప్రమాదంలో బస్సు డ్రైవర్ సుభాశ్ తురి కూడా మరణించాడు. ఆయన స్వస్థలం మోహన్ పుర్. యాక్సిడెంట్ జరిగిన తర్వాత బాధితులు గట్టిగా అరుపులు, కేకలు వేశారు. గాయపడిన వారిని స్థానికులు వాహనం నుంచి బయటకు తీసుకురావడానికి అధికారులకు సహాయం చేశారు. ప్రమాదం చాలా తీవ్రంగా ఉండటంతో బస్సులో ఒక భాగం పూర్తిగా దెబ్బతింది.

# బనకచర్లను అడ్డుకోవాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

అడ్డుకోవడానికి సుప్రీంకోర్టును ఆశ్రయించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించారు. అన్ని విషయాలను తెలంగాణ సమాజం గమనిస్తోందని కేసీఆర్ ఈ భేటీలో వ్యాఖ్యానించినట్టు తెలిసింది. రాష్ట్ర రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి ఆంధ్రా ప్రయోజనాలను కాపాడే విధానాలను రాష్ట్ర ప్రభుత్వమే అమలుచేయం దుర్మార్గమని.. తెలంగాణ సాగునీటి రంగాన్ని ఆగం చేసే బనకచర్ల ప్రాజెక్టును ఎట్టి పరిస్తి తుల్లో నిలువరించాల్సిందేనని ఆయన స్పష్టం చేసినట్టు సమాచారం. దీంతోపాటు రాష్ట్రానికి సంబంధించిన అనేక అంశాలపై కేటీఆర్, హరీశ్, జగదీశ్‌రెడ్డికి కేసీఆర్ పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్ర రైతాంగ సంక్షేమానికి, వ్యవసాయ సంక్షోభం నివారణకు పోరాటాలు చేయాలని సూచించారు. ఈ అంశాలపై ఇప్పటికే పార్టీ చేస్తున్న పోరాటాలను మరింత ఉధృతం చేయాలన్నారు. వానాకాలం నాట్లు అయిపోవస్తున్నా.. ఇంతవరకూ రైతాంగానికి సాగునీరు అందించలేని రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రజాక్షేత్రంలో నిలదీయాలని నేతలకు సూచించారు. కన్నేపల్లి పంప్‌హౌజ్ దగ్గర గోదావరి జలాలను ఎత్తిపోయాలని, పంపులను ఆన్ చేసి, చెరువులు, నీటి కుంటలను నింపాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, నాట్లు పడుతున్న సమయంలో ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరమని కేసీఆర్ ధ్వజమెత్తారు. దీనిపై పరస్పర విమర్శలతో కాలయాపన చేస్తూ ప్రజాసమస్యలను గాలికొదిలేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను గట్టిగా నిలదీయాలని సూచించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసేందుకు బీఆర్ఎస్ విద్యార్థి విభాగాన్ని బలోపేతం చేస్తున్నట్టుగానే.. మిగిలిన పార్టీ అనుబంధ వ్యవస్థలను కూడా బలోపేతం చేసి, క్షేత్రస్థాయి పోరాటంలో ప్రజలతో మమేకం చేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అనుసరించాల్సిన వ్యూహాలు, బీసీ రిజర్వేషన్లపై పార్టీ వైఖరికి సంబంధించి కూడా కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. బీజేపీలో బీఆర్ఎసను విలీనం చేస్తామని కేటీఆర్ అన్నట్లుగా ఎంపీ సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలు సైతం ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపికతోపాటు ఇతర పార్టీలు ఎవరిని బరిలో దించే అవకాశాలు ఉన్నాయనే అంశంపనైనా చర్చించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిచోటా అబద్ధాలే చెప్తున్నారని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏపీలో చంద్రబాబు, కేంద్రంలో మోదీ ప్రయోజనాలను కాపాడేందుకు రాష్ట్ర సీఎం తహతహలాడుతుండడాన్ని తెలంగాణ సమాజం గమనిస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ పరస్పరం విమర్శలతో కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నాయని విమర్శించారు. ప్రజా సమస్యలను పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. ఇప్పటికే ప్రజా సమస్యల మీద పోరాడేందుకు బీఆర్ఎస్ విద్యార్థి విభాగాన్ని బలోపేతం చేస్తున్న దిశగా%ొ% మిగతా అన్ని అనుబంధ వ్యవస్థలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. వాళ్లందరినీ ఏకం చేసి క్షేత్రస్థాయి పోరాటాలు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రజలకు ఏనాడైనా అండగా నిలిచేది బీఆర్ఎస్ పార్టీనే అని కేసీఆర్ స్పష్టంచేశారు. సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, మాజీ మంత్రులు, పార్టీ సీనియర్ నేతలు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఏపీలో చంద్రబాబు, కేంద్రంలో మోదీ ప్రయోజనాలను కాపాడేందుకు రాష్ట్ర సీఎం తహతహలాడుతుండటాన్ని తెలంగాణ సమాజం గమనిస్తున్నది. తెలంగాణ రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి.. ఆంధ్రా ప్రయోజనాలను కాపాడేందుకు స్వయంగా రాష్ట్ర ప్రభుత్వమే పాలనా విధానాలను అమలుచేయడం దుర్మార్గం. కాంగ్రెస్, బీజేపీ పరస్పరం విమర్శలతో కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నాయి. ప్రజా సమస్యలను పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ప్రజల్లో ఎండగట్టాలి. అందరినీ ఏకం చేసి క్షేత్రస్థాయి పోరాటాలు చేపడదాం. తెలంగాణ ప్రజలకు ఏనాడైనా అండగా నిలిచేది బీఆర్ఎస్ పార్టీనేని అన్నారు. మరోవైపు సిద్దిపేటలో పార్టీ క్యాడర్‌కు పలు సూచనలు చేశారు. బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి నియోజకవర్గంలోని గ్రామాల వారీగా పార్టీ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పార్టీ క్యాడర్‌కు సూచనలు చేస్తూ గ్రామాల వారీగా పార్టీ నాయకులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బెజ్జంకిలో కార్యకర్తల సమావేశం నిర్వహించి పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర పార్టీ ముఖ్యనాయకులకు స్థానిక ఎన్నికలకు సంబంధించి ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేయడంతో వారంతా ఆయా నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్‌తో సమాలోచనలు చేస్తున్నారు. అన్ని నియోజకవర్గాల్లో గ్రామాల వారీగా పార్టీ క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నారు. ఆయా రిజర్వేషన్ల వారీగా స్థానిక అభ్యర్థులపై ఆరా తీస్తున్నారు. పార్టీ కోసం ఆహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న క్యాడర్‌ను రంగంలోకి దించడానికి సిద్ధం చేస్తున్నారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ అన్ని స్థానాలను గెలుచుకొని మూడు జడ్పీ పీఠాలను కైవసం చేసుకోవడంతో పాటు, ఎంపీపీలు గెలుచుకొని మరోసారి బీఆర్ఎస్ తన సత్తా చాటాలని చూస్తోంది. పార్టీ ఆవిర్భావం నుంచి ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్‌కు పెట్టని కోట ..త్వరలో జరగనున్న ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సమాయత్తం అవుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తల సమావేశాల్లో హరీశ్‌రావు పాల్గొనే విధంగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలనే ఎజెండా బీఆర్ఎస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లనున్నది. ప్రభుత్వం ఏర్పడి దాదాపు 20 నెలలు దాటుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ప్రభుత్వం నిర్వహించకపోవడం మూలంగా అభివృద్ధి ఎక్కడికక్కడ నిలిచిపోయింది. గ్రామాల్లో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. పారిశుధ్యం పడకేసింది. రైతులకు పూర్తిగా పంటరుణమాఫీ చేయలేదు.

గత రెండు సార్లు రైతు భరోసా నిధులు ఎగ్గొట్టింది. ఇందిరమ్మ ఇండ్లలో అవినీతి రాజ్యమేలుతుంది. డబ్బులు ఇచ్చిన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నారు. కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్‌ఫండ్ వంటి పథకాలకు డబ్బులు ఇస్తేనే కాంగ్రెస్ నాయకులు చెక్కులు ఇస్తున్నారు. మహిళలకు ఇస్తానన్న పథకాలు ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెంచుతామన్న పింఛన్ డబ్బులు ఇంత వరకు పెంచలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టత లేదు. డిక్లరేషన్ల పేరిట వివిధ వర్గాలకు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇవ్వాళ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆవర్గాలను మోసం చేసింది. ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయలేదు. ఇలా పలు విషయాలను గ్రామాల్లో ప్రజల ముందు చర్చ పెట్టనున్నారు. ఆదిశగా పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా ఎరువులు కొరత విపరీతంగా ఉండగా రైతులు ఇబ్బంది పడుతున్నారు.

## కాశ్మీర్‌లో సాధారణ పరిస్థితి ఉందని ఎలా చెబుతారు

న్యూఢిల్లీ,జూలై29(సాక్ష్యం): జమ్మూకశ్మీర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని కేంద్రం చెబుతుండటంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. అంతా సజావుగానే ఉంటే, శాంతి భద్రతలు నెలకొని ఉంటే పహల్గాం ఉగ్రదాడి ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై లోక్‌సభలో రెండో రోజు మంగళవారం జరిగిన ప్రత్యేక చర్చలో ప్రియాంక గాంధీ మాట్లాడారు. భారత సాయుధ బలగాల సేవలు, త్యాగాలను ప్రశంసించారు. జాతీయ భద్రతపై చెక్కుచెదరని వారి సంకల్పాన్ని కొనియాడారు. పహల్గాంలో పర్యాటకులను దారుణంగా చంపారని, వివరాలు అడిగి మరీ చంపారని ప్రియాంక ఆవేదన వ్యక్తం చేశారు. భార్య కళ్లముందే శుభమ్ అనే వ్యక్తిని చంపేశారని అన్నారు. పహల్గాంలో పర్యాటకుల దగ్గర భద్రతా సిబ్బంది ఎందుకు లేరని సూటిగా ప్రశ్నించారు. పర్యాటకుల భద్రత కేంద్ర ప్రభుత్వానిది కాదా? అంటూ నిలదీశారు. ఇది నిఘా సంస్థల వైఫల్యం కాదా? అని ధ్వజమెత్తారు. పహల్గాం ఉగ్రదాడి బాధ్యత ఎవరిది? ప్రధాన మంత్రిదా? హోం మంత్రిదా? రక్షణ మంత్రిదా? నేషనల్ సెక్యూరిటీ- అడ్వయిజర్‌దా? ఎవరైనా రాజీనామా చేశారా? అని ప్రశ్నించారు. జాతీయ భద్రత విషయంలో తీవ్రలోపం జరిగిందన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించామని అమిత్‌షా చెబుతున్నారని, అయితే కశ్మీర్‌లో గతంలోనూ టీఆర్ఎఫ్ దాడులు చేసిందని గుర్తు చేశారు. టీఆర్ఎఫ్ వరుస దాడులు చేస్తుంటే కేంద్రం ఏం చేస్తోందన్నారు. రక్షణమంత్రి గంటసేపు సభలో చాలా విషయాలు మాట్లాడారని, కానీ ఒక పాయింట్ ప్రస్తావించలేదన్నారు.

Canara Bank
A Government of India Undertaking
सिंडिकेट Syndicate

**అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్**
(డిపి కోడ్: 2752) హైదరాబాద్ సర్కిల్ ఆఫీస్, 10-3-163 & 10-3-163/ఏ, ప్లాట్ నం.85, రైల్ నిలయం ప్రక్కన, ఎస్.డి. రోడ్, సికింద్రాబాద్-500026
ఇమెయిల్ ఐడి: cb2752@canarabank.com

Ref No. 2752/ARMB/RN/DSS/2025 Date: 25.07.2025

**విముక్తి నోటీసు**

**టు, రుణగ్రహీత(లు) / హామీదారు(లు)/తనఖాదారు(లు): 1) శ్రీ దాస సాయి సాద్విక్ తండ్రి శ్రీ. దాస శ్రీనివాసులు నివాసం ఇం.నం.** 12-1-493/ఎ/7/4, ప్లాట్ నెం.9, సర్వే నం. 1/11 దైబాగ్, ఆసిఫ్ నగర్, హైదరాబాద్ - 500067 **2) శ్రీ దాస శ్రీనివాసులు తండ్రి దాస రామస్వామి నివాసం ఇం.నం.** . 12-1-493/ఎ/7/4, ప్లాట్ నెం.9, సర్వే నం. 1/11 దైబాగ్, ఆసిఫ్ నగర్, హైదరాబాద్ - 500067. 3) **శ్రీమతి దాస లత భర్త శ్రీ దాస శ్రీనివాసులు నివాసం ఇం.నం.** 12-1-493//ఎ/7/4, ప్లాట్ నెం. 9, సర్వే నం. 1/11 దైబాగ్, ఆసిఫ్ నగర్, హైదరాబాద్ -500067.

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం"గా సూచిస్తారు) సెక్షన్ 13 (8) ప్రకారం విముక్తి హక్కును వినియోగించుకోవడం కోసం నోటీసు.**

దిగువ సంతకందారు **కెనరా బ్యాంక్, అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్** (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" అని పేర్కొనబడతారు) అధీకృత అధికారి అయినందున, చట్టం కింద నియమించబడిన వ్యక్తిగా SARFAESI రూల్స్ లోని సెక్షన్ 13(8)తో చదవబడిన రూల్ 8(6) ప్రకారం ఈ క్రింది విధంగా మీ అందరికీ ఈ నోటీసును ఇవ్వడం జరిగింది.:
మీ అందరికీ తెలిసినట్లుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ చట్టంలోని సెక్షన్ 13(2) కింద రుణగ్రహీత/సంస్థ **1) శ్రీ దాస సాయి సాద్విక్ 2) దాస శ్రీనివాసులు మరియు 3) దాస లత** (రుణగ్రహీత, తనఖాదారు మరియు హామీదారుల పేరు (పైన పేర్కొన్న పేర్లు), **రూ. 20,36,857/- (రూపాయలు ఇరవై లక్షల ముప్పై ఆరు వేల ఎనిమిది వందల యాభై ఏడు మాత్రమే)** మరియు దానిపై పేర్కొన్న వడ్డీని నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాలని **14.05.2025న** డిమాండ్ నోటీసులను జారీ చేశారు.
అప్పటి నుండి, రుణగ్రహీతలు / సంస్థ, తనఖాదారులు మరియు హామీదారు (పైన పేర్కొన్న పేర్లు) పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, చట్టంలోని సెక్షన్ 13(4) కింద అధీకృత అధికారి **22.07.2025 నాటి స్వాధీనతా నోటీసు**లో వివరించిన సెక్యూర్డ్ ఆస్తులను సింబాలిక్/భౌతిక స్వాధీనం చేసుకున్నారు. ఇంకా, చెప్పబడిన సింబాలిక్/భౌతిక స్వాధీనం నోటీసును **25.07.2025న** సాక్ష్యం (తెలుగు) మరియు బిజినెస్ స్టాండర్డ్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో ప్రచురించడం జరిగింది.
సర్ఫేసి చట్టం, 2002 మరియు సర్ఫేసి నియమాల నియమం 8(6) నిబంధనలకు అనుగుణంగా, ఈ నోటీసు అందిన 30 రోజులలోపు, **రూ. 21,23,252/-** (రూపాయిలు ఇరవై ఒక్క లక్షల ఇరవై మూడు వేల రెండు వందల యాభై రెండు మాత్రమే) **25.07.2025** నాటికి, తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఖర్చులను పూర్తిగా కలిపి చెల్లించడం ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ స్వాధీనంలో ఉన్న సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి మరియు తిరిగి పొందేందుకు మీ అందరికీ ఇందుమూలంగా చివరి మరియు ఆఖరి అవకాశం ఇవ్వబడింది. అలా చేయనిపక్షంలో, చట్టం కింద అమ్మకపు నోటీసు క్రింద పేర్కొన్న పద్ధతుల్లో ఒకదానిని పేర్కొంటూ వార్తాపత్రికలో ప్రచురించబడుతుంది, సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించడానికి: I. ఇలాంటి సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించే లేదా ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి కోట్‌లను పొందడం ద్వారా; లేదా ii. ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా; లేదా iii. ఇ-వేలం మోడ్ ద్వారా సహా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా; లేదా iv. ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, వార్తాపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురించబడే తేదీకి ముందు ఎప్పుడైనా సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ రీడీమ్ చేసుకునే హక్కు కలిగి ఉంటారు, లేకుంటే చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖా పెట్టిన ఆస్తిని రీడీమ్ చేసుకునే మీ హక్కు రద్దవుతుంది.
**ఇది సబ్జెక్ట్ చట్టం/లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం కింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న ఏవైనా ఇతర హక్కులకు ఎటువంటి భంగం కలిగించదు.**

తేది: 25.07.2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

**నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
nivara
**నమోదిత కార్యాలయం:** నం. 22, 23, 24, 251101/3, 3వ అంతస్తు BNR కాంప్లెక్స్, శ్రీ రామ లేఅవుట్, RBI లేఅవుట్ ఎదురుగా, రామయ్య గార్డెన్, JP నగర్ 7వ ఫేజ్, బెంగళూరు, కర్ణాటక - 560078

**డిమాండ్ నోటీసు**

**ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") అండ్ ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") నిబంధనల ప్రకారం.**
నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా మరియు చట్టంలోని సెక్షన్ 13 (12) కింద రూల్ 3 తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, చట్టంలోని సెక్షన్ 13 (2) కింద ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసు(ల)లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఈ క్రింది రుణగ్రహీత(లు)కు డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల) సేవను విస్మరిస్తున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు, కాబట్టి నియమాల ప్రకారం నోటీసు సేవను అటాచ్ చేయడం మరియు ప్రచురించడం ద్వారా అమలు చేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు ఇక్కడ క్రింద సంగ్రహించబడ్డాయి.

| రుణగ్రహీత(లు) పేరు | డిమాండ్ నోటీసు తేదీ & అమౌంట్ |
|---|---|
| (1) బొడ్డు శ్యామల, (2) బొడ్డు పరంజ్యోతి హోమ్ లోన్ అకౌంట్ నం.NHCELURU0006445 | 06.06.2025 నాటికి రూ. 451039/- (రూపాయలు నాలుగు లక్షల యాభై ఒక వేల ముప్పై తొమ్మిది మాత్రమే) |

**స్థిరాస్తి/ తనఖా ఉంచబడిన ఆస్తుల వివరాలు**
కృష్ణా జిల్లా, ప్రస్తుత ఏలూరు జిల్లా, కైకలూరు సబ్ రిజిస్ట్రీ, కైకలూరు మండలం, వేమవరపాడు గ్రామం, పంచాయతీ, ఆర్ ఎస్ నెం.95లో అసెస్‌మెంట్ నెం.136, డాక్యుమెంట్ ప్రకారం డోర్ నెం.2-34 మరియు డోర్ నెం.2-34 వద్ద ఉన్న 160 చదరపు గజాల స్థలంలో, అన్ని హక్కులతో కూడిన నివాస ఆర్‌సిసి భవనం మరియు దానిలోని నిర్మాణాలతో కూడిన మొత్తం 160 చదరపు గజాల స్థలం సరిహద్దులుగా: తూర్పు: బొడ్డు యేసురత్నంకు చెందిన ఇల్లు, దక్షిణం: కొల్లు లేయమ్మకు చెందిన స్థలంది, పశ్చిమం: కాకేరిల రాజుకు చెందిన స్థలం, ఉత్తరం: సి.సి.రోడ్.

| రుణగ్రహీత(లు) పేరు | డిమాండ్ నోటీసు తేదీ & అమౌంట్ |
|---|---|
| (1) మణి కుమారి పాల, (2) లక్ష్మణ కుమార్ పాల, (3) కామన సురేష్ హోమ్ లోన్ అకౌంట్ నం. NHCBMVRM0005322 | 06.06.2025 నాటికి రూ. 454846/- (రూపాయలు నాలుగు లక్షల యాభై నాలుగు వేల ఎనిమిది వందల నలభై ఆరు మాత్రమే) |

**స్థిరాస్తి/ తనఖా ఉంచబడిన ఆస్తుల వివరాలు**
వేంద్ర అగ్రహారం గ్రామంలోని ఆర్.ఎస్.నెం.28లో 72-6 చ.గజాల విస్తీర్ణం లేదా 61 చ.మీ.ల స్థలం, డోర్ నెం.688 వేంద్ర అగ్రహారం గ్రామపంచాయతీ ప్రాంతం, గునుపూడి S.R.O., పాలకోడేరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, A.P.-53421. సరిహద్దులు: తూర్పు: పంపన సావిత్రి స్థలం, 25'3'', దక్షిణం: పాల పెద్ది రాజు స్థలం, 25'8'', పశ్చిమం: వీరవల్లి అనసూయ మరియు ఇతరుల స్థలం, 25'8'', ఉత్తరం: ఉమ్మడి మార్గం 6' వెడల్పు, 25'8''.

| రుణగ్రహీత(లు) పేరు | డిమాండ్ నోటీసు తేదీ & అమౌంట్ |
|---|---|
| (1) కెటి విజయలక్ష్మి, (2) పి జగన్నాథ్ (3) కె బాబు ప్రాపర్టీ లోన్ నం. NLPHNDPR0014757 | 10.07.2025 నాటికి రూ. 574666/- (రూపాయలు ఐదు లక్షల డెబ్బై నాలుగు వేల ఆరు వందల అరవై ఆరు మాత్రమే) |

**స్థిరాస్తి/ తనఖా ఉంచబడిన ఆస్తుల వివరాలు**
షెడ్యూల్ 'ఎ' ఆస్తి - శ్రీ సత్య సాయి జిల్లా సత్య సాయి ఆర్.డి మరియు హిందూపురం ఎస్.ఆర్.డి., లేపాక్షి మండలం, మానేపల్లి గ్రామం పోలం మరియు పంచాయతీ ప్రాంతంలో సర్వే నం.129-3, ఖాతా నెం.542, ఎక.0.12 సెంట్లు - ఇందులో -ఎక. 0.06 సెంట్లు, మొత్తం 290.4 చదరపు గజాల విస్తీర్ణం లోని యావత్తు, మరియు సరిహద్దులుగా తూర్పు: అదే సర్వే నంబర్‌లో డి.వెంకటేష్‌కు విక్రయించబడిన ఆస్తి, పశ్చిమాన: ఇ.అశ్వతప్ప ఆస్తి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: తిమ్మారెడ్డి భూమి. కొలతలు:- తూర్పు నుండి పడమర: 37 అడుగులు లేదా 11.277 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 70.64 అడుగులు లేదా 21.531 మీటర్లు.

| రుణగ్రహీత(లు) పేరు | డిమాండ్ నోటీసు తేదీ & అమౌంట్ |
|---|---|
| (1) నెల్లుట్ల లక్ష్మి, (2) నెల్లుట్ల నాగరాజు, (3) కొమియర్ ప్రసాద్ హోమ్ లోన్ కన్‌స్ట్రక్షన్ లోన్ అకౌంట్ నం. NHCSIRCL0010040 | 10.07.2025 నాటికి రూ. 500376/- (రూపాయలు ఐదు లక్షల మూడు వందల డెబ్బై ఆరు మాత్రమే) |

**స్థిరాస్తి/ తనఖా ఉంచబడిన ఆస్తుల వివరాలు**
షెడ్యూల్ 'ఎ' ఆస్తి - రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల పట్టణం & మండలం, శాంతినగర్ వద్ద కొత్తగా నిర్మిస్తున్న R.C.C. ఇల్లు, 48.66 చదరపు గజాల విస్తీర్ణంలో (రహదారి ప్రభావిత ప్రాంతం 51.34 చదరపు గజాలు) మొత్తం భూమిలో 100.00 చదరపు గజాలు లేదా 83.61 చదరపు మీటర్లు, R.C.C. G.F. ప్లింత్: 362.79 చదరపు అడుగులు, F.F. ప్లింత్: 362.79 చదరపు అడుగులు, ఈ క్రింది సరిహద్దులను కలిగి ఉంది. తూర్పు: బైరి అనసూయ యొక్క ఇం.నం.3-5-54, దక్షిణం: లోలాపు నర్సవ్వ యొక్క ఇం.నం.3-5-56, పశ్చిమం: 33'-00'' వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: 24'-00'' వెడల్పు గల రోడ్డు.

రుణగ్రహీతలు డిమాండ్ నోటీసు(లు) పాటించాలని మరియు అందులో మరియు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చులు మరియు వ్యయాలతో సహా చెల్లింపు జరిగే తేదీ వరకు చెల్లించాలని ఇందుమూలంగా సూచించబడింది. రుణగ్రహీత(లు) నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఒక సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) పొందిన రుణ సౌకర్యం అనేది స్థిరాస్తి/ఆస్తులపై సెక్యూర్డ్ రుణం అని, రుణగ్రహీత(లు) తనఖా పెట్టిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అని గమనించవచ్చు. నిర్ణీత సమయంలోపు రుణగ్రహీతలు తమ బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించడంలో విఫలమైతే, నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ చట్టంలోని సెక్షన్ 13(4) కింద సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకోవడానికి లేదా చట్టం మరియు దాని కింద ఉన్న నియమాల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని ఉపయోగించి చెల్లింపును పొందేందుకు హక్కును కలిగి ఉంటుంది. నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తర్వాత, తనఖా పెట్టిన ఆస్తుల విలువ నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే, మిగిలిన బకాయిలను తిరిగి పొందడానికి ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు ఉంది. ఈ పరిహారం ఏదైనా ఇతర చట్టం ప్రకారం నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు అందుబాటులో ఉన్న అన్ని ఇతర పరిష్కారాలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13(8) మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13) వైపు రుణగ్రహీతల దృష్టిని సారించాలని కోరడం జరుగుతుంది, దీని ద్వారా రుణగ్రహీతలు నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను డిస్పోజ్ చేయడం లేదా సెక్యూర్డ్ అసెట్(లు)లతో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపార కోర్సులో కాకుండా) ఏదైనా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను బదిలీ చేయకుండా నిరోధించబడ్డారు/నిషేధించబడ్డారు మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం ఆ చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారుడి వద్ద అందుబాటులో ఉంది మరియు రుణగ్రహీతలు కోరుకుంటే, సాధారణ కార్యాలయ సమయాల్లో ఏదైనా పని దినంలో దిగువ సంతకందారు నుండి దానిని తీసుకోవచ్చు.

**ప్రదేశం: ఆంధ్రప్రదేశ్**
**తేది: 30.07.2025**
**సం/- అధీకృత అధికారి,**
**నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**AXIS BANK LIMITED**
**రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీస్/బ్రాంచ్):**
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డి.నం.5-2-183/184, 3వ అంతస్తు, ఆర్.పి. రోడ్, సికింద్రాబాద్ బ్రాంచ్

**స్వాధీన నోటీసు (స్థిరాస్తి కోసం) రూల్ 8(1) క్రింద**

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో UTI బ్యాంక్ లిమిటెడ్ అని పిలువబడేది) యొక్క అధీకృత అధికారి, దాని రిజిస్టర్డ్ కార్యాలయం: "త్రిశూల్", సమర్ధేశ్వర్ టెంపుల్ ఎదురుగా, లా గార్డెన్ దగ్గర, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్- 380006, ఇతర ప్రదేశాలలో రిటైల్ లెండింగ్ మరియు పేమెంట్ గ్రూప్ (స్థానిక కార్యాలయం/శాఖ)లో దాని బ్రాంచ్ ఆఫీస్‌ను కలిగి ఉన్నారు: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డో.నం.5-2-183/184, 3వ అంతస్తు, ఆర్.పి. రోడ్, సికింద్రాబాద్ బ్రాంచ్, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 అండ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకొని, క్రింద పేర్కొన్న 1 మంది రుణగ్రహీతలు/హామీదారు/లకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులు పూర్తయిన తర్వాత, రుణగ్రహీతలు / గ్యారంటర్లు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు క్రింద వివరించిన ఆస్తిని సింబాలిక్ స్వాధీనం చేసుకున్నారని, ఈ చట్టంలోని సెక్షన్ 13(4) కింద వారికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, ఈ నిబంధనలలోని నియమం 8 తో పాటు తీసుకున్నారని రుణగ్రహీతలు / గ్యారంటర్లు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది.

| దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారు/హామీదారులు/Ac.No. | లయబిలిటీ రూ. | ఈక్విటబుల్ తనఖా మరియు స్వాధీనం తేదీ |
|---|---|---|
| 1. M/s. శ్రీ పావని పెయింట్స్ అండ్ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని ప్రొప్రైటర్ మంచ పద్మ యాదవ్, 3-11-177, ఆర్‌టిసి కాలనీ, మన్సూరాబాద్, ఎల్.బి.నగర్, కె.వి. రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ 500074.<br>2. శ్రీమతి మంచ పద్మ యాదవ్, (గ్యారంటర్), భర్త శ్రీ మంచ గోపాల్ యాదవ్, ఇం.నం. 22-1-328-333, కాళీ ఖబర్, ఛాదర్‌ఘాట్, సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణ 500024.<br>3. శ్రీ మంచ గోపాల్ యాదవ్, (గ్యారంటర్), తండ్రి శ్రీ మంచ నాగయ్య యాదవ్, ఇం.నం. 22-1-328-333, కాళీ ఖబర్, ఛాదర్‌ఘాట్, సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణ<br>**A/C No:-** 921030047086727 & 921060057266008.,<br>**13(2) Notice Dt. 13.02.2025** | రూ. 53,36,127.52/- రూ. 41,65,643.50/- for loan A/c 921030047086727 12.02.2025 నాటికి + రూ. 11,70,484.02/- for loan A/c 921060057266008 12.02.2025 నాటికి | హైదరాబాద్‌లోని సుల్తాన్‌పురాలో శ్రీ మంచ గోపాల్ యాదవ్ తండ్రి శ్రీ మంచ నాగయ్య యాదవ్ పేరు మీద SRO చార్మినార్ వద్ద రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్ నంబర్ 1358/2014, మునిసిపల్ నంబర్లు 22-1-328 నుండి 333 వరకు ఉన్న 120.39 చదరపు మీటర్లకు సమానమైన 144.00 చదరపు గజాల గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తుతో ఇంటి మిగిలిన భాగం యొక్క మొత్తం భాగం, మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉంది: **సరిహద్దులు:** ఉత్తరం: ఇంటి నంబర్లు 22-1-328 నుండి 333 వరకు ఉన్న భాగం (ఇప్పటికే అమ్మబడింది), దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: రోడ్డు, పశ్చిమం: పొరుగువారి ఆస్తి.<br>స్వాధీనం తేదీ:- 25-07-2025 |

తేది: 29-07-2025, ప్రదేశం: సికింద్రాబాద్ — సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

## కురిచేడు 'రెవెన్యూ'లో కొందరు అవినీతి అధికారుల తీరు..?

### భూ సమస్యల పరిష్కారానికి రూ.లక్షల్లో డిమాండ్..

### సామాన్యునికీ ప్రభుత్వ స్థలం ఇవ్వడం కుదరదు : "తహశీల్ధారు"...?

### రాజకీయ నేత ఇంట్లో సభ్యులకు ప్రభుత్వ స్థలం చెల్లును : తహశీల్ధారు "...?

### తహశీల్ధారు ఇచ్చిన ఫిర్యాదుకు..యఫ్ .ఐ.ఆర్ నమోదు చేయని : యస్ ఐ..?

### యస్ సి కమీషన్ ను సైతం తప్పుదోవ పట్టించడాన్నికీ ప్రయత్నిస్తున్న : " తహశీల్ధారు "..?

### దళితుని కుటుంబంకు అడ్డంగాను..అగ్రవర్ణాలకు అనుకులంగా రెవిన్యూశాఖ..?

### నిద్రావస్థలో జిల్లా రెవిన్యూ యంత్రాంగం పై ప్రజా సంఘాలు అగ్రహం..?

సాక్ష్యం బ్యూరో ఇంచార్జ్:

రెవెన్యూ శాఖ అంటేహోప్రభుత్వ భూములు, ఆదాయాలు,పన్నులు, రిజిస్ట్రేషన్లు, సర్వే మరియు ఇతర సంబంధిత విషయాలను నిర్వహించే ప్రభుత్వ శాఖ.ఇది భూమికి సంబంధించిన చట్టాలు మరియు నిబంధనలను రూపొందించి,అమలు చేస్తుంది మరియు భూమి ఆదాయాన్ని వసూలు చేస్తుంది.ఈ నేపధ్యంలో భాగంగానే ప్రకాశంజిల్లా కురిచేడు మండల కేంద్రంలో కంభంపాటి.మరియబాబు అనే నిరుద్యోగ






దళితున్నికీ యావత్తు సమాజంలోని కొందరు అగ్రవర్ణాల వారి చేతులో చిక్కి గూడు,కూడు లేకుండా అనుదినం కుటుంబ సభ్యులతో అర్ధ ఆకలితో పస్తులుంటూ,ఇటు రెవిన్యులో గల కొందరు లంచగొండి అధికారులతో శాంతియుతంగా పోరాటం సాగిస్తూన్న వైనం పై ఇటు పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు " కొత్తపల్లి.విజయ్ కుమార్ " మరియు పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ ప్రకాశంజిల్లా అధ్యక్షులు " షేక్ మాగ్బుల్ భాష " స్పందించి నిరుద్యోగ దళితున్ని శాంతియుత పోరాటాన్నికి అండగా నిలిచారు...ఈ సందర్భముగా ప్రభుత్వ స్థలంలో అయిన సర్వేనెంబర్ 246/2%ూ% లో 0.02 సెంట్లు బాధితున్ని జీవన మార్గమ్తైనా సంధ్యా వాటర్ ప్లాంట్ సర్వీసింగ్ సెంటర్ ను దౌర్జన్యంగా,అధికారపార్టీ,కొందరు ప్రభుత్వ లంచాగొండి అధికారుల అండతో వీధీరౌడిల్లా ప్రవర్తించి,బాధితున్ని,అతని కుటుంబ సభ్యులను ఆరు బయటకు లాగి పడేసి,ఇంట్లో,దుకాణంలోని సామాగ్రిని,రేకులషెడ్డును డోజర్ తో నేలమట్టం చేసి నడిరోడ్డు పై నిలబెట్టడం పై సభ్య సమాజం మౌనం వహించడం జరిగింది..అప్పుడే బాధితున్ని కుటుంబాన్నికీ అండగా " పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా " మరియు " పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ " ప్రజా నాయకులు ముందుకు రావడం గమనార్హం.ఈ పరిణామాల పై వరుస కథనాలతో వీక్షకుల ముందుకు మీ " సాక్ష్యం దినపత్రిక " లో ప్రచురించబడును.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంద :కార్పొరేటర్

మల్కాజిగిరి జూలై 29 (సాక్ష్యం న్యూస్)

మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మెకల సునీత రాము యాదవ్ మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు న్యూ మిర్జాల్ గూడ లోని వెంకటాద్రి నగర్ లో గల శ్రీ కట్ట మైసమ్మ ఆలయ దశమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మేకల రాము యాదవ్. ఆలయ కమిటీ అధ్యక్షురాలు భాగ్యవతి, ప్రధాన కార్యదర్శి విజయ్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ సునీత రాము యాదవ్ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన కల్పించాలి

### క్షేత్రస్థాయిలో వైద్య క్యాంపులు నిర్వహించాలి

### నిత్యం ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలి

### సరిపడా మందుల నిల్వలు ఉండాలి

### బయ్యారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

### జిల్లా ప్రధాన ఆస్పత్రిలో వైద్య సేవలను పరిశీలించి రోగులతో స్వయంగా మాట్లాడిన రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఉమ్మడి వరంగల్ జిల్లా సీజనల్ వ్యాధుల ప్రత్యేక అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్

మహబూబాబాద్ జిల్లా జిల్లా ప్రతినిధి జులై 29 (సాక్ష్యం న్యూస్):

తెలంగాణా ముఖ్య మంత్రి వర్యుల ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నియంత్రణ,పర్యవేక్షణ ప్రత్యేక అధికారి గా నియమాకం అయిన (ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి ఐఏఎస్ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధుల నియంత్రణ పర్యవేక్షణ ప్రత్యేక అధికారి ( ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్టు డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో సీజనల్ వ్యాధులను నియంత్రించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు, సెక్రటరీ లు ప్రత్యేక అధికారులను నియమించిన సందర్భంగా. ప్రత్యేక అధికారి బయ్యారం పి.హెచ్.సి కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి పి.హెచ్.సి లో అందుతున్న వైద్యాన్ని,



వివిధ విభాగల సేవలను ప్రత్యేక అధికారికి తెలిపారు. బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని జఫ్ఫాబాద్ గ్రామాన్ని సందర్శించి అక్కడ డెంగ్యూ వచ్చిన వారి గృహాలను సందర్శించి వారికి ఏ విధమైన చికిత్స అందించినారు తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల సరఫరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ అయిన పేషెంట్లను విచారించి చికిత్స ఏ విధంగా అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

తదుపరి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ ను సందర్శించి ఫీవర్ వార్డును, ఫార్మసి స్టోర్ ల్యాబ్ సంపూర్ణ సురక్ష కేంద్రం అయినా ఐ సి టి సి సెంటర్ ను సందర్శించి అక్కడ నెలవారీగా ఎన్ని పాజిటివ్ కేసులు రావడం జరుగుతుందో తెలుసుకొని వారు మ్యానువల్ గా గాని కంప్యూటర్ లో గాని రికార్డ్ చేస్తున్నారో లేదో అని పరిశీలించారు. హాస్పిటల్ కు అధికంగా పేషెంట్ లు వస్తున్నందున సిబ్బందిహాస్పిటల్ పరిసర ప్రాంతాలను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రోగ్రాం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండటమే కాకుండా అవగాహన కలిగి ఉండటం కూడా ప్రాధాన్యం అన్నారు. బయ్యారం పి.హెచ్.సి కేంద్రంలో వైద్య సేవలు అందుతున్న తీరు బాగుందని...ఆస్పత్రి అంతా శానిటేషన్ నిర్వహణ చక్కగా ఉందన్నారు. నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని..బహిరంగ ప్రదేశాల్లో చెత్త, చెదారం లాంటిది ఉన్నైట్లెతే వెంటనే చర్యలు తీసుకోవాలని,క్రమం తప్పకుండా శానిటైజేషన్ చేయాలని అధికారులకు సూచించారు వైద్య, మున్సిపల్, పంచాయతీ శాఖ తదితర శాఖల అధికారులు సమన్వయము గా ఉండాలన్నారు. ప్రతీ గ్రామం లో సజావుగా శానిటేషన్ జరగాలని.. ప్రజలందరికి వ్యక్తిగత శుభ్రత పైన అవగాహన కల్పించి వైరస్ బారిన పడకుండా చూడాలన్నారు. వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలని. మందుల నిల్వలు సరిపడా పెట్టుకోవాలని.. పాటశాలలు, సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులకు ఫీవర్ సర్వే చేసి అవసరమైన వారికి టెస్టులు చేయాలని అన్నారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూడాలని... దోమల వ్యాప్తి ని అరికట్టాలన్నారు సీజనల్ వ్యాధులను అరికట్టడం లో భాగంగా ప్రతీ గ్రామం లో ప్రజలకు పరిసరాలు అలాగే వ్యక్తి గత శుభ్రత ప్రాధాన్యత పైన అవగాహన కల్పించాలన్నారు. మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, ర్యాపిడ్ టెస్టులు నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో నీరు నిల్వ పారిశుద్ధ్య నిర్వహణ సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో వృధా నీరు అరికట్టాలని, నీరు నిల్వ ప్రాంతాలలో బ్లీచింగ్ చేపించాలని అన్నారు. సీజనల్ వ్యాదులపై ప్రత్యేక



దృష్టి పెట్టి జిల్లా ను సంపూర్ణ ఆరోగ్య జిల్లాగా నిలిచే విధంగా అధికారులు పనిచేయాలన్నారు.


అనంతరం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను అరికట్టెందుకు క్షేత్ర స్థాయి నుండి వివిధ శాఖల అధికారులు పని చేస్తున్నారన్నారు తప్పనిసరిగా ప్రతీ ఇంట్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించామన్నారు స్పెషల్ ఆఫీసర్స్ ని నియమించి.. పర్యవేక్షణ చేపిస్తున్నామన్నారు మున్సిపల్, పంచాయతీ , వైద్య ఆరోగ్య శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు రివ్యూ లు చేయడమే కాకుండా నిరంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండ క్షేత్ర స్థాయి సందర్శనలు చేసేలా తగు ఆదేశాలు జారీ చేశామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు... గ్రామాలలో రెగ్యులర్గా ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు దోమల వ్యాప్తిని నివారించేందుకు , మురికి గుంటల్లో ఆయిల్స్ బాల్స్ వేస్తూ... గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారన్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాదులపై ప్రత్యేక కార్యచరణతో అధికారులు పనిచేస్తున్నారని అదేవిధంగా వర్షాకాలం అనంతరం వచ్చే వ్యాదులపై కూడా అధికారులు దృష్టి పెట్టి పనిచేయాలని అన్నారు.

ఈ సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ నాగరాజు, జిల్లా వైద్యాధికారి డా.రమేష్ రాథోడ్, డి.పి.ఓ హరిప్రసాద్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస రావు, మహబూబాబాద్ మునిసిపల్ కమిషనర్ రాజేశ్వర్, ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ పట్టణంలోని కె.జి.బి.వి, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాటశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జూలై.29 సాక్ష్యం న్యూస్:

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పట్టణంలోని కె.జి.బి.వి, మండల






పరిషత్ ప్రాథమికోన్నత పాటశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.జి.బి.వి లోని విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఉపాద్యాయులు విద్యార్థుల యొక్క చదువు పై ప్రత్యేక దృష్టి సారించి తగిన శ్రద్ధతో చదువు నేర్పించాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి ప్రతిభా పాటవాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాద్యాయులు సిలబస్ ను షెడ్యూల్ వారిగా పూర్తి చేసి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్పాలని అన్నారు. అవసరమైన పరిక్షలు నిర్ణీత సమయంలో నిర్వహించి వారి లోని సృజనాత్మకతను వెలికి తీయాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదుల యొక్క పనులను పరిశీలించి వెంటనే పూర్తి చేయాలన్నారు. వంటశాలను, స్టోర్ గది ని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని, వేడి వేడిగా పరిశుభ్రమమైన భోజనాన్ని అందించాలని అన్నారు. స్టోర్ గదిని పరిశీలించి విద్యార్థులకు స్వచ్ఛమైన కూరగాలతో వంట వండిపెట్టాలని, కుళ్ళిన పదార్థాలు ఉంటె అట్టి వాటిని తీసివేయాలని ఎట్టి పరిస్థితుల్లో అలసత్వాన్ని ఉపేక్షించేది లేదని నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు. అనంతరం ఇందిరానగర్ లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాటశాలను, అంగన్ వాడీ సెంటర్ ను తనిఖీ చేసి విద్యార్థుల బోజనాన్ని స్వయంగా రుచి చూసి పరిశీలించారు. విద్యార్థులకు వేడి వేడి గా రుచికరమైన భోజనాన్ని అందించాలని అన్నారు. పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, విద్యా ప్రమాణాలు, వసతుల గురించి కలెక్టర్ తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల సంఖ్య, వసతులు, విద్యా ప్రమాణాలు వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీ లో కలెక్టర్ వెంట డి.ఈ.ఓ. డా. రవీందర్ రెడ్డి, కె.జి.బి.వి ప్రిన్సిపాల్, అంగన్ వాడీ టీచర్ తదితరులు ఉన్నారు.

## ఉసిరిక పల్లిలో నూతన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠకు విరాళం అంద చేసిన సంఘ సేవకులు!

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.!! ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు.!!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.

శివపురం మండల కేంద్రంలోని ఉసిరిక పల్లిలో నూతన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠకు విరాళం అందజేయగలరని శివంపేట మండల



ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తను ఉసిరిక పల్లి గ్రామస్తులు కోరారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలో నిర్మిస్తున్న నూతన అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠకు తన సొంత నిధుల నుండి 25000 వేల రూపాయలను ఉసిరిక పల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు చేతుల మీదుగా అంబేద్కర్ సంఘానికి అందజేయించారు. ఈ సందర్భంగా పాప మహేష్ గుప్తకు ప్రత్యేక కృతజ్ఞతలు గ్రామస్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండలఅంబేద్కర్ అధ్యక్షులు నీరుడి కృష్ణ, గ్రామ అధ్యక్షులు పోతరాజు నరేందర్, వేణు కుమార్, బాలేష్, కుందనపల్లి కృష్ణ, సాదుల భాస్కర్ మరియు పబ్బమహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కేటాయింపుల్లో దాగుడుమూతలు తగదు.

మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్)

ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో తెలంగాణ రాష్ట్రానికి సరిపడా యూరియాను సకాలంలో అందించి రైతులను ఆదుకోవాలని పట్టణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఎర్రోళ్ల నర్సు హనుమన్లయాదవ్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ ఆదేశాల మేరకు మంగళవారం పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, నర్సక్కలు మెట్పల్లి లోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఎరువుల కేటాయింపుల్లో తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో రాష్ట్రానికి అందాల్సిన యూరియా కోటాలో కోత విధించి కేంద్ర ప్రభుత్వం ఎరువుల కొరత సృష్టిస్తుందని ధ్వజమెత్తారు. రాజకీయ లబ్ధి కోసం రైతాంగాన్ని ఆగం చేయొద్దని కోరారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు సైతం యూరియా పై నెలకొన్న పరిస్థితి, రైతుల ఇబ్బందులను ఇదివరకే కేంద్ర మంత్రులకు వివరించారని గుర్తు చేశారు.

రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా రాష్ట్రానికి కావాల్సినంత యూరియాను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు



## కాంగ్రెస్ గ్రామపార్టీ నూతన కమిటీల ఎన్నిక

ఖానాపురం జులై29 (సాక్ష్యం న్యూస్ ) :

ఖానాపురం మండలంలోని కొత్తూరు , రంగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం విజయవంతంగా నిర్వహించబడ్డాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు , నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి




ఆధ్వర్యంలో జరిగింది. సభలో గ్రామ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడంలో భాగంగా కొత్త కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తూరు గ్రామ పార్టీ అధ్యక్షునిగా ఆరె సంపత్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా అజ్మీర రాజు, ప్రధాన కార్యదర్శిగా నాంచారి కుమారస్వామి, సహాయ కార్యదర్శిలుగా మహంకాళి నరేష్, మద్దూరి మొగిలి, బోళ్ల బిక్షపతి , కోశాధికారిగా గడ్డం మల్లేష్ కార్యవర్గ సభ్యులుగా జాటోత్ బాలు, బాల్గు లక్ష్మణ్, పట్టాపురపు శ్రీనివాస్, మేకల ఐలయ్య, అంగోతు రాజు, ఎండి అంకుషావలి, మజ్జిగ రమేష్, శాఖాపురపు శ్రీనివాస్ లను ఎన్నుకున్నారు. అలాగే యూత్ అధ్యక్షులుగా భైరబోయిన సురేష్ ,ఉపాధ్యక్షులుగా జాటోత్ రాజేంద్రప్రసాద్(రామకోటి), ప్రధాన కార్యదర్శిగా పోతరాజు సాంబరాజు, సహాయ కార్యదర్శులుగా రాధారపు విజయ్, అంగోతు శ్రీను , కోశాధికారిగా సప్పట్ల రేవంత్ యూత్ కార్యవర్గ సభ్యులుగా నీరటి సుధాకర్, గోవిందు ప్రవీణ్, బోళ్ల రాంబాబు, బోడ రాజేందర్ లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు సహకరించిన మండల పార్టీ బాధ్యులకు గౌరవ అధ్యక్షులకు సీనియర్ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

రంగాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రెండవసారి పిండి కుమార్, ఉపాధ్యక్షులు కత్తి బాబు, ఎర్రబెల్లి బలరాం, ప్రధాన కార్యదర్శి గూగుల్ నరేష్ , కార్యదర్శి రాజారామ్ వేణు, సహాయ కార్యదర్శులు ఇటుకూరి బాలకృష్ణ, లింగాల యాకయ్య,కోశాధికారి పులి చిన్న వీరయ్య, గౌరవ అధ్యక్షులు గాడుదుల జగ్గయ్య, కందుల ఉపేందర్ కార్యవర్గ సభ్యులు ఎండి యాకుబ్ ఆలి, వేల్పుల చిన్నరాజాలు, భూక్య బద్రి మదూరి శ్రీనులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు సహకరించిన మండల పార్టీ బాధ్యులకు గౌరవ అధ్యక్షులకు సీనియర్ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## చిరు వ్యాధుల బారిన పడకుండా ఉండేటట్లు చిన్న చిట్కాలు

సాక్ష్యం న్యూస్ జులై 29 దంతాలపల్లి ప్రతినిధి

స్థానిక మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో ప్రభుత్వ వైద్యాధికారి ఆరోగ్య రీత్యా కొన్ని సూచనలు తెలియపరిచారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కవిత




మాట్లాడుతూ... వర్షాకాలంలో ప్రజలు వారి పని ఒత్తిడిలో కొన్ని మెలకువలు పాటించాలి తాగే నీరు రాత్రిపూట వేడి చేసి ప్రొద్దున్నే వడగట్టి వాడుకోవడం, తాజా ఆహార పదార్థాలు తీసుకోవడం, మరియు వారంలో రెండు రోజులు మంగళవారం రోజు ,శుక్రవారం రోజు, వాడుకునే నీటి నిల్వ పాత్రలను శుభ్రం చేసి ఆరబెట్టుకోవడం, నివాస ప్రాంతాల్లో చుట్టుప్రక్కల నీరు నిలువ లేకుండా చూసుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని మనము చిరు వ్యాధుల బారిన పడకుండా ఉండేటట్లు ప్రజలకు అవగాహన ఆరోగ్య విద్య సలహాలు సూచించారు.అదేవిధంగా ప్రతి గ్రామములో ఆరోగ్య వైద్య శిబిరము నిర్వర్తించి ఉచితంగా చిరు వ్యాధులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తున్నామని చెప్పారు.ఇదే తరహా దాట్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరములో 107 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ భీమా నాయక్, గ్రామ కార్యదర్శి భూలక్ష్మి, ఏం ఎల్ ఎచ్ పి చైతన్య, సిస్టర్ కమల, ఆశాలు మణెమ్మ, కవిత, కృపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో " ప్రకాశంజిల్లా " సంక్షేమ వసతి గృహాలు..?

**కొందరు లంచాగొండి అధికారులతో పర్యవేక్షణ కరువు..?**

**ఉదయం వచ్చి సాయంత్రం ఇళ్లకు వెళ్లిపోతున్న వార్డెన్లు..?**

**అడిగేవారు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కొంతమంది సిబ్బంది..?**

**పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు..?**

**తల్లిదండ్రుల్లో ఆందోళన..?**

**చాలా హాస్టళ్లలో మౌలిక వసతులు కరువు..?**

బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం :

పేద,మధ్యతరగతి వర్గాలకు వరం వసతి గృహాలు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పట్టణంలో చదువుకోవడానికి వసతి గృహాలు ఎంతో అనుకూలం... రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో సంక్షేమ వసతిగృహాలకు మంచిరోజులు వచ్చినట్లేనని పలువురు పేర్కొంటున్నారు.వైసీపీ ఐదేళ్ల పాలనలో సంక్షేమ వసతిగృహాలను పూర్తిగా నిర్వీర్యం చేసింది.మెయినటెనెన్స్ ఫండ్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.ఒక్క భవనాన్ని నిర్మించకపోగా..ఉన్న వాటిని శిథిలావస్థకు చేర్చేసింది.వసతిగృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పనను పెడ చెవిన పెట్టింది.దీంతో వసతి గృహాల్లో ఉండే పేద విద్యార్థులు బిక్కుబిక్కు




మంటూ ఐదేళ్లు గడిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వసతిగృహాల్లోని విద్యార్థులతో పాటు ఆయా సంక్షేమశాఖల అధికారుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.కానీ వైకాపా ప్రభుత్వంలో పనిచేసిన మరికొందరు వసతి గృహాల వార్డెన్ల పనితీరు పై క్షేత్రస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపించడంతో బీసీ సంక్షేమ వసతి గృహాలు సంక్షోభంలో ఏర్పడ్డాయి.మరికొన్నిచోట్ల బీసీ సంక్షేమశాఖ వసతిగృహాల పై విద్యార్థులు, తల్లిదండ్రులకు నమ్మకం సన్నగిల్లుతోందా..? నూతన విద్యాసంవత్సరం ప్రారంభంకాగానే పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి,విద్యార్థులను వసతిగృహాల్లో చేర్పించే బాధ్యతలను ఆ శాఖ వార్డెన్లు మరుస్తున్నారా..? ఆ కారణంగానే బీసీ వసతి గృహాలవైపు విద్యార్థులు కన్నెత్తి చూడటం లేదు. సంక్షేమ హాస్టళ్లలో ఉండాల్సిన వార్డెన్లు ఇళ్లకు వెళ్లిపోతుండడంతో విద్యార్థులు ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. ప్రకాశంజిల్లా పరిధిలోని అనేక హాస్టళ్లలో విద్యార్థులు ఎప్పుడు బయటకు వెళతారో, ఎప్పుడు తిరిగి వస్తారో కూడా తెలియని పరిస్థితి కూడా నెలకొని ఉంది.అధికశాతంగా బయట వ్యక్తులు కూడా హాస్టళ్లలో ఉంటున్నట్టు వాస్తవికంగా పలు నిరుపణలు ఉన్నాయి.అయినప్పటికీ కొందరు లంచాగొండి అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రకాశంజిల్లాలోని అనేక వసతి గృహాల్లో విద్యార్థులు ఇప్పటికీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నచ్చినప్పుడు వెళ్లడం,రావడం పరిపాటిగా మారింది. సదరు విద్యార్థి ఎక్కడకు వెళుతున్నాడన్న విషయాన్ని అడిగే నాథుడు లేడు.నిత్యం హాస్టల్లో ఉండాల్సిన వార్డెన్లు ఉదయం పది గంటలకు వచ్చి, సాయంత్రం ఐదు గంటలు దాటకముందే ఇళ్లకు వెళ్లిపోతున్నారు.కుక్,వాచ్మన్లకు విద్యార్థుల పర్య వేక్షణ బాధ్యతలను అప్పగిస్తున్నారు.అయితే వారి మాటను విద్యార్థులు లెక్కచేయడం లేదు.కొన్నిచోట్ల డబ్బులిచ్చి వారిని మేనేజ్ చేస్తున్నారు.

ఎర్రగొండపాలెం,పుల్లలచెరువు,పెద్దారవీడు,దోర్నాల,దొనకొండ,కంభం,తర్లుపాడు వంటి బిసి బాలురు వసతిగృహాలకు మరుగుదొడ్లకు నీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.బయటి నుంచి బకెట్లలో నీరు తెచ్చుకొని హాస్టల్ ఆవరణలో స్నానాలు చేస్తున్నారు.బహిర్భూమికి హాస్టల్ వెలుపలి ప్రాంతాలకు వెళున్నారు.ప్రస్తుతం వర్షాకాలం కావడంతో బయటికెళితే ఏ పురుగు పుట్ర బారిన పడాల్సి వస్తుందోనని ఆయా వసతిగృహాల్లోని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.ప్రస్తుతం విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో వసతిగృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థులు,వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.పూర్తి ఆధారాలతో కూడిన వార్త విశేషాలను,మరికొందరు వార్డెన్ల నిర్లక్ష్య విధినిర్వహణల పై,హాస్టల్లో షాడో సిబ్బంది వివరాలను,అజ్ఞాత వ్యక్తుల అజమాయిష్షుల పై,మరికొందరు లంచగొండి యూనియన్ నాయకులకు కొందరు లంచగొండి వార్డెన్లకు మధ్య లావాదేవీల వ్యవహారాల తీరు పై, పక్క ఆధారాలతో కొందరు వార్డెన్ లు దొరికినప్పటికీ చర్యలు తీసుకోలేని మరికొందరు క్షేత్రస్థాయి లంచగొండి అధికారుల నిర్లక్ష్య ధోరణిల పై క్రమం తప్పకుండా వీక్షకుల ముందుకు వాస్తవాలను బట్టబయలు చేయడానికి వార్తల రూపంలో మీ " సాక్ష్యం దినపత్రిక " లో త్వరలో వీక్షకుల ముందుకు రానున్నట్లుగా తెలియజేస్తున్నాం.

## సిరోల్, పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్, ఐపిఎస్

### పెండింగ్ కేసులు, రికార్డుల పరిశీలన, సిబ్బందికి సూచనలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 29 (సాక్ష్యం న్యూస్):

మహబూబాబాద్ జిల్లా పోలీస్ అధికారి సుధీర్ రాంనాథ్ కేకాన్, ఐపిఎస్ సిరోల్ పోలీస్ , మరిపెడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా , రికార్డుల నిర్వహణతో పాటు నామినల్ రోల్ ప్రాపర్టీ రూమ్ ను సమీక్షించారు. అంతేకాక, స్టేషన్ పరిసరాలను తిరిగి పరిశీలించారు, శుభ్రత, భద్రతాపరమైన ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. అనంతరం అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు, కోర్టు కేసులు, లాంగ్ పెండింగ్ కేసులను పరిశీలిస్తూ, విచారణను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. విచారణలో ఏవైనా సందేహాలుంటే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని రెండు స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓ లకు సూచించారు. పోలీస్ సిబ్బందికి ఉన్న సమస్యలను తెలుసుకొని స్పందించారు. ప్రత్యేకంగా మరిపెడ లో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ నీ పరిశీలించీ స్టేషన్ ఆవరణలో స్వయంగా ఎస్పీ తొర్రూర్ డిఎస్పి కే కృష్ణ కిషోర్ మొక్కలు నాటడం జరిగింది, స్టేషన్లో సీజుడ్ వెహికల్స్ ని/క్రైమ్ వెహికల్స్ నీ పరిశీలించడం జరిగింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి సిబ్బంది అన్నిరకాల విధులను తెలుసుకొని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించాలన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం ద్వారా మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేలా ఉండాలని సూచించారు. వివిధ విభాగాల్లో మెరుగైన పనితీరు చూపి జిల్లా పేరు మెరుగుపడేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా మాట్లాడాలని, 24/7 అందుబాటులో ఉండి శాంతి భద్రతలు కాపాడేలా విధులు నిర్వహించాలని సూచించారు. నేర నివారణపై దృష్టి హిస్టరీ షీట్ సస్పెక్టు లు, పాత నేరస్తులపై నిఘా ఎన్నికల దృష్ట్యా గ్రామాలపై అవగాహన కలిగి ఉండాలని అధికారులకు




ఉంచాలని, నైట్ బీట్, పెట్రోలింగ్ విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్ యాప్స్, రోడ్డు ప్రమాదాలపై కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రామ్స్ ద్వారా ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. నేరాల నివారణకు, విచారణకు కీలకంగా ఉపయోగపడే సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, వీటి ఏర్పాటు కోసం ప్రజలను ప్రోత్సహించాలని చెప్పారు. రాబోయే సూచించారు. ఈ సందర్భనలో సీరోల్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ జి. సంతోష్ కుమార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రాజ్ కుమార్, డి సి ఆర్ బి సిఐ సత్యనారాయణ హెడ్ కానిస్టేబుల్ వీరయ్య, కానిస్టేబుళ్లు రేణుక, సంజీవరావు, మరిపెడ పోలీస్ స్టేషన్ సిబ్బంది సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ , ఎస్ హెచ్ ఓ సతీష్ ,మంగ్యా నాయక్ హెడ్ కానిస్టేబుల్ , కానిస్టేబుల్ ,అనిల్ కుమార్ ,రాజశేఖర్, సతీష్ ,సాయికిరణ్, స్వామి, వెంకన్న, తదితర సిబ్బంది ఉన్నారు.

## హెచ్ ఎం మాదాసి చంద్రమౌళికి ఘనంగా ఆత్మీయ సన్మానోత్సవం

ఖానాపురం, జులై29 (సాక్ష్యం న్యూస్ ) :

వరంగల్ జిల్లా ఖానాపురం మండలం పరిధిలోని కొత్తూరు జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న మాదాసి చంద్రమౌళి ఉపాధ్యాయ వృత్తిలో 39 సంవత్సరాలుగా అమూల్యమైన సేవలందించి పదవి విరమణ ఆత్మీయ సన్మానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గంలోని మండల విద్యాశాఖ అధికారులు, రిటైర్డ్ టీచర్లు, రిటైర్డ్ హెచ్ఎంలు రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి



సుబ్బారావు పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని అంకితభావంతో ఉద్యోగ ధర్మంతో ప్రజలకు సేవలందించిన ప్రతి ఉద్యోగి ప్రజలలో చిరస్మరణీయుడిగా నిలిచిపోతారన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో 39 సంవత్సరాలుగా అమూల్యమైన సేవలు అందించిన చంద్రమౌళిని పలువురు అభినందించిన శాలువాలు ,పూలమాలలతో ఘనంగా సన్మానించడం జరిగింది. వారి భవిష్యత్ జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకింక్షించారు.ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాలు, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాలకుల విధానాలతో దివాలా తీస్తున్న రైతాంగం: ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట జులై29 (సాక్ష్యం న్యూస్ ) :

ప్రభుత్వాల విధానాలతో వాస్తవ సాగుదారులైన రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరిగి పండిన పంటకు కనీస మద్దతు ధర రాక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వ్యవసాయాన్ని వీడి కూలీలుగా కార్మికులుగా మారుతున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. రైతుల వ్యవసాయ రక్షణకు బలమైన ఉద్యమాలే ఏకైక శరణ్యమని ఆ దిశలో రాజకీయాల కతీతంగా రైతాంగాన్ని ఐక్యపరచాలని పిలుపునిచ్చారు. అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా రైతాంగ ఉద్యమాలు ఓంకార్ పాత్ర అనే అంశంపై నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం అధ్యక్షతన జరిగింది.




దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ తన జీవితాన్ని తాడిత పీడిత ప్రజల విముక్తి కోసం త్యాగం చేశారని, దున్నేవాడికే భూమి కావాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1 లక్ష 67 వేల ఎకరాల భూములను పేదలకు దక్కేలా కృషి చేశారన్నారు. ఆదివాసి గిరిజనులకు 1/70, పిసా చట్టాలను, రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్ ను తూచా తప్పకుండా అమలు చేయాలని పోడు రైతులందరికీ హక్కులు కల్పించాలని, తునికాకు గిట్టుబాటు రేట్లు ఇవ్వాలని అనేక నిర్బంధాలను తట్టుకొని భూస్వాములకు పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అనేక విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. నర్సంపేట నుంచి అసెంబ్లీకి శాసనసభ్యుడిగా ఐదు దఫాలుగా తిరుగులేని మెజారిటీతో ఎన్నికై చట్టసభలను కష్టజీవుల సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకగా అసెంబ్లీ టైగర్ గా నిలిచాడన్నారు. ఓంకార్ త్యాగాలు ఆదర్శాల స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక చట్టాలను విధానాలను నిరసిస్తూ పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టాన్ని పోడు భూములకు అటవీ హక్కులను సాధించుకునేందుకు మార్కెట్ దోపిడిని నివారించేందుకు రాజకీయాలకతీతంగా రైతాంగాన్ని ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకుడు అక్కపెల్లి రమేష్ ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి గ్రామ కార్యదర్శి అనుమాల రమేష్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు ఆకుల వెంకటస్వామి కాంగ్రెస్ గ్రామ కార్యదర్శి కొత్తకొండ శ్యామ్ నాయకులు కొండం వీరేంద్ర స్వామి బిఆర్ఎస్ మండల నాయకులు కడారి కుమారస్వామి గ్రామ అధ్యక్షులు పెసరు సాంబ రాజ్యం బిఆర్ఎస్ నాయకులు బుర్రి సాగర్ తనుగుల శ్రీకాంత్ ఆదివాసి సంఘ నాయకులు ఆకుల కుమార్ మాజీ సర్పంచులు మొలుగూరి చంద్రమౌళి కర్నే సాంబయ్య పార్టీ నాయకులు కేశెట్టి పెద్ద సాంబయ్య ఆకుల రాజేందర్ కొప్పుల సమ్మక్క వక్కల రాజమౌళి సూరయ్య గుర్రం రవి శనిగరపు జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగుల సంచారంపై నిరంతర పర్యవేక్షణ

**అటవీ అధికారులకు డిప్యూటీ సిఎం పవన్ ఆదేశం**
**వాట్సాప్ గ్రూపల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచన**

అమరావతి,జూలై29(సాక్ష్యం): తిరుపతి జిల్లాల్లో ఏనుగులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్న క్రమంలో అటవీశాఖ సిబ్బంది గ్రామాలలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. సోమవారం ఉదయం అటవీ శాఖ ఉన్నతాధి కారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ ద్వారా ఏనుగుల గుంపుల సంచారం, పంట పొలాలను ధ్వంసం చేయడం, ఏనుగుల దాడిలో ఇటీవల ఒక రైతు దుర్మరణంపై సమీక్షించారు. సోమవారం ఉదయం చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో ఏనుగుల గుంపు తిరుగుతూ పొలాలు ధ్వంసం చేసిన ఘటనపై అధికారులు వివరాలు అందించారు. 11 ఏనుగులు ఒక గుంపుగా తిరుగుతూ కళ్యాణి డ్యామ్ సమీపంలోని సత్యసాయి ఎస్టీ కాలనీ దగ్గర పొలాలు, తోటలు తొక్కివేశాయని వివరించారు. డ్రోన్ ద్వారా ఏనుగుల గుంపు కదలికలను పరిశీలిస్తున్నట్లు- వివరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఏనుగులు ఎటు-వైపు వెళ్తున్నాయి అనేది పరిశీలించడానికి డ్రోన్ టెక్నాలజీ వినియోగిస్తున్న క్రమంలో... అవి వెళ్ళే అవకాశం ఉన్న మార్గాల్లోని గ్రామాలవారిని అప్రమత్తం చేయడంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. గ్రామాలవారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు- చేసి వాటికి ఎప్పటికప్పుడు ముందస్తు హెచ్చరికలు పంపించాలని ఆదేశించారు. ఏనుగుల కదలికలు, హెచ్చరిక సందేశాలు పంపించడాన్ని డి.ఎఫ్.ఓ. కార్యాలయాలు, పి.సి.సి.ఎఫ్. కార్యాలయం పర్యవేక్షించాలన్నారు. వీటితోపాటు- ఏనుగుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు. సోమవారం అర్ధరాత్రి తిరుపతి శ్రీవారి మెట్టు- మార్గంలో ఏనుగులు సంచరించిన విషయం తెలిసిందే. పంప్ హౌస్ వద్ద 11 ఏనుగులు సమీపంలోని పంట పొలాలను ధ్వంసం చేశాయి. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఏనుగులు సంచరిస్తున్న ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు. గ్రామస్థులతో వాట్సప్ గ్రూపులు ఏర్పాటు- చేసి ముందస్తు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అటవీ శాఖ సిబ్బంది ఆయా గ్రామాల్లో నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. ఏనుగుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.

## మనం అధికారంలోకి వచ్చాక సినిమా చూపిస్తాం

అమరావతి,జూలై29(సాక్ష్యం): ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రెడ్‌బుక్ తీసుకొొచ్చిన నారా లోకేష్.. తప్పుచేసినవారిని వదిలేది లేదంటూ హెచ్చరిస్తూ వచ్చారు.. ఇక, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఏ కేసులు పెట్టినా.. అది రెడ్‌బుక్ ప్రకారమే జరిగుతోందని.. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది అంటూ ఆరోపణలు గుప్పిస్తున్నారు వైసీపీ నేతలు. అయితే, ఇప్పుడు వైఎస్ జగన్ డిజిటల్ ఉద్యమానికి తెరలేపేందుకు రెడీ అవుతున్నారు.. త్వరలోనే ఓ యాప్ తీసుకు వస్తున్నాం.. అన్యాయం జరిగినా.. తప్పు జరిగినా.. ఆ యాప్‌లో అప్‌లోడ్ చేయండి.. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత వారందరికీ సినిమా చూపించడం ఖాయం అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రకటించారు తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన వైసీపీ పీఏసీ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే పార్టీ తరపున యాప్ విడుదలచేస్తాం.. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా.. వెంటనే ఆ యాప్‌లో నమోదు చేయవచ్చు అన్నారు.. పలానా వ్యక్తి, పలానా అధికారి.. వారి కారణంగా అన్యాయంగా ఇబ్బంది పడ్డానని చెప్పొచ్చు.. ఆధారాలు కూడా ఆ యాప్‌లో పెట్టొ-చ్చు.. ఆ ఆధారాలన్నీ కూడా అప్‌లోడ్ చేయొచ్చు.. ఆ ఫిర్యాదుఆటోమేటిగ్‌గా మన డిజిటల్ సర్వర్‌లోకి వచ్చేస్తోందన్నారు.. అయితే, ఆ ఫిర్యాదులపై మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే కచ్చితంగా పరిశీలన చేస్తాం అని వెల్లడించారు.. అన్యాయానికి గురైన వారంతా ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చు అన్నారు.. ఆధారాలుగా ఉన్న వీడియోలు, పత్రాలను అప్‌లోడ్ చేయొచ్చు.. ఈ ఫిర్యాదులపై పరిశీలన జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయం అని మరోసారి వైఎస్ జగన్ హెచ్చరించారు.

## 31న జగన్ నెల్లూరు పర్యటన

శాంతిభద్రతల దృష్ట్యా పోలీస్ ఆంక్షలు

నెల్లూరు,జూలై29(సాక్ష్యం): వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈనెల 31వ తేదీన గురువారం నెల్లూరులో పర్యటించనున్నారు. ఈ పర్యటనపై పోలీసులు ఆంక్షలు విధించారు. కేవలం పది మందికి మాత్రమే అనుమతి అంటూ ఇప్పటికే పోలీసులు నోటీసులు అందించారు. తాజాగా జగన్ జిల్లా పర్యటనపై నెల్లూరు ఇన్‌ఛార్జి ఎస్పీ దామోదర్ కీలక వ్యాఖ్యలు చేశారు..జన సమీకరణ చెయ్యడం లేదని వైసీపీ నేతలు చెప్పారన్నారు. హెలిపాడ్ వద్ద 10 మందికే అనుమతి ఇచ్చామన్నారు. జైలు వద్ద ముగ్గురికి అనుమతి ఇచ్చినట్లు- తెలిపారు.. జైలు వద్ద పబ్లిక్ కి అనుమతి లేదని.. నిబంధనలు బ్రేక్ చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. జగన్ పర్యటనకు ఫుల్ సెక్యూరిటీ- ఇస్తున్నామన్నారు.. రోడ్ షోలకు అనుమతి లేదని.. లా అండ్ ఆర్డర్ బ్రేక్ చేస్తే చర్యలు తప్పవన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్న ఇంటి వద్దకు 100 మందికి మాత్రమే అనుమతి ఉ ఒదన్నారు. బైక్ ర్యాలీకి అనుమతి లేదని.. ప్లకార్డ్స్, బ్యానర్స్ ప్రదర్శిస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. 30 యాక్ట్ అమలులో ఉందని స్పష్టం చేశారు.. గతంలో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకే ఆంక్షలు విధించినట్లు- తెలిపారు.. లైవ్ డ్రోన్స్ ఏర్పాటు- చేస్తున్నాం.. ప్రతి యాక్టివిటీ- కంట్రోల్ రూమ్ లో రికార్డు చేస్తామని స్పష్టం చేశారు. ప్లస్ సెక్యూరిటీ- ఉంది కాబట్టి అందుకు తగ్గట్టు-గానే బందోబస్త్ ఉంటు- ఒదన్నారు..

# అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం

## రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో ఏపీతో కలిసి పని చేసేందుకు సిద్ధం
## సింగపూర్ మంత్రి కీలక ప్రకటన

అమరావతి,జూలై29(సాక్ష్యం): సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉండగానే ఆ దేశ మానవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేయడమే కాకుండా.. గత ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సింగపూర్ మంత్రి చేసిన ప్రకటన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్దంగా ఉ ఒదని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశంపై ఎక్స్ హ్యాండిల్ లో ట్వీట్ చేసిన ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో ఏపీతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు- వెల్లడించారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం లాంటి రంగాలు పెట్టుబడులకు అనుకూలమని టాన్సీ లెంగ్ పేర్కొన్నారు. భారత్ లో అత్యంత వేగంగా ఎదుగుతున్న రాష్ట్రాల్లో ఒక-టైన ఏపీలో ఫుడ్ ఎంపైర్, ఎవర్ వోల్ట్ లాంటి సింగపూర్ కంపెనీలు ఇప్పటికే ఏపీలో పెట్టు-బడులు, కార్యకలాపాల విస్తరణకు ఆ సంస్థలు ఎదురు చూస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే పోర్టులు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులతో పాటు భాగస్వామ్యాలకు ఉన్న అవకాశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించినట్టు- సింగపూర్ మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. మరోవైపు 2014-2019లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి నాటి ప్రభుత్వంతో కలిసి పని చేశామని మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నిర్మాణ సహకారాన్ని



అందించినట్టు- తన టీ-÷-వట్ లో పేర్కొన్నారు. అమరావతిలో స్టార్టప్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సింగపూర్ కంపెనీలు స్విస్ ఛాలెంజ్ విధానంలో - టె-ండర్ కూడా దక్కించుకున్నాయని గుర్తు చేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ సహకారం ఆగిపోయిందని అన్నారు. సింగపూర్ కన్సార్టియం కూడా అమరావతి ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చేసిందని టాన్ సీ లెంగ్ తన టీ-÷-వట్ లో పేర్కొన్నారు. మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమై ఏపీ అభివృద్ధిపై చర్చించినట్టు- ఆయన వెల్లడించారు. సీడ్ క్యాపిటల్ విషయంలో సింగపూర్ కన్సార్టియం పని చేయకున్నా.. ఏపీలో పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో సాంకేతిక సహకారం అందించటంతో పాటు- ప్రపంచబ్యాంకు లాంటి భాగస్వాములతో కలిసి ఏపీ అభివృద్ధి ప్రణాళికల్లో కలిసి పని చేస్తామని టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలని కోరుకుంటు-న్నట్టు- సింగపూర్ మంత్రి టీ-÷-వట్ లో పేర్కొన్నారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఏపీ ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి, ఆ దేశ మంత్రి టాన్ సీ లెంగ్ కు ఎక్స్ వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. వివిధ రంగాల్లో ఏపీ-సింగపూర్ కలిసి పని చేయడానికి టాన్ సీ లెంగ్ తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సీఎం పేర్కొన్నారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పాదక రంగం, రెన్యూవబుల్ ఎనర్జీ, పోర్టులు, డిజిటల్, ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పని చేసేందుకు ఈ చర్చలు దోహద పడతాయన్నారు. 90వ దశకం నుంచి సింగపూర్ ప్రభుత్వంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం చాలా విలువై నదని సీఎం తన టీ-÷-వట్ లో పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో.. ఆధునిక మౌలిక వసతుల కల్పనలో సింగపూర్ ప్రభుత్వం నుంచి సహకారం ఆశిస్తున్నామని స్పష్టం చేశారు. కొన్ని పరిణామాల వల్ల సింగపూర్ భాగస్వామ్యంతో కలిసి చేస్తున్న ప్రయాణంలో ఇబ్బందులు ఎదురయ్యాయని సీఎం అన్నారు. ఏపీలో అద్భుతమైన ప్రజా తీర్పుతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సంకల్పం తీసుకున్నామన్నారు. స్వర్ణాంధ్ర-2047 సాధన దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం వివరించారు. వివిధ రంగాల్లో సింగపూర్ దేశ విధానాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు. పట్టణ, గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వేసుకున్న ప్రణాళికలకు సింగపూర్ తోడైతే ప్రజల ఆశలను నెరవేర్చగలమని సీఎం తన టీ-÷-వట్ లో ఆకాంక్షించారు. పరస్పరం గౌరవించుకుంటూ వివిధ రంగాల్లో అభివృద్ధికి సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పని చేద్దామని సీఎం పేర్కొన్నారు.

# ఏపిలో ఇక రేషన్ మరింత స్మార్ట్

**క్యూఆర్ కోడ్‌తో చిన్నిసైజులో కార్డులు**
**ఆగస్టు 25 నుంచి 31 వరకు స్మార్ట్ కార్డులు పంపిణీ**
**రేషన్ పంపిణిలో ఇక మరింత పారదర్శకత**
**మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**

అమరావతి,జూలై29(సాక్ష్యం): రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 25 నుంచి 31 వరకు స్మార్ట్ రేషన్‌కార్డులు పంపిణీ చేయనున్నట్లు- ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. అక్రమాలకు ఆస్కారం లేకుండా క్యూఆర్ కోడ్‌తో ఈ కార్డులను రూపొందించినట్లు- తెలిపారు. మంగళవారం మీడియాతో మంత్రి మాట్లాడారు. కొత్తగా 9లక్షల మందికిపైగా రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నాం. రాష్ట్రంలోని 29,796 రేషన్ షాపుల్లో ప్రతినెలా 1 నుంచి 15 వరకు ఉ దయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 వరకు రేషన్ సరఫరా చేస్తున్నాం. ఐదేళ్లలోపు, 80 ఏళ్లు దాటిన వారికి ఈకేవైసీ అక్కర్లేదని మంత్రి నాదెండ్ల తెలిపారు. జాతీయ ఆహర భద్రతా చట్టం ప్రకారం కేంద్రప్రభుత్వ సాయంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రేషన్ కార్డులని పంపిణీ చేస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 60శాతం, ఏపీ ప్రభుత్వం 40శాతం కార్డులను భరిస్తున్నాయని వెల్లడించారు. 4.72 శాతం రేషన్ కార్డు దరఖాస్తులు తిరస్కరించామని చెప్పుకొచ్చారు. ఏపీ వ్యాప్తంగా రేషన్ కార్డుల సంఖ్య కోటి 40 లక్షల 96వేల 86 మందికి కార్డులు ఉన్నాయని



వివరించారు. పాత విధానాన్ని మార్చి స్మార్ట్ రేషన్ కార్డులు ఇచ్చేందుకు డిజిటలైజ్ చేశామని వెల్లడించారు. ఈ కార్డులపై ఎక్కడ కూడా నాయకుల ఫొటోలు ఉండకూడదని డిజైన్ చేశామని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫొటోలు మాత్రమే రేషన్ కార్డులో ఉంటాయని.. వీటిని డెబిట్, క్రెడిట్ కార్డు సైజుల్లో ఇవ్వబోతున్నామని ప్రకటించారు. కుటుంబ సభ్యుల వివరాలు, కార్డునెంబర్ బాగా కనిపించేలా రూపొందించామని వెల్లడించారు. క్యూఆర్ కోడ్ ద్వారా ట్రాన్సెక్షన్ జరిగిన వెంటనే సెంట్రల్ ఆఫీసులో తెలుస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ కార్డులు అన్ని ఉ చితంగా అందిస్తామని ప్రకటించారు. ఆగష్టు 25వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ ఈ కార్డులు అందిస్తామని ప్రకటించారు. జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఇస్తారని, రాష్ట్రస్థాయిలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఈ కార్డులు పంపిణీ చేస్తారని వెల్లడించారు. 94శాతం మందికి ఈ కేవైసీ చేశామని తెలిపారు. 65 సంవత్సరాల దాటిన వృద్ధులకు ప్రతి నెల 26వ తేదీ నుంచి 30వ తేదీ మధ్య సరుకులు హోం డెలివరీ చేస్తామని వెల్లడించారు. ఒక్క అల్లూరి సీతారామరాజు జిల్లాలో మినహా అన్నిచోట్ల పంపిణీ బాగానే జరుగుతోందని చెప్పుకొచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న ఇబ్బందులను స్వయంగా తామే వెళ్లి పరిష్కరిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దీపం పథకంలో ఎలాంటి లోపం లేకుండా మూడు ఆయిల్ కంపెనీలతో ప్రతి వారం సమీక్షలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. రెండో విడతలో దీపం పథకంలో ఈరోజు వరకూ 93లక్షల 86వేల మందికి దీపం పథకం డెలివరీలు పంపిణీ చేశామని తెలిపారు. దీపం-2 పథకాన్ని లబ్ధిదారులు ఈ నెల 31వ తేదీ లోపు వినియోగించుకోవాలని సూచించారు.

ఇకపై డైరెక్ట్‌గా వినియోగదారుల ఖాతాలో డబ్బులు జమ చేయడానికి 4281 మంది లబ్ధిదారులకు పంజాబ్ నేషనల్ బ్యాంకు ద్వారా డిజిటల్ వ్యాలెట్ ఇస్తామని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ దీపం పథకాన్ని 30శాతం మంది ఉపయోగించుకున్నారని గుర్తుచేశారు.

2580 మంది లబ్ధిదారులు ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

దీపం పథకంలో 86వేల మంది లబ్ధిదారుల అకౌంట్లు- సక్రమంగా లేకపోవడంతో వారికి డబ్బులు పడలేదని.. వారి వివరాలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకూ 4516 ట్రాన్సెక్షన్‌లు మాత్రమే ఫెయిల్ అయ్యాయని తెలిపారు. వేర్వేరు బ్యాంకు అకౌంట్లు-, ఫోన్ నెంబర్‌లు వేరే ఉండటంతో డబ్బులు పడలేదని చెప్పుకొచ్చారు. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ కింద గ్యాస్ ఏజెన్సీకి మాత్రమే ఆ కూపన్ చెల్లుతుందని... దీంతో వ్యాలెట్‌లోని పైసలు వేరే అవసరాలకు వాడటానికి వీలుండదని స్పష్టం చేశారు. 86 వేల మంది లబ్ధిదారులని గుర్తించడం చాలా కష్టం అయిందని... అయితే అర్హత ఉన్నవారికి నూటికి నూరుశాతం అందజేస్తామని హామీ ఇచ్చారు. చివరి నిమిషంలో గ్యాస్ బుకింగ్ చేసుకోవడం వల్ల కూడా డబ్బులు పడే అవకాశం లేదని... కాబట్టి ముందే బుక్ చేసుకోవాలని సూచించారు. ఏపీలో అన్ని సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డు ఓ అర్హతగా ఉందని తెలిపారు. ప్రస్తుతం డెత్ కేసుల వరకే ఇప్పుడు తొలగిస్తున్నామని.. ఇప్పటి వరకూ ఏపీలో 3 లక్షల 56 మంది వరకూ డెత్ కేసులుగా గుర్తించి వాటిని తొలగించామని వివరించారు. వలంటరీగా కార్డులు సరెండర్ చేయమని అడగటంతో 12 నుంచి 13 వందల మంది ముందుకు వచ్చారని పేర్కొన్నారు. అసెంబ్లీ పిటిషన్‌ల కమిటీ- ఇచ్చిన సిఫార్సులని కమిషనర్ తన దృష్టికి తీసుకువచ్చారని... ఈ విషయంపైనా ఆలోచిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పుకొచ్చారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కాబట్టే హరిహర వీరమల్లు సినిమాను తాము ప్రమోట్ చేస్తామని.. అది తమ బాధ్యత అని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. తమ సినిమాలను తాము ప్రమోట్ చేయకుండా.. వారి సినిమాలను ప్రమోట్ చేస్తామా అని ప్రశ్నించారు. సినిమాకు ప్రమోషన్ చేస్తే తప్పేంటని నిలదీశారు. తమ సినిమాని తాము ప్రమోషన్ చేసుకుంటామని స్పష్టం చేశారు. సినిమా ప్రమోషన్‌కి మంత్రుల స్థాయి అనేది అనవసరమని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# రాష్ట్రంలో అధ్వాన్న పరిస్థితులు

**పాలనకు పాతరేసిన కూటమి నేతలు**
**భయానక వాతావరణంతో అరెస్టులు**
**ముఖ్య నేతలను ఏదో కేసు పెట్టి అరెస్ట చేస్తున్నారు**
**కలెక్షన్ ఏజెంట్లుగా మారిన పోలీసులు**
**రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో అరాచకం**
**వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుల భేటీలో జగన్ విమర్శలు**

అమరావతి,జూలై29(సాక్ష్యం): రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని.. సీనియర్ నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారంటూ కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఇదే సంప్రదాయం కొనసాగితే... టీడీపీలో అందరూ జైలుకెళ్లాల్సిం దేనని ఆయన హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యులతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. మిథున్‌రెడ్డి అరెస్ట్ బాధాకరమన్నారు. మిథున్‌ను, గౌతం రెడ్డిని రాజకీయాల్లో నా ద్వారా వచ్చారు. నన్ను చూసి ప్రేరణ పొంది రాజకీయాల్లోకి వచ్చారు. వారి తండ్రులతో కన్నా, వీరితోనే నాకు ఎక్కువ సాన్నిహిత్యం. నన్ను చూసి వాళ్లు రాజకీయాల్లోకి వచ్చారు. రాష్ట్రంలోని అంశాలకు మిథున్‌కు ఏం సంబంధం?. మిథున్ తండ్రి పెద్దిరెడ్డిగారు ఆ శాఖను కూడా చూడలేదు. కేవలం వేధించాలన్న ఉద్దేశంతో తప్పుడు కేసులు పెట్టారు. చంద్రగిరి చంద్రబాబు సొంత నియోజకవర్గం. గతంలో చంద్రబాబు మంత్రిగా పనిచేసి చంద్రగిరిలో ఓడిపోయారు. తర్వాత ఎన్టీఆర్ కాళ్లు పట్టుకుని మళ్లీ టీడీపీలో చేరాడు. తర్వాత చంద్రగిరి నుంచి కుప్పం పారిపోయాడు. కుప్పం బీసీల నియోజకవర్గం కాబట్టి అక్కడికి వెళ్లిపోయాడు. చంద్రబాబు కంట్లో భాస్కర్‌రెడ్డి నలుసులా మారాడు. భాస్కర్ కొడుకును కూడా జైలులో పెట్టాలని కుట్రపన్నాడు. భాస్కర్ కొడుకు లండన్‌లో చదువుకుని వచ్చాడు. అలాంటి వారిమీద కూడా కేసులు పెట్టి అరెస్టు చేయాలని చూస్తున్నారు. నందిగం సురేష్, ఒక సాధారణ స్థాయి నుంచి ఎంపీగా ఎదిగాడు. గట్టిగా తన స్వరాన్ని వినిపిస్తున్నాడని 191 రోజులు జైల్లో పెట్టారు. కేసు మీద కేసు పెట్టి వేధిస్తున్నారు. కాకాణి గోవర్ధన్ మీద కూడా కేసులు మీద కేసులు పెట్టారు. .టోల్‌గేట్ల వద్ద ఫీజుల వద్దకూడా వసూలు చేశారని తప్పుడు కేసు. లేని అక్రమాలు చూపించి.. తప్పుడు కేసులు పెడుతున్నారు. ఇప్పుడు మళ్లీ మరో మాజీ మంత్రి అనిల్ కుమార్ మీద తప్పుడు కేసులు పెడుతున్నారు. దీని కోసం తప్పుడు వాంగ్మూలం చెప్పించే ప్రయత్నంచేశారు. మెజిస్ట్రేట్ వద్ద తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని శ్రీకాంత్‌రెడ్డి అనే వ్యక్తి చెప్పాడు. పార్టీలో ఇలా ముఖ్యమైన, క్రియాశీలకంగా ఉన్నవారిపై కేసులు పెడుతున్నారు. ప్రజల తరఫున గొంతు వినిపించనీయకూడదన్నది చంద్రబాబు ఉద్దేశం. చంద్రబాబు పాలన ఘోరంగా ఉంది. అసలు పరిపాలనే కనిపించడంలేదన్నారు. .సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ సహా ఏ హామీలు నిలబెట్టుకోలేదు. ఘోరంగా వైఫల్యం చెందాడు



కాబట్టే... ఈ తప్పుడు కేసులు. మాజీ మంత్రి రోజా మీద తీవ్రంగా దుర్భాషలాడారు. మన పార్టీలో ఉన్న మహిళలకు ఆత్మగౌరవం ఉ ఒడదా?. బీసీ మహిళ, కృష్ణాజడ్పీ ఛైర్మన్ హారిక మీద నేరుగా దాడులు చేశారు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిమీద హత్యాయత్నమే లక్ష్యంగా దాడులు చేశారు. ఆ రోజు ప్రసన్న ఇంట్లో ఉండి ఉంటే.. ఆయన పరిస్థితి ఏంటి?. రాడ్లతో, కర్రలతో దాడులు చేశారు. తాడిపత్రి నియోజకవర్గ హెడ్ క్వార్టర్‌కు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి వెళ్లలేకపోతున్నాడు. .ఏకంగా సీఐ గన్ చూపించి మనుషులను భయపెట్టే ప్రయత్నంచేస్తున్నాడు. కొంతమంది డీఐజీలు, పోలీసు అధికారులు అవినీతిలో భాగస్వామ్యం అయ్యారు. ఈ కొంతమంది పోలీసులు కలెక్షన్ ఏజెంట్లుగా మారారు. అధికారపార్టీ ఎమ్మెల్యేలకు కలెక్షన్లు పంచుతున్నారు. ముఖ్య నేతకు, ముఖ్య నేత కొడుక్కి.. కలెక్షన్లు పంచుతున్నారు. వ్యవస్థీకృతంగా అవినీతి జరుగుతోంది. బెల్టుషాపులకు వేలం పాటలు వేస్తున్నారు. ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, క్వార్ట్జ్, సిలికా, లెటరైట్ మాఫియాలు జరగుతున్నాయి. కొంతమంది పోలీసు అధికారుల సహాయంతో అవినీతిపై పంచాయతీలు చేయిస్తున్నారు. మనం ఎప్పుడూ చూడని విధంగా అవినీతి జరుగుతోందని జగన్ అన్నారు. రేషన్ బియ్యం మాఫియా కొనసాగుతోంది. పేకాట క్లబ్బులు నడుస్తున్నాయి. కొంతమంది డీఐజీలు కలెక్షన్ ఏజెంట్లు-గా పనిచేస్తున్నారు. రాష్ట్ర చరిత్రలో ఇంత అధ్వాన్నమైన పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. మహిళలకు నెలకు రూ.1500 ఇస్తానని, ఇప్పుడు రాష్ట్రాన్ని అమ్మాలి అంటున్నారు, ఇంతకన్నా పచ్చిమోసం ఉ ఒటుందా?. ఫీజురియింబర్స్ మెంట్ ఇవ్వకపోవడం వల్ల పిల్లల చదువులు మానేస్తున్న పరిస్థితులు వచ్చాయి. రూ.4200 కోట్లు- ఫీజు రియింబర్స్ మెంట్ బకాయలు ఉన్నాయి, ఆరు క్వార్టర్లనుంచి పెండింగ్. వసతీ దీవెన కింద రూ.2200 కోట్లు- బకాయిలు ఉన్నాయి. ఆరోగ్యశ్రీ బిల్స్ నెలకు రూ.300 కోట్ల చొప్పున, రూ.4200 కోట్లు- పెండింగ్. ఆరోగ్య ఆసరా కింద ఒక్క పైసా ఇవ్వడంలేదు. నెట్ వర్క్ ఆస్పత్రులు చేతులు ఎత్తివేశాయి. ఏ రైతుకూ, ఏ పంటకూ గిట్టు-బాటు- ధర లేదు. రైతులను పరామర్శించడానికి వెళ్తే కేసులు పెడుతున్నారు. ఉచిత పంటల బీమా తీసేశారు. ఆర్బీకేలు, ఇ-క్రాప్ నిర్వీర్యం. నాడు-నేడు పనులు ఆగిపోయాయి. స్కూళ్లు మూసేస్తున్నారు. రాష్ట్రంలో అసలు పాలన ఎక్కడుంది?. రెండేళ్లపాటు- కోవిడ్ ఉన్నా.. మనం ప్రజలకు మెరుగైన సంక్షేమం అందించాం అని వివరించారు. ఐదేళ్లలో మనం చేసిన అన్నిరకాల అప్పులు రూ.3.32 లక్షల కోట్లు- చేశాం. ఈ 14 నెలల్లో చంద్రబాబు అందులో 52 శాతం వెళ్లాడు. కేవలం దోచుకున్న డబ్బులు దాచుకోవడానికి మాత్రమే సింగపూర్ పర్యటన. పోర్టులు, హార్బర్లు కట్టాం, స్కూళ్లు బాగుచేశాం, ఆర్బీకేలువ కట్టాం, సచివాలయాలు కట్టాలం, విలేజ్ క్లినిక్స్ కట్టాం, మెడికల్ కాలేజీలు కట్టాం. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడంలేదు, అంతా దోచుకుంటున్నారు. దేశం ఆదాయం సగటున 12 శాతం పెరిగితే, రాష్ట్రం ఆదాయాలు 3శాతంకూడా పెరగడంలేదు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాలు ఆయన జేబులోకి పోతున్నాయన్నారు. చంద్రబాబు ఏదైతో విత్తారో అదే చెట్టవుతోంది. రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో.. కార్యక్రమం కింద బాబు ష్యూరిటీ-, మోసం గ్యారంటీ-.. కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయి. మండలాల్లో కూడా దాదాపుగా పూర్తికావొచ్చింది. 90 నియోజకవర్గాల్లో గ్రామస్థాయిలోకూడా ప్రారంభమై ముమ్మరంగా సాగుతోంది. వచ్చే నెలలో రచ్చబండ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ- కార్యక్రమం ఉధృతంగా చేయాలి. క్యూ ఆర్ కోడ్ ద్వారా చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలు, ప్రతి కుటుంబానికీ ఎంత బాకీ పడ్డాడో చెప్పాలిఅన్నారు.పార్టీ పరంగా ఉన్న వ్యవస్థలను ఉపయోగించుకోవాలి. చిన్న చిన్న విభేదాలను రూపుమాపి అందర్నీ ఒక్కతాటిపైకి తీసుకు రావాలి. పార్టీని బలోపేతం చేసుకోవడానికి ఇదో మంచి అవకాశం. పార్టీకోసం కష్టపడేవారు ఎవరన్నది ఇప్పుడే బయటకు వస్తుంది. పార్టీలో మంచి గుర్తింపు పొందడానికి ఇదొక అవకాశం అన్నారు. ఇకపోతే వైఎస్ జగన్ భద్రతపై పీఏసీ సమావేశంలో ఆందోళన వ్యక్తమమైంది. జరుగుతున్న పరిణామాలు చూస్తే చాలా ఆందోళనకరంగా ఉందని పీఏసీ సభ్యులు తెలిపారు. 'మీరు భద్రంగా ఉంటేనే మేం, ప్రజలు బాగుంటాం. ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే వైయస్.జగన్ భద్రతపై సమస్యలు సృష్టిస్తోంది. ఏ పర్యటన చూసినా భద్రతా లోపాలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. భద్రత విషయంలో ఉపేక్షించడం కరెక్టు కాదు. మీ భద్రత విషయంలో కొత్త కొత్త వార్తు వింటు-న్నాం. మా అందరికీ చాలా ఆందోళన కరంగా ఉంది.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి



**చౌటుప్పల్ జులై 29 (సాక్ష్యం)** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం భక్తులు ఘనంగా నాగుల పంచమి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాగదేవత విగ్రహాల దాత దండ హిమబిందు అరుణ్ కుమార్ కుటుంబ సమేతంగా పాల్గొని పసుపు, కుంకుమ చల్లి కొబ్బరికాయలు కొట్టి నాగదేవత కు పూజలు చేశారు. అదేవిధంగా మహిళలు కుటుంబ సమేతంగా పాల్గొని నాగదేవతకు పూజలు నిర్వహించి, నాగమ్మ తల్లి ఇంటిల్లి పాది ని చల్లగా చూడు తల్లి అంటూ వేడుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి మాట్లాడుతూ ఈ సంవత్సరం రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండేలా ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉ ండేలా, దీవించు తల్లి అంటూ నాగమ్మను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, దేవస్థానం అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ, కిషోర్ శర్మ, అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

## 18 వ వార్డులో భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి





**చౌటుప్పల్ జులై 29( సాక్ష్యం)** చౌటుప్పల్ పట్టణంలోని 18 వ వార్డులో మంగళవారం నాగుల పంచమి వేడుకలను మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పైలాన్ పార్కులో నాగుల పంచమి సందర్భంగా, వార్డ్ మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నాగుల పంచమి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది,పాముల పుట్టలో పాలు పోసిన భక్తులు నాగులమ్మ తల్లికి పంచదార, పళ్ళు నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కామిశెట్టి శైలజ భాస్కర్ మాట్లాడుతూ.. ప్రజలను చల్లంగా చూడు తల్లి అని నాగులమ్మను వేడుకున్నానని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో, కావ్య, వాణి,శ్రీజ,భవాని, సబిత, అనూష, నిరూప, కాసోజు సుజాత, కాసోజు నవీన్ కుమార్, ఆంజనేయ చారి, పందుల ముత్యాలు, కాసోజు సాయి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పివిరావు మాల మహానాడు గొండ్రియాల గ్రామశాఖ అధ్యక్షుడుగా వెంకట్రామయ్య



**కోదాడ జులై 29( సాక్ష్యం )** పివిరావు మాలమహానాడు అనంతగిరి మండలం గుండ్రియాల గ్రామశాఖ అధ్యక్షుడిగా కంకణాల వెంకటరామయ్య ను రాష్ట్ర అధ్యక్షులు సాలే రామారావు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు నియోజకవర్గ అధ్యక్షులు గాదరి డానియల్ మంగళవారం తెలిపారు. పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన నియోజవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు గ్రామ శాఖ, మండల అధ్యక్షులు ఎన్నిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన పివి రావు మాల మహానాడు సంఘాలను పటిష్టం చేయాలని తెలిపారు. సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె రామకృష్ణ, చేపూరి కళ్యాణ్, పల్లె సైదులు, రాములు, చేపూరి గోపి, పాల్గొన్నారు.

## జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు గురుకుల విద్యార్థులు

**- ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం**




**నార్కట్ పల్లి జులై 29బీ(సాక్ష్యం)** నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు గ్రామము నకిరేకల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న చింతమల్ల నిపుణ ఇటీవల కాలంలో జరిగిన సబ్ జూనియర్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ 2025లో 60 నుండి 70 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించి వచ్చేనెల 7 నుంచి 13 వరకు ఉత్తరప్రదేశ్ గ్రేటర్ నోయిడాలో జరిగే జాతి స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించినాడు అదే పాఠశాలకు చెందిన మరో ఇద్దరు విద్యార్థులు బి గౌతమ్ జికర చక్రసేన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులను ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ శాలువాతో సత్కరించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ పేద కుటుంబాన్నించి వచ్చిన విద్యార్థులు ఈ స్థాయికి చేరడం గర్వకారణం సరైన మార్గ నిర్దేశం శిక్షణ ఉంటే గ్రామీణ యువత ఎంత దూరమైనా వెళ్ళగలరని విద్యార్థులు నిరూపించారు రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలోనూ విద్యార్థులు తమ సత్తా చాటి గౌరవాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ధరావత్ బాలోజీ,షేక్ పేట అకాడమీ సిహెచ్ శ్రీకాంత్, వెంకటేశ్వర్లు,పిటి కె మహేష్,వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస్,జూనియర్ వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్,పాఠశాల ఉపాధ్యాయులు సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు**



**కోదాడ జులై 29 (సాక్ష్యం)** రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఆర్ఎస్వి ఫంక్షన్ హాల్లో నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. రేషన్ కార్డులు ద్వారా ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోమాటి వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్కు ఘన సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ మల్లెల రాణి, పిఎసిఎస్ చైర్మన్ లు కొత్త రఘుపతి, నలజాల శ్రీనివాసరావు, మందలపు శేషు, పాలకిసురేష్, ముస్తఫా రెవెన్యూ సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





# బీసీ రిజర్వేషన్ పై బీజేపీ వైఖరి స్పష్టం చేయాలి

**- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య**




**చౌటుప్పల్ జులై 29 (సాక్ష్యం )** బీసీ రిజర్వేషన్ పై బిజెపి వైఖరి స్పష్టం చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగారెడ్డిగూడెంలోని ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృత స్థాయి సమావేశం సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గోశిక స్వామి జెండా ఆవిష్కరణ చేసి సమావేశాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య పార్టీ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలలో 42% బిసి రిజర్వేషన్ అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పై స్పష్టత ఇవ్వకుండా నాన్చుడు ధోరణి తో తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తుంది అన్నారు. తక్షణమే బీసీ రిజర్వేషన్ పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ పై రాష్ట్రంలోని అఖిలపక్షాల పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి బిసి రిజర్వేషన్ సాధనకై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. సిగాచి పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదం లో నేటికీ 50 మంది మరణించినప్పటికీ కుటుంబాలకు అందవలసిన ఆర్థిక సహాయం నేటికీ అందలేదని అన్నారు. తక్షణమే ప్రభుత్వం బాధ్యత వహించి వారి వారి కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ సమావేశానికి సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టు పల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరు మల్లేశం, జనీ గల పెంటయ్య, బూర్గు కృష్ణారెడ్డి, దాసరి పాండు, గుంటోజు శ్రీనివాస చారి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, రా గిరి కిష్టయ్య, అవ్వారీ రామేశ్వరి, ఆదిమూలం నందీశ్వర్, భోయ యాదయ్య, పల్లె మధు, బత్తుల దాసు, తిగుల్ల శ్రీను, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సన్న బియ్యం ఇవ్వడం దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం: మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి

- నకిరేకల్ అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా
- జిల్లాలో 62,700 రేషన్ కార్డులు మంజూరు చేశారు: మంత్రి అడ్లూరు లక్ష్మణ్
- బ్రాహ్మణ వెల్లంల నీళ్లతో రైతుల కలలో సంతోషం:ఎమ్మెల్యే వేముల









**నకిరేకల్ జూలై 29బీ(సాక్ష్యం)** ప్రజలకు సన్నబియ్యం ఇవ్వడం దేశంలోనే చారిత్రాత్మక మార్పు అని రాష్ట్ర పౌరసరఫరాలు,నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉ త్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం అయన నల్గొండ జిల్లా,నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని కట్టంగూరు మండల కేంద్రంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధ్యక్షతన నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ శాఖల మంత్రి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ సన్న బియ్యం పై 10 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నామని,దేశంలో ఏ రాష్ట్రంలో సన్నబియ్యం ఇవ్వడం లేదని, రైతులు సన్న వడ్లు పండించేలా ప్రోత్సహించి వారి నుండి వడ్లు సేకరించి మిల్లుల ద్వారా సన్నబియాన్ని చేయించి 57 రూపాయలకు కిలో సన్నబియ్యాన్ని కొనుగోలు చేసి ప్రజలకు ఉచితంగా ఇస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.తమ ప్రభుత్వం ఏర్పాటైన సమయంలో రాష్ట్రంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 97 లక్షలకు పెరిగిందని, రెండు కోట్ల 80 లక్షల మంది లబ్ధిదారుల నుండి మూడు కోట్ల 15 లక్షలకు లబ్ధిదారులు పెరిగారని తెలిపారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుందని,నకిరేకల్ నియోజకవర్గం లోని 72,284 కార్డులు ఉండేవని కొత్తగా 8231 కార్డులు ఇచ్చామని తెలిపారు.నకిరేకల్ నియోజకవర్గంలోని అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ తో పాటు, నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. జిల్లాలో ఇరిగేషన్ పనులు అత్యంత వేగవంతంగా చేయిస్తామని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. రేషన్ షాపు డీలర్లకు ఇచ్చే కమిషన్ విషయం పై ఫైలు సమర్పించాలని వేదికపై ఉన్న ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ జోహార్ ని ఆదేశించారు.జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రేషన్ కార్డులు రావడం వల్ల అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందుతాయని అన్నారు. నల్గొండ జిల్లాలో 62,700 మందికి కొత్త కార్డులు ఇవ్వడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యంతో పాటు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, 60 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని రేషన్ కార్డులు రానివారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.నకిరేకల్ నియోజకవర్గంలో అయిటిపాముల ఎత్తిపోతల పథకం కింద పెండింగ్లో ఉన్న భూసేకరణ బిల్లులను మంజూరు చేయాలని, అలాగే బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద ఉన్న భూసేకరణ నిధులు విడుదల చేయాలని కోరారు. ఇందుకు మంత్రి స్పందిస్తూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో నీటిపారుదల భూసేకరణకు సంబంధించి ఎంత త్వరగా భూసేకరణ చేస్తే అంత త్వరగా నిధులు విడుదల చేస్తామని చెప్పారు. రెవెన్యూ, అటవీ భూములకు సంబంధించి భూ సేకరణ విషయంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు పూర్తి వివరాలతో హైదరాబాదులో ఏర్పాటు చేసే సమీక్షకు రావాలని ఆదేశించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టుల్లో నీరు వచ్చిందని, ప్రత్యేకించి బ్రాహ్మణ వెల్లెముల ద్వారా సాగునీరు రావడం పట్ల రైతుల కళ్ళల్లో సంతోషం కనబడుతున్నదని, అయిటిపాముల పనులు శర వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.అనంతరం ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్. చౌహన్ మాట్లాడారు.ఈ సందర్భంగా మంత్రులు లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, నాయకులు పున్నా కైలాష్ నేత పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ సర్కిల్ జులై 29 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ సర్కిల్ లోని అల్వాల్ మండల రెవిన్యూ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని చెక్కులను పంపిణీ చేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. అల్వాల్ మండల పరిధిలోని కల్యాణ లక్ష్మి , షాది ముబారక్ లబ్ధిదారులకు 64 చెక్కులను కార్పొరేటర్లు, ఎమ్మార్వో తో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో రాములు, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత అనిల్ కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ లో జగదీష్ గౌడ్, మురుగేష్, బి ఆర్ ఎస్ నాయకులు జీకే హనుమంతరావు, అనిల్ కిషోర్ గౌడ్,మేకల రాము యాదవ్, జేపీసీ వెంకన్న తోట నరేందర్ రెడ్డి , సురేందర్ రెడ్డి, డోలి రమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, చిన్న యాదవ్, మధు సూదన్ రెడ్డి ,శివ గౌడ్, శరణ్ గిరి, సురేష్, హేమంత్ పటేల్, రమేష్,అరుణ్ రావు, ప్రశాంత్ రెడ్డి, పవన్ రేవంత్ రెడ్డి, అరవింద్, సురేష్, జావేద్ , సాయి గౌడ్ , సుమన్ గౌడ్, శోభ, సులోచన , కార్యకర్తలు మహిళలు, యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రీన్ గ్రో పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



**చిట్యాల జూలై 29బీ(సాక్ష్యం)** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రో పాఠశాలలో తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పోతరాజులు, దుర్గామాత, ఎల్లమ్మ రూపంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా రంగు రంగుల దుస్తులు ధరించి బోనాలు ఎత్తి అలరించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో మాత్రమే జరుపుకునే బోనాల పండుగ ప్రకృతిని దేవతలుగా మలుచుకొని పూజిస్తామని.బోనం అంటే భోజనం అని ఇందులో రోగ నిరోధ శక్తిని పెంచే పాలు, పెరుగు, బెల్లం, పసుపు, ఉపయోగించి బోనం తయారుచేసి గ్రామదేవతలకు నైవేద్యంగా సమర్పిస్తామని విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోలా గోవర్ధన్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించి దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే



**బోయిన్పల్లి జూలై 29 (సాక్ష్యం న్యూస్)** బోయిన్ పల్లి లోని ఎన్ ఐ ఈ పి ఐ డి (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చ్యుల్ డిసేబిలిటీస్)లో ఇస్మాయిలీ కమ్యూనిటీ ఆధ్వర్యంలోని అగాఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉ ప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని అగా ఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డు నిపిడ్ (ఎన్ఐఈపిఐడి) తో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఈ స్వచ్ఛంద సంస్థ చేపట్టడం అభినందనీయమని, దివ్యాంగులు విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న ఈ సంస్థలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉ ందని, తాను కూడా సొంతంగా, ప్రభుత్వం ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించి దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించి దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే



**బోయిన్‌పల్లి జూలై 29 (సాక్ష్యం న్యూస్)** బోయిన్ పల్లి లోని ఎన్ ఐ ఈ పి ఐ డి (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చ్వల్ డిసేబిలిటీస్)లో ఇస్మాయిలీ కమ్యూనిటీ ఆధ్వర్యంలోని అగాఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని అగా ఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డు నిపిడ్ (ఎన్ఐఈపిఐడి) తో కలిసి చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఈ స్వచ్ఛంద సంస్థ చేపట్టడం అభినందనీయమని, దివ్యాంగులు విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న ఈ సంస్థలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందని, తాను కూడా సొంతంగా, ప్రభుత్వం ద్వారా అవసరమైన సహాయ సహకారాలు అందించి దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## గుగులోతు రవి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జులై 29 (సాక్ష్యం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో మూల మర్రి తండ గ్రామపంచాయతీ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం లో మొత్తం 60మంది పరీక్షలు చేసి మందులు ఇవ్వడం జరిగింది. డాక్టర్ రవి మాట్లాడుతూ వర్ష కాలంలో దోమల ద్వారా వ్యాపించే, వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య, మెదడు వాపు, బోధకాలు రాకుండా తీసుకోవలసిన జాగ్రతలు వివరించారు. ఈ కార్యక్రమం లో తానంచెర్ల పల్లె దవాఖాన మిడ్ లెవెల్ హెల్త్ ప్రోవిడర్ రఘానీ, హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ,లక్ష్మి కుమారి,హెల్త్ అసిస్టెంట్ వీరయ్య ఏ ఎన్ ఎం ఎస్ రోజమణి, ఆశాలు విజయ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## యువత ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ)లో చేరాలి

– నమోదుకు ఈనెల 31 చివరి గడుపు – అదనపు కలెక్టర్ దేవ సహాయం





**నాగర్ కర్నూల్ : జులై 29 (సాక్ష్యం న్యూస్)** ప్రపంచ స్థాయి నైపుణ్యంతో రాణించేలా యువత ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐ టి ఐ) లో చేరాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవవాసహాయం అన్నారు. జిల్లాలోని కల్వకుర్తి, మన్ననూర్ లో ఉన్న ఐటీఐ,(ఏ.టీ.సీ) అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాల్లో ప్రవేశాల కోసం కలెక్టరేట్లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూరు, కల్వకుర్తి పట్టణంలోని ఐటీఐలలో 2025–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఐటీఐలు టెక్నాలజీ హబ్లుగా మారిపోయాయని, అత్యాధునిక మౌలిక వసతులు,ప్రపంచ స్థాయి ల్యాబ్లు,టాటా టెక్నాలజీస్ సహకారం,ప్రముఖ ఇండస్ట్రీల భాగస్వామ్యంతో నైపుణ్యంతో కూడిన శిక్షణనందించి,యువత భవిష్యత్తును తీర్చిదిద్దే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లకు మంచి నైపుణ్య శిక్షణకు యువత నమోదు కావాలని,జిల్లా లోని కల్వకుర్తి లో 172 సీట్లు, మన్ననూర్ లో 172 సీట్ల ఏటీసీ కోర్సులకు దరఖాస్తులు ఆన్ లైన్ లో కొనసాగుతున్నాయని,ఐటిఐ కోర్సులకు కల్వకుర్తి ఐటిఐలో 80 సీట్లు,మన్ననూరు ఐటీఐ లో 112 సీట్లు ఖాళీలుగా ఉన్నాయని జిల్లాలోని యువతీ, యువకులు తమ నైపుణ్యాలను,నాణ్యతలను పెంపొందించుకునేందుకు ఇదొక సదవకాశమని, 10వ,తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులని అన్నారు.

**ఏటీసీలు,ఐటీఐల్లో కోర్సులు:**

తొలిదశలో 6 కోర్సులునిర్వహిస్తున్నారని వీటిలో ఇంజినీరింగ్,డిజైన్ టెక్నీషియన్ ఏడాది కోర్సు కు 20 సీట్లు,మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమిషన్ కోర్సుకు 40,ఇండస్ట్రీయల్ రోబోటిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ 40,వర్చువల్ వెరిఫైర్ డిజైన్ (ఎఫ్ఎం) రెండేళ్ల కోర్సు కు 24,మెకానిక్,ఎలక్ట్రిక్ వెహికిల్ రెండేళ్ల కోర్సుకు 24,సీఎన్సీ మెకానికల్ కు 24 సీట్లు,వీటితోపాటు ఎలక్ట్రిషియన్,ఫిట్టర్, మోటార్ మెకానిక్,డీజిల్ మెకానిక్,టర్నర్,కోపా (కంప్యూటర్ ఆపరేటర్ ప్రోగ్రామింగ్ అనలిస్ట్) మెషినిస్ట్,ఇన్స్ట్రుమెంట్ మెకానిక్, డ్రాఫ్ట్స్మన్ సివిల్,ఎలక్ట్రానిక్ మెకానిక్ డ్రాఫ్ట్స్మన్,మెకానిక్, వెల్డర్,సానిటరీ ఇన్స్పెక్టర్,కట్టింగ్,డ్రెస్ మేకింగ్ కోర్సులు కూడా అందిస్తున్నారని,రెండోదశ సీట్ల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా ఈ నెల 31 వరకు గడువుచివరి ఉందని,సెప్టెంబరు నుంచి క్లాస్లు ప్రారంభం కానున్నాయన్నారు. అడ్మిషన్ల నమోదు కోసం వెబ్‌సైట్ iti.telangana.gov.in ద్వారా అడ్మిషన్ల ప్రక్రియ మరియు ఇతర వివరాలను తెలుసుకోవచ్చని నమోదుప్రక్రియను చేపట్టేందుకు జిల్లాలో కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీ–జి.ఏ.టీ.ఈ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్,కన్వీనర్ మన్ననూర్ ఐటీఐ ప్రిన్సిపల్ యస్.పి.లక్ష్మన్ స్వామి,ఐటీఐ కల్వకుర్తి ప్రిన్సిపల్ జి.జయమ్మ,జిల్లా ఉపాధి కల్పనాధికారి,బి.రాఘవేంద్ర సింగ్,కార్మిక శాఖ అధికారి జె.రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## కౌకుంట్ల మండలంలో పర్యటించిన కలెక్టర్



**మహబూబ్ నగర్ జూలై 29 సాక్ష్యం న్యూస్** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి లబ్దిదారులకు తెలిపారు. కౌకుంట్ల మండలం తిరుమలాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. గ్రామంలో 56 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారు. ఎన్ని చదరపు అడుగులలో నిర్మిస్తున్నారు. ఇంటి నిర్మాణం కు ఎంత ఖర్చు అవుతుందని అడిగారు. మేస్త్రీ కి ఎంత చెల్లిస్తున్నారు. ఇసుక సరఫరాకు ట్రాక్టర్, లేబర్ కు ఎంత చెల్లిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవల్ పూర్తయిన వారు పిల్లర్ లు వేసి త్వరగా స్లాబ్ లెవల్ పూర్తి చేయాలన్నారు. డబ్బులు విషయంలో లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని వివిధ దశలో పనులు పూర్తి చేసిన వెంటనే మీ అకౌంటులలో డబ్బులు జమ అవుతాయన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన మెటీరియల్ ను తక్కువ ధరకు ఇచ్చేందుకు మండలాల్లో షాపుల యాజమాన్యులతో ,మేస్త్రీలు తక్కువ ధరకు చేసేందుకు మండలాల వారీగా కమిటీలు వేశామని అన్ని సదుపాయాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటూ ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. గ్రామం లో ఫీవర్ సర్వే చేస్తున్నారా అని అడిగారు. గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. గత సంవత్సరం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు. ఈ సంవత్సరం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? కలెక్టర్ అడిగారు. గత సంవత్సరం 39 మంది ఉన్నారని, ఈ సంవత్సరం 36 మంది ఉన్నారని పాఠశాల హెచ్.ఎం.తెలిపారు. గత సంవత్సరం కంటే ఎందుకు కంటే ఎందుకు తగ్గారు కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై,బోధన పై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని కోరారు.

## దేవాలయం చుట్టూ సీసీ బెడ్ నిర్మాణం




**మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్)** రేగుంట గ్రామంలోని ప్రముఖ అభయాంజనేయ స్వామి దేవాలయం చుట్టూ భక్తులు ప్రదక్షిణ చేయటానికి వీలుగా దాతల సహకారంతో రేగుంట హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఆలయ అర్చకులు గోపి కృష్ణ కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసి నిర్మాణ పనిని ప్రారంభించారు. మిల్లర్‌తో సుమారు లక్ష ఇరవై ఐదు వేల రూపాయలతో దేవాలయం చుట్టూ సీసీ బెడ్ పోయిస్తున్నట్లు. హనుమాన్ దీక్షా పీఠం గురుస్వామి గనవేని మల్లేష్ యాదవ్ ఎనగందుల రాములు తెలిపారు ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న రేగుంట గ్రామస్తులకు దాతలకు హనుమాన్ దీక్షా పరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త మండలి సభ్యులు ఎద్దండి సుమన్,గడ్డం భు చ్చిరెడ్డి, దురిశెట్టి ప్రకాష్, ఇట్టేడి జనార్దన్, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కూల్చివేతపై విచారణ



**మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్)** ఇబ్రహీంపట్నం మండలంలోని గోధురు గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ తాటికొండ రవి అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా డ్రైనేజీ కూల్చి వేశాడు. దీనిపై అదే గ్రామానికి చెందిన సంజీవ్ ఇన్చార్జ్ ఎంపీడీవో రామకృష్ణ కు ఫిర్యాదు చేయగా ఆయన ఆదేశాల మేరకు ఎంపీ ఓ రామకృష్ణ మంగళవారం గ్రామంలో విచారణ చేపట్టాడు. తాటికొండ రవి తన నూతన గృహ నిర్మాణం కోసం అడ్డుగా ఉన్న గ్రామపంచాయతీ నిధులతో నిర్మించిన డ్రైనేజీని ఎలాంటి అనుమతులు లేకుండా కూల్చివేసినట్లు తేలడం తో, యధా విధంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేసారు. ఎంపీ ఓ రామకృష్ణ వెంట గోదురు గ్రామ కార్యదర్శి మహమ్మద్ అర్షద్ కారోబార్ దాసరి దేవేందర్ తదితరులు ఉన్నారు

## మోర్గి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహనా సదస్సు






**నారాయణఖేడ్ జూలై 29( సాక్ష్యం న్యూస్ )** బాలికలు ఇష్టపడి విద్యాభ్యాసం చేయాలని నాగలిగిద్ద ఎస్ఐ కాశీపురం రామకృష్ణ అన్నారు. నాగలిగిద్ద మండలం మోర్గి మోడల్ స్కూల్ లో బాలికలకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మరియు స్కూల్ లో చెట్లను నాటడం జరిగింది మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలను నాటి పరిరక్షించాలని కోరారు. బాలికలు ఉన్నత లక్ష్యాలతో చదవాలన్నారు. కార్యక్రమంలో వార్డెన్ రాజేశ్వరి , కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్, స్కూల్ టీచర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కంగ్టి సిఐగా వెంకట్ రెడ్డీ బాధ్యతలు



**నారాయణఖేడ్ జూలై 29( సాక్ష్యం న్యూస్ )** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం సర్కాల్ ఇన్స్పెక్టర్ గా దమ్ము వెంకటరెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ సీఐగా వీధులు నిర్వహించిన చంద్రశేఖర్ రెడ్డి మల్టీ జోన్ –2 కు బదిలీపై వెళ్లారు . కల్హేర్, నారాయణఖేడ్, రైకోడ్, సిర్గాపూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించిన వెంకట్ రెడ్డికి ఇటీవల సర్కాల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి లభించింది. ఈ క్రమంలో కంగ్టి కీ పోస్టింగ్ ఇవ్వడంతో నేడు బాధ్యతలు స్వీకరించారు.

### అవకతవకలకు పాల్పడినఫీల్డ్
## అసిస్టెంట్‌ను విధుల నుంచి తొలగింపు

డిఆర్డివో జారీ చేసిన ఉత్తర్వులను
అమలు చేసిన ఎంపీడీఓ వెంకట లక్ష్మమ్మ

**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని గోమారం గ్రామంలో 2024 25 సంవత్సరానికి సంబంధించి గ్రామీణ ఉపాధి హామీ పనులలో ఫీల్డ్ అసిస్టెంట్ దొంతి లక్ష్మణ్ గౌడ్ అగ్రికల్చర్ పనులలో భాగంగా నాటిన మొక్కలు, పనులు చేసిన వారిపై కాకుండా చేయని వారిపై బిల్లులు వేసి ఫీల్డ్ అసిస్టెంట్ దొంతి లక్ష్మణ్ గౌడ్ భారీగా అవకతవకలు చేశాడని, ఏప్రిల్ లో జరిగిన ప్రజా వేదికలో గ్రామస్తులు ఫిర్యాదు చేయగా, జిల్లా అధికారులు గ్రామంలో పూర్తి విచారణ చేసి డిఆర్డిఓ శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్ ను విధుల నుంచి తొలగించినట్లు శివంపేట ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ తెలిపారు.

## నిజాలను నిర్భయంగా రాస్తూ సమాజ శ్రేయస్సు కోసం తపన పడే వారే నిజమైన జర్నలిస్టులు

- జర్నలిస్టుల పక్షాన టియుడబ్ల్యూజే (ఐజెయు)
- సమాజ అభివృద్ధి దిశగా వార్తలను రాద్దాం..
- త్వరలోనే ఎమ్మెల్యే మేఘా రెడ్డి చేతుల మీదుగా హెల్త్ ఇన్సూరెన్స్..!
- యూనియన్‌లో భారీగా చేరికలు



**వనపర్తి ప్రతినిధి, జూలై 29 (సాక్ష్యం న్యూస్)** సమాజంలో కొంతమంది వాళ్ళ జర్నలిస్టులు అంటే చులకన భావం ఏర్పడిందని నిజాలను నిర్భయంగా రాస్తూ సమాజ శ్రేయస్సు కోసం తపన పడే వారే నిజమైన జర్నలిస్టులని అలాంటి జర్నలిస్టుల పక్షాన టియుడబ్ల్యూజే (ఐజెయు) జాతీయ, రాష్ట్ర నాయకత్వం ముందుకు సాగుతుందని సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఒక పత్రిక జర్నలిస్టు పికిలి రాము ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్, జిల్లా అధ్యక్షుడు డి. మాధవరావు, జిల్లా కోశాధికారి మన్యం సమక్షంలో వివిధ యూనియన్లకు చెందిన పలు పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు 30 మంది టియుడబ్ల్యూజే (ఐజెయు) యూనియన్ చేరి సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా స్థాయిలో అతి పెద్ద జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజే (ఐజెయు) అని అలాంటి యూనియన్ లో ఎంత పెద్ద ఎత్తున విలేకరులు చేరడం సంతోషకరమని అన్నారు. జర్నలిస్టు వృత్తిలో ఎలాంటి జీతభత్యాలు ఉండవని తమ ఇతర వ్యాపారాలను చేసుకుంటూ సమాజానికి సేవ చేయాలనీ, అక్రమంగా వచ్చే సంపాదన ఆ పూటకు మాత్రమే ఉంటుందని నిజాయితీ గా సంపాదించుకునే పేరు సమాజంలో శాశ్వతంగా ఉంటుందన్నారు. త్వరలోనే ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చేతుల మీదుగా హెల్త్ ఇన్సూరెన్స్ ఇటీవల వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా మహాసభలు ఘనంగా విజయవంతంగా జరిగాయని సభ విజయవంతం కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా మహాసభ అని ఒక్క పిలుపునిస్తే జిల్లాలోని దాదాపు 300 లకు పైగా జర్నలిస్టులు రావడం జరిగిందన్నారు. మహాసభకు విచ్చేసిన విచ్చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తమ నియోజకవర్గం పరిధిలోని పని చేసే ప్రతి జర్నలిస్టుకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. యూనియన్లకు అతీతంగా ప్రతి ఒక్కరికి హెల్త్ ఇన్సూరెన్స్ ను త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇప్పించే విధంగా యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. అదేవిదంగా పాన్గల్, వీపనగండ్ల, చిన్నంబావి జర్నలిస్టులకు మంత్రి జూపల్లి కృష్ణా రావుతో అదే విధంగా కొత్త కోట, మదనాపురం జర్నలిస్టులకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, ఆత్మకూరు, అమరచింత జర్నలిస్టులకు మంత్రి వాకిటి శ్రీహరిలతో ప్రత్యేకంగా మాట్లాడి హెల్త్ ఇన్సూరెన్స్ లతో పాటు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, పలు కార్పొరేషన్ నిధులను సైతం మంజూరు చేయించే దిశగా మీ అందరి కృషి తోనే ముందుకు సాగడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాధవరావు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున చేరికలు జరగడం ఆనందంగా వుందని మాపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఏ సమస్య వచ్చినా వారి కుటుంబంలోని సభ్యులా ఎల్లప్పుడు అండగా ఉండడంతో పాటు సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామనీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సూరారం గోపాల్ చారి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, నాయకులు వెంకట్ గౌడ్, పట్టణ అధ్యక్షులు తైలం అరుణ్ రాజ్, రవికాంత్, వహీద్, మహిపాల్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు దాచ హరీష్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు మహేష్ సింగ్, ముంత రవి, ఈశ్వర్, చక్రవర్తి యాదవ్, రఘు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కోస్గి ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్







**నారాయణపేట జిల్లా ప్రతినిధి (సాక్ష్యం న్యూస్)జూలై29:** నారాయణపేట జిల్లా కోస్గి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో కొనసాగుతున్న ఇంజనీరింగ్ కళాశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాల నిర్వహణ,అడ్మినిస్ట్రేషన్ గురించి ప్రిన్సిపల్ శ్రీనివాసులు,కళాశాల స్టాఫ్ ను అడిగి తెలుసుకున్నారు. ఆ కళాశాల భవనంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలతో పాటు ఇంజనీరింగ్ కళాశాల తరగతులు కూడా కొనసాగుతుండడంతో తరగతి గదుల కొరత ఉందని, అలాగే పూర్తి స్థాయిలో ఫ్యాకల్టీ లేదని ప్రిన్సిపల్ శ్రీనివాసులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అయితే ప్రస్తుతం ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం కొనసాగుతుండగా, మరి కొన్ని రోజులలో రెండో సంవత్సరం తరగతులు కూడా ప్రారంభం కానుండటంతో అదనంగా ఎన్ని గదులు అవసరం అవుతాయని, ల్యాబ్ లు, కంప్యూటర్లు, బాలికల హాస్టల్, ఇతరత్ర సౌకర్యాలపై జిల్లా కలెక్టర్ ప్రిన్సిపల్ తో గంటపాటు చర్చించారు. ప్రస్తుతం ఉన్న తరగతి గదులతో పాటు ఖాళీగా ఉండే గదులను వినియోగించుకునే విషయమై కలెక్టర్ ప్రిన్సిపల్ కు తగు సూచనలు చేశారు. తర్వాత కళాశాలలోని తరగతి గదులను,కంప్యూటర్ ల్యాబ్, ఆడిటోరియం, ఇతర గదులను ఆమె పరిశీలించారు. అనంతరం పట్టణంలోని సర్వే నంబర్ 1737 లో గల 10.08 ఎకరాలలో నిర్మించబోయే ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల స్థలాన్ని, అలాగే సర్వే నంబర్,1809, 1811,1812 గల 7ఎకరాలలో నిర్మించే ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ బక్క శ్రీనివాస్,ఎంపీడీవో శ్రీధర్,పంచాయతీరాజ్ డీ ఈ విలోక్, ఆర్ అండ్ బి డీ.ఈ.రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆటపాటలతో అంగన్ వాడిల్లో విద్యా బోధన

– జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారిణి జరీనా బేగం



**మహబూబ్ నగర్ జూలై 29 సాక్ష్యం న్యూస్** అంగన్ వాడి కేంద్రాల్లో చిన్నారులకు ఆట, పాటలు, అనుకరణతో విద్యాబోధన అందిస్తున్నామని జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారిణి జరీనా బేగం అన్నారు. జిల్లా కేంద్రంలోని అల్మాస్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం అంగన్ వాడి టీచర్లకు ప్రీస్కూల్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆట. పాటలు, కథ, సృజనాత్మకత, శాస్త్రీయ పరిజ్ఞానం, సమయపాలన ప్రకారం అంగన్ వాడి కేంద్రాల్లో చేర్పించే విధానంపై శిక్షణ అందజేశారు. ఆమె మాట్లాడుతూ అమ్మబడి తర్వాత మలిబడి అంగన్ వాడి కేంద్రాలు అని అన్నారు. ఈ సమావేశంలో ఇఓ అరుణ, సీడీపీఓ రాధిక, పోషన అభియాన్ నరేందర్, సూపర్ వైజర్లు ప్రసన్న, నాగేశ్వరి, వలీమ్ సుల్తానా, జంగమ్మ, జయప్రద. అలీవేల తదితరులు పాల్గొన్నారు.




# టీమిండియా గొప్ప పోరాట పటిమ ప్రదర్శించింది

## 2-2తో సిరీస్ ను సమం చేస్తాం

ధీమా వ్యక్తం చేసిన కోచ్ గౌతం గంభీర్ ఇంగ్లాండ్ తో ఈనెల 31 నుంచి లండన్ లోని ద ఓవల్ మైదానంలో జరిగే ఐదో టెస్టు కోసం టీమిండియా ప్లేయింగ్ లెవన్ గురించి చర్చ నడుస్తోంది. ముఖ్యంగా జట్టులో స్టార్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రా ఆడతాడా..? లేదా అనే దానిపై సందిగ్ధత నెలకొంది. నిజానికి ఈ టెస్టు ప్రారంభానికి ముందే బుమ్రా కేవలం మూడు టెస్టులు మాత్రమే ఆడతాడాని టీమ్ మేనేజ్మెంట్ ప్రకటించింది. అందుకు తగ్గట్టుగానే తొలి టెస్టులో ఆడిన బుమ్రా.. రెండో టెస్టులో పెవలియన్ కు పరిమితమయ్యాడు. మూడు, నాలుగు టెస్టులో తను ఆడాడు. దీంతో తనకు కేటాయించిన మూడు టెస్టులు ముగిశాయి. అయితే జట్టు ప్రాధాన్యత రిత్యా ఐదో టెస్టులో తను ఆడతాడా... లేదా అన్న దానిపై జట్టు హెడ్ కోచ్ గౌతం గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం జట్టులో పేసర్లంతా ఫిట్ గా ఉన్నారని, అయితే బుమ్రా ఆడటంపై మాత్రం నిర్ణయం తీసుకోలేదని చెప్పాడు. సిరీస్ లో మూడు టెస్టులే ఆడినప్పటికీ, బుమ్రా మాత్రం అదరగొట్టాడు. టీమిండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు.

ఇప్పటివరకు 14 వికెట్లను కేవలం 26 సగటుతో మాత్రమే తీశాడు. ఇందులో రెండుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన ఉండటం విశేషం. ప్రత్యర్థి జట్టు కూడా బుమ్రా బౌలింగ్ ను ఆచితూచి ఆడుతుండగా, మిగతా వారిపైన మాత్ర విరుచుకుపడుతుంది. ఐదో టెస్టుకు సంబంధించి గంభీర్ మాట్లాడుతూ.. తమ జట్టు అనుభవ రహితంగా ఉందని, అయినప్పటికీ గొప్ప పోరాట పటిమ ప్రదర్శించిందని కొనియాడాడు. ఇదే స్ఫూర్తితో ఐదో టెస్టును గెలిచి, 2-2తో సిరీస్ ను సమం చేస్తామని ధీమా వ్యక్తం చేశాడు.గంభీర్ మాటలను బట్టి, ప్లేయింగ్ లెవన్ లో మార్పులు తప్పేలా కనిపించేటట్లు లేదు. బుమ్రా, మహ్మద్ సిరాజ్ తమంతట తాము తప్పుకుంటే తప్పా, వారు ప్లేయింగ్ లెవన్ లో ఆడతారు. ఒకవేళ ఈ ఇద్దరిలో ఎవరు ఆడకపోయినా, అర్షదీప్ సింగ్ ను ఆడించే అవకాశముంది. మూడో పేసర్ గా విఫలమైన అన్షుల్ కాంబోజ్ ను తప్పించి, అతని స్థానంలో ఆకాశ్ దీప్ ను ఆడించవచ్చు. బ్యాటింగ్ లైనప్ లో ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ ఆడతారు. మూడోస్థానంలో సాయి సుదర్శన్ కు మరో ఛాన్స్ దక్కుతుంది. నెం.4లో కెప్టెన్ శుభమాన్ గిల్ ఆడతాడు. గాయంతో రిషభ్ పంత్ దూరం కావడంతో అతని స్థానంలో ధ్రువ్ జురెల్ ఆడటం ఖాయంగా మారింది. అయితే తను ఏడో నెంబర్లో బ్యాటింగ్ చేసే అవకాశముంది. దీంతో ఐదు, ఆరు స్థానాల్లో వరుసగా వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజాలను ఆడించే చాన్స్ ఉంది. ఒకవేళ వికెట్ స్పిన్ కు అనుకూలిస్తే శార్దూల్ ఠాకూర్ స్థానంలో కుల్దీప్ యాదవ్ ను ఆడించొచ్చు. ఏదేమైనా పిచ్ పరిస్థితి, ఆటగాళ్ల లభ్యతను బట్టి టీమిండియా మేనేజ్ మెంట్ ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది.

# పిచ్ క్యూరేటర్‌తో కోచ్ గంభీర్ వాగ్వాదం

టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్, లండన్‌లోని ఓవల్ స్టేడియం పిచ్ క్యూరేటర్ లీ ఫోర్టిస్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. 'కేవలం ఇక్కడ నువ్వు ఓ మైదాన సిబ్బంది మాత్రమే. టీమ్ఇండియాకు నువ్వేం చెప్పాల్సిన అవసరం లేదు. ఏం చేయాలో మాకు తెలుసు. కావాలంటే మీ అధికారులకు ఫిర్యాదు చేస్కో' అంటూ గంభీర్ అతడిని తీవ్రంగా హెచ్చరించినట్లు వీడియోలో కనిపిస్తోంది. అయితే, వారిద్దరి మధ్య వాగ్వాదానికి గల కారణం మాత్రం స్పష్టంగా తెలియలేదు. తెందూల్కర్ - అండర్సన్ ట్రోఫీలో భాగంగా టీమ్ఇండియా, ఇంగ్లాండ్‌ల మధ్య జులై 31 నుంచి చివరిదైన ఐదో టెస్ట్ మ్యాచ్ లండన్‌లోని ఓవల్ స్టేడియం వేదికగా జరగనుంది. ఈ క్రమంలోనే ట్రెయినింగ్ సెషన్‌లో భాగంగా జట్టు ఆటగాళ్లతో గంభీర్ నెట్స్‌లో సాధన చేయిస్తున్నాడు. ఇంతలో క్యూరేటర్ లీ ఫోర్టిస్ అక్కడికి చేరుకొని ఏదో విషయం చెప్పాడు. ఇదే వారిద్దరి మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. మాటామాటా పెరగడంతో భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ కలగజేసుకొని క్యూరేటర్ లీ ఫోర్టిస్‌ను కాస్త దూరంగా తీసుకుకొని వెళ్లిపోయినా, వారిద్దరి మధ్య వాగ్వాదం కాసేపు కొనసాగింది. కాగా, ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉండగా, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. దీంతో చివరి టెస్టులో విజయం సాధించి సిరీస్‌ను డ్రాగా ముగించాలని భారత్ తీవ్రంగా



ప్రయత్నిస్తోంది. అంతకుముందు లండన్‌లోని భారత హైకమిషన్ నిర్వహించిన కార్యక్రమంలో టీమ్ఇండియా కోచ్ గంభీర్, క్రికెటర్లు, ప్రవాస భారతీయులు, భారత సంతతికి చెందిన బ్రిటన్ ఎంపీలు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు. ఈ క్రమంలో మాట్లాడిన గంభీర్ ఇప్పటికే టెస్టు సిరీస్‌లో ఆధిక్యంలో ఉన్న ఇంగ్లాండ్‌పై ఆఖరి మ్యాచ్ లో గెలిచి సిరీస్‌ను సమం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశాడు"భారత్- ఇంగ్లాండ్ మధ్య చరిత్ర ఉంది. అందుకే ఇంగ్లాండ్‌లో భారత్ జట్టు పర్యటించినప్పుడు ఎల్లప్పుడూ సవాల్‌గా ఉంటుంది. మేము యూకే పర్యటించినప్పుడల్లా మంచి మద్దతు లభిస్తుంది. ఈ గౌరవాన్ని ఎప్పటికీ మర్చిపోం. ఈ పర్యటనలోని ప్రతి అంశాన్ని గుర్తుంచుకుంటాం. దేనినీ తేలికగా తీసుకోం. గత ఐదు వారాలు రెండు దేశాలకు ఉత్తేజమైన క్షణాలు. ఈ సిరీస్ లోని క్రికెట్ క్వాలిటీ ప్రతి క్రికెట్ ప్రేమికుడిని గర్వపడేలా చేసిందని నేను కచ్చితంగా నమ్ముతున్నాను" అని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు.కాగా, భారత్‌తో నాలుగో టెస్టులో చివరి రోజు మాండేటరీ ఓవర్లు ఆరంభం కావడానికి ముందు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ డ్రా కోసం ప్రతిపాదించినా భారత బ్యాటర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అంగీకరించలేదు. దీంతో ఇంగ్లిష్ ఆటగాళ్లు భారత బ్యాటర్లతో అమర్యాదకరంగా వ్యవహరించడం పెద్ద చర్చకే దారి తీసింది.

# ఇంగ్లాండ్ గడ్డపై సెంచరీల వర్షం

## సిరీస్‌లో ఏకంగా 18 సెంచరీలు

భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు బ్యాట్స్‌మెన్‌ల హవానే కొనసాగింది. రెండు జట్ల బ్యాట్స్‌మెన్‌లు కలిసి టెస్ట్ క్రికెట్ చరిత్రలో మునుపెన్నడూ జరగని రీతిలో రికార్డులు సృష్టించారు. ముఖ్యంగా భారత యువ సంచలనం శుభమన్ గిల్ ఒకే టెస్ట్‌లో 400 కంటే ఎక్కువ పరుగులు చేసి చరిత్ర సృష్టిస్తే, ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఒక టెస్ట్‌లో 5 వికెట్లు తీయడంతో పాటు సెంచరీ సాధించి తన పేరును రికార్డు పుస్తకాల్లో లిఖించుకున్నాడు. సాధారణంగా ఇంగ్లాండ్ పిచ్‌లు పేస్ బౌలర్లకు అనుకూలంగా ఉంటాయని, మేఘావృతమైన వాతావరణంలో స్వింగ్, సీమ్ కూడా ఎక్కువగా ఉంటుందని చెబుతారు. ఈ



సిరీస్‌లో ఇప్పటివరకు ఆడిన నాలుగు టెస్టుల్లో వర్షం కురిసే అవకాశం ఉన్నప్పటికీ, మేఘాలు ఉన్నప్పటికీ, ఈ కఠిన పరిస్థితుల్లో కూడా బ్యాట్స్‌మెన్‌లే అదరగొట్టారు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు ఏకంగా 18 సెంచరీలు నమోదయ్యాయి. మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్ట్‌లో మొత్తం 5 సెంచరీలు నమోదయ్యాయి. ఇందులో 3 సెంచరీలు భారత్ రెండో ఇన్నింగ్స్‌లో శుభమన్ గిల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా బ్యాట్ నుంచి వచ్చాయి. ఈ మూడు సెంచరీల పుణ్యమా అని నాలుగో టెస్ట్‌ను డ్రా చేసుకోవాల్సి వచ్చింది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు మొత్తం 18 సెంచరీలు నమోదయ్యాయి. వాటిలో అత్యధిక సెంచరీలు భారత బ్యాట్స్‌మెన్‌లు సాధించారు. మొత్తం 18 సెంచరీలలో, 11 సెంచరీలు భారత బ్యాట్స్‌మెన్‌లు సాధించగా, 7 సెంచరీలు మాత్రమే ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌లు చేశారు. శుభమన్ గిల్ ఈ సిరీస్‌లో ఏకంగా 4 సెంచరీలు కొట్టి అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు.ఇక ఇంగ్లాండ్ తరఫున జో రూట్ 2 సెంచరీలు చేయగా, బెన్ స్టోక్స్, బెన్ డకెట్, హ్యారీ బ్రూక్, జేమ్స్, ఓలీ పోప్ తలో సెంచరీ సాధించారు. సెంచరీల విషయంలో టీమిండియా ఇంగ్లాండ్‌ను అధిగమించింది. ఈ సిరీస్‌లో చివరి టెస్ట్ ఇంకా మిగిలి ఉంది. ఇది జులై 31 నుంచి ది ఓవల్ స్టేడియంలో జరగనుంది. ఇంగ్లాండ్‌తో జరిగే ఐదో టెస్ట్‌లో శుభమన్ గిల్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి కేవలం 11 పరుగులు చేస్తే చాలు. ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత కెప్టెన్‌గా అతను రికార్డు సృష్టిస్తాడు. ప్రస్తుతం ఈ రికార్డు సునీల్ గవాస్కర్ పేరుతో ఉంది. గవాస్కర్ 1978-79లో ఒక సిరీస్‌లో 732 పరుగులు సాధించారు. గిల్ ఇప్పటివరకు ఆడిన 4 టెస్టుల్లో మొత్తం 722 పరుగులు చేశాడు. చివరి టెస్ట్‌లో ఈ 11 పరుగులు సాధించి గవాస్కర్ రికార్డును బద్దలు కొడతాడా లేదా అనేది ఆసక్తిగా మారింది.




# 95 ఏళ్ల రికార్డు పై కన్నేసిన శుభమన్ గిల్

భారత్-ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో భారత యువ సంచలనం శుభమన్ గిల్ పరుగుల సునామీ సృష్టిస్తున్నాడు. ఇప్పటివరకు ఆడిన 4 టెస్టుల్లో 8 ఇన్నింగ్స్‌లలో ఏకంగా 722 పరుగులు సాధించి ఈ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇక్కడితో ఆగకుండా ఇప్పుడు 95 ఏళ్ల నాటి డాన్ బ్రాడ్‌మాన్ అజేయ టెస్ట్ రికార్డును బద్దలు కొట్టేందుకు రెడీ అవుతున్నాడు. సిరీస్‌లోని చివరి టెస్టులో రెండు అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడితే, క్రికెట్ చరిత్రలో ఎవరికీ సాధ్యం కాని ఘనతను గిల్ సాధించగలడు. అంటే, ఒక టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా డాన్ బ్రాడ్‌మాన్‌ను వెనక్కి నెట్టి చరిత్ర సృష్టిస్తాడు. ఇంగ్లాండ్‌తో ఓవల్‌లో జరిగే చివరి టెస్ట్‌లో శుభమన్ గిల్ ఒకసారి కాదు, ఏకంగా నాలుగు సార్లు డాన్ బ్రాడ్‌మాన్‌ను అధిగమించే అవకాశం ఉంది. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక సిరీస్‌లో అత్యధిక పరుగులు (974) సాధించిన రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన దిగ్గజ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మాన్ పేరిట ఉంది. ఈ రికార్డును ఆయన 1930లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన యాషెస్ సిరీస్‌లో నెలకొల్పారు. ఇప్పుడు శుభమన్ గిల్ ఈ 95 ఏళ్ల పాత రికార్డును బద్దలు కొట్టడానికి కేవలం 253 పరుగులు దూరంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న ప్రస్తుత సిరీస్ చివరి టెస్ట్‌లో గిల్ ఈ అద్భుతాన్ని చేయగలడు. ఒకవేళ శుభమన్ గిల్ ఈ రికార్డును సాధిస్తే, ఓవల్ టెస్ట్‌లో అతను మొత్తం 4 సార్లు డాన్ బ్రాడ్‌మాన్ రికార్డులను బద్దలు కొట్టినట్లు అవుతుంది.ఒక టెస్ట్ సిరీస్‌లో బ్యాట్స్‌మెన్ చేసిన అత్యధిక పరుగులు 974. ఇది డాన్ బ్రాడ్‌మాన్ పేరుతో ఉంది. అయితే, గిల్ ఈ రికార్డును చేరుకోవడానికి ముందు, డాన్ బ్రాడ్‌మాన్ సృష్టించిన మరో మూడు పరుగుల రికార్డులను కూడా దాటాల్సి ఉంటుంది. డాన్ బ్రాడ్‌మాన్ 1934లో ఇంగ్లాండ్ గడ్డపై జరిగిన యాషెస్ సిరీస్‌లో 758 పరుగులు సాధించారు. ఆ తర్వాత, 1931-32లో సౌత్ ఆఫ్రికా జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వచ్చినప్పుడు డాన్ బ్రాడ్‌మాన్ 806 పరుగులు చేశారు. మళ్లీ 1936-37లో ఇంగ్లాండ్ జట్టు యాషెస్ కోసం ఆస్ట్రేలియాకు వచ్చినప్పుడు, డాన్ బ్రాడ్‌మాన్ ఆ సిరీస్‌లోని 5 టెస్టుల 9 ఇన్నింగ్స్‌లలో 810 పరుగులు చేశారు.శుభమన్ గిల్ టార్గెట్ డాన్ బ్రాడ్‌మాన్ 974 పరుగుల రికార్డును ఛేదించడమే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు కూడా అతడు అలా చేయాలని ఆశిస్తున్నారు. అయితే, గిల్ ఆ మార్కును అందుకుంటున్నప్పుడు, డాన్ బ్రాడ్‌మాన్ గతంలో సృష్టించిన మరో 3 రికార్డులను కూడా బద్దలు కొట్టబోతున్నాడని అర్థం. అంటే, ఇంగ్లాండ్‌తో ఓవల్‌లో జరిగే చివరి టెస్ట్‌లో గిల్ కేవలం 2 ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ, బ్రాడ్‌మాన్ పరుగుల రికార్డులను 4 సార్లు బద్దలు కొట్టే అవకాశం ఉంది.ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో శుభమన్ గిల్ 4 టెస్టుల 8 ఇన్నింగ్స్‌లలో 90.25 సగటుతో 722 పరుగులు సాధించాడు. ఇందులో 4 సెంచరీలు కూడా ఉన్నాయి.

# మహేష్ తాంబే సరికొత్త వరల్డ్ రికార్డు..

క్రికెట్ అభిమానులంతా ఆశ్చర్యపోయే విధంగా ఫిన్‌లాండ్ క్రికెట్ జట్టుకు చెందిన బౌలర్ మహేష్ తాంబే అద్భుతమైన రికార్డును నెలకొల్పాడు. ఎస్టోనియా క్రికెట్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కేవలం 8 బంతుల్లో 5 వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. దీంతో టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అత్యంత వేగంగా 5 వికెట్లు తీసిన బౌలర్‌గా మహేష్ తాంబే ప్రపంచ రికార్డును తన పేరున లిఖించుకున్నాడు. ఈ ఘనత సాధించడానికి ఆయన కేవలం 2 ఓవర్లలో 19 పరుగులు మాత్రమే ఇచ్చాడు. గతంలో ఈ రికార్డు బహ్రెయిన్‌కు చెందిన జునైద్ అజీజ్ పేరిట ఉండేది. ఆయన 2022లో జర్మనీపై 10 బంతుల్లో 5 వికెట్లు పడగొట్టారు. కానీ, మహేష్ తాంబే అంతకంటే తక్కువ బంతుల్లోనే ఈ రికార్డు పూర్తి చేశాడు.ఆదివారం జరిగిన ఫిన్‌లాండ్ వర్సెస్ ఎస్టోనియా మూడో టీ20 మ్యాచ్‌లో మొదట




బ్యాటింగ్ చేసిన ఎస్టోనియా 19.4 ఓవర్లలో 141 పరుగులు చేసింది. ఒకానొక దశలో ఎస్టోనియా 14.3 ఓవర్లలో 104 పరుగులు చేసి, 8 వికెట్లు చేతిలో ఉండటంతో మంచి స్థితిలో ఉంది. కానీ మసూద్ మూడో వికెట్‌గా వెనుదిరిగిన తర్వాత వికెట్లు వరుసగా పడిపోయాయి. మహేష్ తాంబేతో పాటు జునైద్ ఖాన్ 2 వికెట్లు తీయగా, అమ్జాద్ షేర్, అఖిల్ అర్జునం, మాధవ ఒక్కో వికెట్ పడగొట్టారు.తాంబే కేవలం 8 బంతుల్లోనే 5 వికెట్ల ఘనత సాధించి చరిత్ర సృష్టించాడు. అతను 5 వికెట్లు పడగొట్టిన బ్యాట్స్‌మెన్‌లు %-% స్టెఫెన్ గోచ్, సాహిల్ చౌహాన్, ముహమ్మద్ ఉస్మాన్, రూపమ్ బారువా, ప్రణయ్ గీవాలా. ఫిన్‌లాండ్ జట్టు 142 పరుగుల లక్ష్యాన్ని 18.1 ఓవర్లలో 5 వికెట్ల తేడాతో ఛేదించి విజయం సాధించింది. అరవింద్ మోహన్ 60 బంతుల్లో 1 సిక్స్, 6 ఫోర్లతో అజేయంగా 67 పరుగులు చేసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇది నిర్ణయాత్మక మ్యాచ్. ఈ విజయం ఫిన్‌లాండ్‌కు 2-1 తేడాతో సిరీస్‌ను అందించింది.39 ఏళ్ల మహేష్ తాంబే 2021లో ఫిన్‌లాండ్ తరపున అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇప్పటివరకు అతను 28 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి మొత్తం 28 వికెట్లు పడగొట్టాడు. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో తాంబే తన టీ20 కెరీర్‌లో మొదటిసారిగా 5 వికెట్ల ఘనతను అందుకున్నాడు. అది కూడా ప్రపంచ రికార్డు సృష్టిస్తూ కావడం విశేషం. ఈ అద్భుత ప్రదర్శనతో మహేష్ తాంబే క్రికెట్ ప్రపంచంలో ఒక ప్రత్యేక గుర్తింపు పొందాడు.




# ఇంగ్లాండ్ పర్యటన సవాలేగానే భావిస్తాం


## టీమ్ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్

ఇంగ్లాండ్ పర్యటన భారత్‌కు ఎల్లప్పుడూ సవాలుతో కూడుకుని ఉంటుందని టీమ్ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు. అయితే ప్రస్తుతం జరుగుతున్న టెస్టు సిరీస్‌లో క్వాలిటీ ప్రతి క్రికెట్ ప్రేమికుడిని గర్వపడేలా చేసిందని కొనియాడాడు. తాము ఇంగ్లాండ్‌లో పర్యటించినప్పుడల్లా విశేషమైన మద్దతు లభిస్తోందని తెలిపాడు. మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టు డ్రాగా ముగిసిన సందర్భంగా భారత హైకమిషన్ లండన్‌లోని ఇండియా హౌస్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో గంభీర్ వ్యాఖ్యలు చేశాడు."భారత్- ఇంగ్లాండ్ మధ్య చరిత్ర ఉంది. అందుకే ఇంగ్లాండ్‌లో భారత్ జట్టు పర్యటించినప్పుడు ఎల్లప్పుడూ సవాల్‌గా ఉంటుంది. మేము యూకే పర్యటించినప్పుడల్లా మంచి మద్దతు లభిస్తుంది. ఈ గౌరవాన్ని ఎప్పటికీ మర్చిపోం. ఈ పర్యటనలోని ప్రతి అంశాన్ని గుర్తుంచుకుంటాం. దేనినీ తేలికగా తీసుకోం. గత ఐదు వారాలు రెండు దేశాలకు ఉత్తేజమైన క్షణాలు. ఈ సిరీస్‌లోని క్రికెట్ క్వాలిటీ ప్రతి క్రికెట్ ప్రేమికుడిని గర్వపడేలా చేసిందని నేను కచ్చితంగా నమ్ముతున్నాను" అని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు.లండన్‌లోని భారత హైకమిషన్ నిర్వహించిన కార్యక్రమంలో టీమ్ ఇండియా కోచ్ గంభీర్, క్రికెటర్లు, ప్రవాస భారతీయులు, భారత సంతతికి చెందిన బ్రిటన్ ఎంపీలు, క్రీడా అభిమానులు పాల్గొన్నారు. ఈ క్రమంలో గంభీర్ ప్రసంగించాడు. ఇప్పటికే టెస్టు సిరీస్‌లో ఆధిక్యంలో ఉన్న ఇంగ్లాండ్‌పై ఆఖరి మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను సమం చేయాలని ఆయన అభిప్రాయపడ్డాడు. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో టీమ్ ఇండియా చూపించిన పోరాట స్ఫూర్తి అద్భుతమని యూకేలోని భారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి తెలిపారు. భారత ఆటగాళ్ల స్ఫూర్తి దేశంలోని అసమానతలను ఎదుర్కోవాలనే సంకల్పానికి సరైన ప్రతిబింబంగా అభివర్ణించారు.

"ఇది గొప్ప సిరీస్. మంచి స్ఫూర్తితో ఆడారు. కానీ అన్నింటికంటే ఉత్తమమైన విషయం ఏమిటంటే అసలైన టెస్ట్ క్రికెట్‌ను ఈ సిరీస్‌లో చూశాం. ఐదు రోజుల పాటు మ్యాచ్‌లు చూశాం. టీమ్ ఇండియా ఈ సిరీస్‌లో నైపుణ్యాన్ని ప్రదర్శించింది. చివరి టెస్ట్‌లో ఏమి జరిగినా ఫర్వాలేదు. టీమ్ ఇండియాను చూసి గర్వపడుతున్నాం." అని దొరైస్వామి పేర్కొన్నారు.ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ రిచర్డ్ గౌల్డ్ సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో ఇటీవలే భారత్- యూకే మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ప్రస్తావించారు. ఇండియా- యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం క్రీడలతో సహా రెండు దేశాల మధ్య సహకారానికి అపారమైన పరిధికి సంకేతంగా పేర్కొన్నారు. భారత్-ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో ఇప్పటివరకు జరిగిన నాలుగు మ్యాచ్‌లు ఫలితం కోసం ఐదో రోజు వరకు వెళ్లాయన్నారు. గురువారం (జులై 31) నుంచి ఓవల్ లో యుద్ధం తిరిగి ప్రారంభమవడాన్ని చూడటానికి అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలిపారు.అలాగే ఈ సమావేశం తర్వాత ప్రముఖ కామెంటేటర్, టీమ్ ఇండియా మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి కెప్టెన్ శుభ్ మన్ గిల్‌తో సహా కొంతమంది ఆటగాళ్లతో మాట్లాడారు. మరోవైపు, భారత కెప్టెన్ గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. "సిరీస్ ప్రారంభానికి ముందు నేను నిజంగా నా అత్యుత్తమ ప్రదర్శనను ఇవ్వలేదనిపించింది. నన్ను నేను నిరూపించుకోవాలనుకున్నాను. సిరీస్‌కు ముందు నా ఆటపై దృష్టి పెట్టాను. నాలుగో రోజు మేమున్న స్థితి నుంచి మ్యాచ్‌ను డ్రా చేసుకోవడం అసాధారణ విషయం." అని గిల్ అభిప్రాయపడ్డాడు.

# అద్భుతమైన స్ఫూర్తిని ప్రదర్శించింది

క్రికెట్ స్ఫూర్తికి, పట్టుదలకు నిదర్శనంగా 64 ఏళ్ల జోవన్నా చైల్డ్ టీ20ఐ మ్యాచ్‌లో అరంగేట్రం చేసి చరిత్ర సృష్టించింది. ప్రపంచంలోనే రెండో అతి పెద్ద వయసులో అరంగేట్రం చేసిన క్రీడాకారిణిగా నిలిచిన ఆమె, తన ఆటతో కాకుండా, తన అంకితభావంతో అందరి దృష్టిని ఆకర్షించింది. నార్వేతో పోర్చుగల్ ఆడిన మొత్తం టీ20%×% సిరీస్‌లో చైల్డ్ పాల్గొని, తన అద్భుతమైన స్ఫూర్తిని ప్రదర్శించింది. ఏప్రిల్ 7న అల్బెర్గారియాలో జరిగిన తన తొలి మ్యాచ్‌లో పోర్చుగల్‌కు ప్రాతినిధ్యం వహించిన జోవన్నా, ఫాక్లాండ్ దీవులకు చెందిన ఆండ్రూ బ్రౌన్లీ, కేమన్ దీవులకు చెందిన మాల్లీ మూర్ రికార్డులను అధిగమించింది. అయితే, జిబ్రాల్టర్‌కు చెందిన సాలీ బార్టన్ (66 ఏళ్ల 334 రోజులు) తర్వాత ఆమె రెండో స్థానంలో నిలిచింది. కేవలం 2 పరుగులు మాత్రమే చేసి అవుటైనప్పటికీ, ఆమె నిరాడంబరమైన ప్రదర్శన ఇచ్చినప్పటికీ, పోర్చుగల్ సిరీస్ విజయంలో ఆమె భాగస్వామ్యం ఎంతో కీలకం. 15 ఏళ్ల ఇష్రీత్ చీమా, 16 ఏళ్ల మరియం వసీం వంటి యువ క్రీడాకారిణులతో కలిసి చైల్డ్ ఆడటం, క్రికెట్ సమగ్ర స్వభావాన్ని, వయస్సుతో సంబంధం లేకుండా అవకాశాలను అందిస్తుందని నిరూపించింది.ఆమె ప్రదర్శన రికార్డులను బద్దలు కొట్టకపోయినా, అడ్డంకులను బద్దలు కొట్టింది. ఆమె ధైర్యసాహసాలకు సోషల్ మీడియాలో విస్తృత ప్రశంసలు దక్కాయి. జోవన్నా చైల్డ్ క్రికెట్ అరంగేట్రం కేవలం స్కోర్‌షీట్‌ను మించిందిబీ ఇది ఆట పట్ల ఆమెకున్న మక్కువకు నిదర్శనం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఔత్సాహిక క్రికెటర్లకు స్ఫూర్తినిచ్చే గొప్ప కథ. వయసు కేవలం ఒక సంఖ్య అని, స్ఫూర్తి, ప్రేమ తగ్గనంత కాలం జీవితంలోని ఏ దశలోనైనా మైలురాళ్లను చేరుకోవచ్చని ఆమె నిరూపించింది.



# ఘనంగా 'కింగ్‌డమ్' ప్రీ రిలీజ్ వేడుక

## నా నుంచి అభిమానులు కోరుకుంటున్న విజయం 'కింగ్‌డమ్'తో రాబోతుంది: ప్రీ రిలీజ్ వేడుకలో కథానాయకుడు విజయ్ దేవరకొండ

## 'కింగ్‌డమ్' చిత్రం విజయ్ దేవరకొండ కెరీర్ లో మైల్ స్టోన్ గా నిలుస్తుంది: సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులంతా ఎంతగానో ఎదురు చూస్తున్న చిత్రం 'కింగ్‌డమ్'. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే, సత్యదేవ్, వెంకటేష్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న 'కింగ్‌డమ్'పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి తీసుకువెళ్ళింది. సోమవారం(జూలై 26) సాయంత్రం హైదరాబాద్ లోని యూసఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్ లో 'కింగ్‌డమ్' ప్రీ రిలీజ్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. అభిమానుల కోలాహలం నడుమ అతిరథ మహారథుల సమక్షంలో వైభవంగా జరిగిన ఈ వేడుకలో అనిరుధ్ సంగీత ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

'కింగ్‌డమ్' ప్రీ రిలీజ్ వేడుకలో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. "మరో రెండు రోజుల్లో జులై 31న మిమ్మల్ని థియేటర్లలో కలవబోతున్నాం. మనసులో కొంచెం భయం ఉంది, అదే సమయంలో ఓ మంచి సినిమా చేశామనే సంతృప్తి ఉంది. 'కింగ్‌డమ్' అవుట్ పుట్ పట్ల టీమ్ అందరం సంతోషంగా ఉన్నాము. ఈరోజు నేను అభిమానుల గురించి ప్రత్యేకంగా మాట్లాడాలి అనుకుంటున్నాను. మీరు నాకు దేవుడిచ్చిన వరం. సినిమాలు హిట్ అయినా, ఫ్లాప్ అయినా.. అదే ప్రేమ, అదే నమ్మకం నాపై చూపిస్తున్నారు. ఈ రోజు ఫ్యాన్ మీట్ లో దాదాపు రెండు వేల మందిని కలిశాను. అందులో ఎక్కువమంది నాతో చెప్పిన మాట 'అన్నా ఈసారి మనం హిట్ కొడుతున్నాం'. నన్ను మీ వాడిని చేసేసుకున్నారు. నా విజయాన్ని చూడాలని మీరు కోరుకుంటున్నాను. సినిమా వల్లే మీకు నేను పరిచయం అయ్యాను. మీ కోసం ప్రతి సినిమాకి ప్రాణం పెట్టి పనిచేస్తాను. మీరందరూ నా నుంచి కోరుకుంటున్న హిట్ 'కింగ్‌డమ్'తో రాబోతుంది. ఇది విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' కాదు.. గౌతమ్ తిన్ననూరి 'కింగ్‌డమ్'. ఈ కథ ఆలోచన పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఈ సినిమా పని మీదే ఉన్నాడు గౌతమ్. ఒక పర్ఫెక్ట్ సినిమా ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఇప్పటికీ వర్క్ చేస్తున్నాడు. అందుకే ఈ వేడుకకి రాలేకపోయాడు. ఆ తర్వాత ఇది అనిరుధ్ రవిచందర్ 'కింగ్‌డమ్'. పాటలు ఇప్పటికే విన్నాము. నేపథ్యం సంగీతం కూడా అదిరిపోతుంది. నా సినిమాకి అనిరుధ్ సంగీతం అందిస్తే బాగుంటుంది అనుకునే వాడిని. అది 'కింగ్‌డమ్'తో నెరవేరింది. తన సంగీతంతో సినిమాని మరో స్థాయికి తీసుకెళ్ళాడు. ఆ తర్వాత ఇది ఎడిటర్ నవీన్ నూలి 'కింగ్‌డమ్'. నాలో ఒక ఫైర్ ఉంటుంది. మా వాళ్లకి బెస్ట్ ఇవ్వాలని కోరిక



ఉంటుంది. ఈసారి నాకు ఇంత ఫైర్ ఉన్న టీమ్ దొరికింది. అలాగే ఇది నాగవంశీ 'కింగ్‌డమ్'. ఎంతో రిస్క్ చేసి ఈ సినిమా చేశారు. బెస్ట్ అవుట్ పుట్ రావడం కోసం.. ఎక్కడా రాజీ పడకుండా మేము ఏది అడిగితే అది ఇచ్చారు. భాగ్యశ్రీ బోర్సే కొత్తమ్మాయి. కానీ, సినిమా కోసం చాలా కష్టపడుతుంది. రాబోయే రోజుల్లో పెద్ద స్థాయికి వెళ్తుంది. నా సోదరులు సత్యదేవ్, వెంకటేష్ ఇద్దరూ చాలా మంచి నటులు. ఈ సినిమాలో అన్న పాత్ర చాలా ముఖ్యమైనది. ఆ పాత్రలో సరైన నటుడు చేస్తేనే సినిమా పండుతుంది. అలాంటి పాత్ర ఎవరు చేస్తే బాగుంటుందని చాలా చర్చించిన తర్వాత.. సత్యదేవ్ ని ఎంపిక చేశాడు గౌతమ్. షూటింగ్ సమయంలో సత్యదేవ్ నిజంగానే నాకు సోదరుడిలా అనిపించాడు. సత్యదేవ్ అద్భుతమైన నటుడు మాత్రమే కాదు, మంచి మనిషి కూడా. అలాగే వెంకటేష్ అద్భుతంగా నటించాడు. భవిష్యత్ లో బిగ్ స్టార్ కావాలని కోరుకుంటున్నాను. కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన, ఆర్ట్ డైరెక్టర్ అవినాష్ కొల్లా, సినిమాటోగ్రాఫర్స్ జోమోన్, గిరీష్.. ఇలా ప్రతి ఒక్కరూ సినిమా కోసం ప్రాణం పెట్టి పనిచేశారు. రెండు రోజుల్లో 'కింగ్‌డమ్' మీ ముందుకు రాబోతుంది. ఈ సినిమా మీకు నచ్చుతుందని ఆశిస్తున్నాను." అన్నారు. సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ మాట్లాడుతూ.. "తెలుగు సినిమాల పరంగా నా మెంటర్ నాగవంశీ గారు. నా సాంగ్ హిట్ అయితే ఆయన చాలా హ్యాపీగా ఫీలవుతారు. 'కింగ్‌డమ్' లాంటి గొప్ప సినిమాలో నన్ను భాగం చేసిన నాగవంశీ గారికి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ టీమ్ కి నా కృతజ్ఞతలు. సోదరుడు గౌతమ్ దర్శకత్వం వహించిన 'జెర్సీ' చిత్రానికి ఎందరో అభిమానులు ఉన్నారు. 'కింగ్‌డమ్' అంతకుమించిన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది. ఈ సినిమా విడుదల కోసం మేమందరం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. సినిమా అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది. భాగ్యశ్రీ బోర్సే, సత్యదేవ్, వెంకటేష్ అద్భుతంగా నటించారు. ఇండియాలో ఉన్న ఫైనెస్ట్ ఎడిటర్స్ లో నవీన్ నూలి ఒకరు. విజయ్ చాలా మంచి మనిషి. ఇతరుల యోగక్షేమాల గురించి ఆలోచిస్తాడు. నేను ఈ చిత్రం కోసం పని చేస్తున్న సమయంలో.. 'మనకి నిద్ర అనేది ముఖ్యం, తగిన నిద్ర పోతూ విశ్రాంతి తీసుకుంటున్నావని ఆశిస్తున్నాను' అని విజయ్ నుంచి నాకు మెసేజ్ వచ్చింది. అంత గొప్పది విజయ్ మనసు. నేను 'కింగ్‌డమ్' చిత్రం చూశాను. ఈ సినిమా విజయ్ కెరీర్ తో పాటు, నా కెరీర్ లో, గౌతమ్ కెరీర్ లో, నాగవంశీ కెరీర్ లో మైల్ స్టోన్ గా నిలుస్తుంది. ట్రైలర్ కి మంచి స్పందన వచ్చింది. బుకింగ్స్ కూడా బాగున్నాయి. ఈ సినిమా మీకు నచ్చుతుందని ఆశిస్తున్నాను. 'కింగ్‌డమ్' ద్వారా మేము తెలుగు ప్రేక్షకుల కోసం ఓ కొత్త ప్రయత్నం చేశాము. ఈ ప్రయత్నాన్ని మీరు ఆదరిస్తారని నమ్ముతున్నాను. నా కెరీర్ ప్రారంభం నుంచి నా పాటలను తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. మీ వాడిగా భావించి నాపై ప్రేమ కురిపిస్తున్నారు. మీ ప్రేమకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు." అన్నారు.

కథానాయిక భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ.. "జులై 31న విడుదల కానున్న 'కింగ్‌డమ్' కోసం మీతో పాటు నేను కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. గౌతమ్ గారు ఈ సినిమాని అద్భుతంగా రూపొందించారు. ఇందులో పవర్ ఫుల్ పర్ఫామెన్స్ లు చూడబోతున్నారు. ప్రేక్షకులు నాపై చూపిస్తున్న ప్రేమ వల్లే నాకు నటిగా ఇన్ని అవకాశాలు వస్తున్నాయి. ఇలాంటి గొప్ప సినిమాలో విజయ్ లాంటి నటుడితో కలిసి నటించడం సంతోషంగా ఉంది. గౌతమ్ గారు ఎంతో ప్రతిభగల దర్శకుడు. నాకు ఈ అవకాశం ఇచ్చిన నాగవంశీ గారికి కృతజ్ఞతలు. కింగ్‌డమ్ సినిమాకి అనిరుధ్ గారు హార్ట్ బీట్. సత్యదేవ్ గారు అద్భుతంగా నటించారు. జులై 31న థియేటర్లలో కలుద్దాం." అన్నారు.

ప్రముఖ నటుడు సత్యదేవ్ మాట్లాడుతూ.. "కింగ్‌డమ్ లో భాగమైనందుకు చాలా చాలా ఆనందంగా ఉంది. విజయ్ ను నేను చాలా దగ్గర నుంచి చూశాను. చాలా అరుదైన వ్యక్తి. మంచి మనిషి, ఇతరుల గురించి కేర్ తీసుకుంటాడు. విజయ్ ఈ సినిమాతో ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. సామాన్యుడిలా వచ్చి ఒక్కో మెట్టు ఎక్కుతూ 'కింగ్‌డమ్'ను స్థాపించుకున్న విజయ్ అంటే నాకు అపార గౌరవం. విజయ్ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే దేవరకొండ కాదు బంగారుకొండ. అనిరుధ్ ఏది పట్టుకుంటే అది బంగారం. అనిరుధ్ సంగీతం అందించిన సినిమాలో భాగం కావడం గర్వంగా ఉంది. నాగవంశీ గారి గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఎవరైతే కొన్ని సినిమాలు చేయడానికి భయపడతారో.. అలాంటి సినిమాలు నాగవంశీ గారు చేసి హిట్లు కొట్టి, గట్స్ ఉన్న నిర్మాత అనిపించుకున్నారు. విజయ్ తో పాటు ఈ సినిమాను ప్రమోట్ చేసే బాధ్యతను నాగవంశీ గారు తీసుకున్నారు. ప్రతి నటుడు గౌతమ్ దర్శకత్వంలో ఒక్క సినిమా అయినా చేయాలనేది నా అభిప్రాయం. మనలో ఇంత నటన దాగుందా అని మనమే ఆశ్చర్యపోయేలా.. మన నుంచి నటనను రాబడతాడు. భవిష్యత్ లోనూ గౌతమ్ తో సినిమా చేసే అవకాశం రావాలని కోరుకుంటున్నాను. భాగ్యశ్రీ బోర్సే, వెంకటేష్ తో సహా అందరూ అద్భుతంగా నటించారు." అన్నారు.

నటుడు వెంకటేష్ మాట్లాడుతూ, "మలయాళంలో చిన్న చిన్న పాత్రలు చేసుకుంటూ నటుడిగా ప్రయాణం మొదలుపెట్టిన నేను.. ఇప్పుడు 'కింగ్‌డమ్'లో భాగమయ్యాను. ఈ సినిమాలో నటించడం చాలా సంతోషంగా ఉంది. నాకు ఈ అవకాశమిచ్చిన నాగవంశీ గారికి కృతజ్ఞతలు. ఇప్పటిదాకా నేను పని చేసిన బెస్ట్ ప్రొడక్షన్ హౌస్ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. సితారలో మరిన్ని సినిమాలు చేసే అవకాశం రావాలని కోరుకుంటున్నాను. సత్యదేవ్ గారు గొప్ప నటుడు. ఆయన నుంచి నేను ఎంతో నేర్చుకున్నాను. తెలుగులో నేను విజయ్ దేవరకొండ గారితో 'కింగ్‌డమ్' సినిమా చేస్తున్నానని చెప్పినప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు. గౌతమ్ గారు ఈ సినిమాలో నా నటనను మెచ్చుకోవడం గర్వంగా అనిపించింది." అన్నారు.

సుమ కనకాల వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ వేడుకలో నటులు రంగస్థలం మహేష్, రాజ్ కుమార్ కసిరెడ్డి, కళా దర్శకుడు అవినాష్ కొల్లా, కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన, గీత రచయిత కృష్ణకాంత్ తదితరులు పాల్గొని 'కింగ్‌డమ్' చిత్రం ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## హెబ్బా పటేల్, రేఖ నిరోషా, ధనుష్ రఘుముద్ర నటించిన "థాంక్యూ డియర్" చిత్ర ట్రైలర్ విడుదల - ఆగస్టు 1వ తేదీన విడుదల

మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్ పై పప్పు బాలాజీ రెడ్డి నిర్మాతగా తోట శ్రీకాంత్ రచన దర్శకత్వంలో ఆగస్టు 1వ తేదీన



ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం థాంక్యూ డియర్. ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్, రేఖా నిరోషా ముఖ్యపాత్రలు పోషించగా వీర శంకర్ నాగ మహేష్ రవి ప్రకాష్ చత్రపతి శేఖర్ బలగం సుజాత సంక్రాంతి శ్రీనివాస్ నాయుడు తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించనున్నారు. ఈ చిత్రానికి పి.ఎల్.కె రెడ్డి డిఓపిగా పని చేయగా సుభాష్ ఆనంద్ సంగీతాన్ని అందించారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి ఒక పాటను రాకింగ్ స్టార్ మంచు మనోజ్ లాంచ్ చేయగా చిత్ర టీజర్ ను సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ లాంచ్ చేశారు. చిత్ర విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా నేడు థాంక్యూ డియర్ చిత్ర బృందం ఈ చిత్ర ట్రైలర్ ను విడుదల చేయడం జరిగింది.

ఇక ఈ చిత్ర ట్రైలర్ చూస్తుంటే ఇద్దరు అమ్మాయిల మధ్య నలిగిపోయే ఒక ప్రేమికుడు కనిపిస్తున్నాడు. అయితే అప్పటికే రేఖ నిరోషాతో పెళ్లయిన ధనుష్ రఘుముద్రి ట్రైలర్ చూస్తుంటే హెబ్బా పటేల్తో ప్రేమలో పడినట్లు తెలుస్తుంది. వారి ఇద్దరి మధ్య ధనుష్ ఎలా మేనేజ్ చేశాడు ట్రైలర్లో చూస్తుంటే ఎంతో ఆసక్తికరంగా అనిపిస్తుంది. ట్రైలర్ లోని డైలాగులు అటు హాస్యంగా అలాగే ఇటు ట్రెండ్ కు తగ్గట్లు ఉన్నాయి. అదేవిధంగా సినిమాలో ఎన్నో మలుపులతో కూడిన సస్పెన్షన్ ఉన్నట్లు అర్థమవుతుంది. ట్రైలర్ లోని బిజిఎం సినిమాకు ప్లస్ అవ్వడానికి సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ట్రైలర్ విజువల్స్ వస్తుంటే నిర్మాణ విలువలు అద్భుతంగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఎన్నో ప్రేమ కథలు అలాగే సస్పెన్సులను చూసి అలవాటు పడిన ప్రేక్షకులకు ఈ ట్రైలర్ చూస్తుంటే మరొక కొత్త కథను ప్రేక్షకులు అనుభూతి చెందుతారని అర్థమవుతుంది. ఇక ఈ థాంక్యూ డియర్ సినిమా ఎలా ఉండబోతుందో తెలియాలంటే ఆగస్టు 1వ తేదీన వెండితెరపై చూడాల్సిందే.

## పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా క్లైమాక్స్ చిత్రీకరణ పూర్తి

### భావోద్వేగాలు, యాక్షన్ తో కూడిన అద్భుతమైన క్లైమాక్స్ ను రూపొందిన దర్శకుడు హరీష్ శంకర్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. 'గబ్బర్ సింగ్' వంటి సంచలన



విజయం తరువాత పవన్ కళ్యాణ్–హరీష్ శంకర్ కలయికలో వస్తున్న చిత్రం కావడంతో 'ఉస్తాద్ భగత్ సింగ్'పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ తన బాధ్యతలతో బిజీగా ఉన్నప్పటికీ, క్యాబినెట్ సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ, హరి హర వీరమల్లు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నప్పటికీ.. 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పవర్ స్టార్ యొక్క అంకితభావం మరియు కష్టపడి పనిచేసే స్వభావానికి ఇది నిదర్శనంగా చెప్పవచ్చు.

ఈ సినిమా క్లైమాక్స్ చిత్రీకరణను తాజాగా చిత్ర బృందం పూర్తి చేసింది. దర్శకుడు హరీష్ శంకర్ భావోద్వేగాలు మరియు యాక్షన్ తో కూడిన అద్భుతమైన క్లైమాక్స్ ను రూపొందించారు. ఈ చిత్రానికి ప్రధాన బలాలలో ఒకటిగా నిలిచే ఈ అత్యంత పవర్ ఫుల్ సీక్వెన్స్ కు నబకాంత మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. పవన్ కళ్యాణ్ యొక్క అత్యుత్తమ ప్రదర్శనతో ఈ సీక్వెన్స్ అద్భుతంగా వచ్చింది.

చిత్రీకరణ పూర్తయిన తర్వాత, నబకాంత మాస్టర్ బృందానికి మరియు ఫైటర్లు అందరికీ ఫోటోగ్రాఫ్స్ ఇచ్చిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, క్లైమాక్స్ సీక్వెన్స్ అద్భుతంగా రావడానికి కృషి చేసినందుకు వారిని అభినందించారు.


'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు.. మాస్ ప్రేక్షకులు, యాక్షన్ ప్రియులు మెచ్చేలా ఈ చిత్రం ఉంటుందని నిర్మాతలు హామీ ఇచ్చారు.

ఈ చిత్రంలో శ్రీలీల, రాశి ఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. పార్థిబన్, కె.ఎస్. రవికుమార్, రాంకీ, నవాబ్ షా, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్, నాగ మహేష్, టెంపర్ వంశీ తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాకి అత్యున్నత సాంకేతిక బృందం పనిచేస్తోంది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. యువ ప్రతిభావంతుడు ఉజ్వల్ కులకర్ణి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రామ్–లక్ష్మణ్ ద్వయం మరియు నబకాంత మాస్టర్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ చిత్రానికి ఛాయాగ్రాహకుడిగా అయనంక బోస్, కాస్ట్యూమ్ డిజైనర్ గా నీతా లుల్లా, కళా దర్శకుడిగా ఆనంద్ సాయి వ్యవహరిస్తున్నారు.

## అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన 'వార్ 2'లోని హృతిక్, కియారా డ్యూయెట్ సాంగ్ కోసం రంగంలోకి బ్రహ్మాస్త్ర 'కేసరియా' టీం

అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన 'బ్రహ్మాస్త్ర' సినిమాలోని కేసరియా అనే పాట దేశాన్ని ఊపేసింది. మరోసారి అయాన్ తన టీంను 'వార్ 2' కోసం రంగంలోకి దించారు. అయాన్





ప్రస్తుతం 'వార్ 2' పనుల్లో బిజీగా ఉన్నారు. ఇండియన్ ఐకానిక్ స్టార్లైన హృతిక్ రోషన్, ఎన్టీఆర్, కియారా అద్వానీ కాంబోలో 'వార్ 2' సినిమాని యష్ రాజ్ ఫిల్మ్స్ భారీ ఎత్తున నిర్మించింది. ఆగస్ట్ 14న రాబోతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ ఇప్పటికే సోషల్ మీడియాలో సునామీని సృష్టిస్తోంది.

ఇక తాజాగా ఈ మూవీలోని ఓ డ్యూయెట్ సాంగ్ అప్డేట్ వచ్చేసింది. హృతిక్, కియారా మీద చిత్రీకరించే ఈ పాట కోసం తన బ్లాక్ బస్టర్ కేసరియా సంగీత బృందాన్ని రంగంలోకి దించారు. 'వార్ 2'లోని ఈ యుగళ గీతం కోసం ప్రీతమ్, అరిజిత్ సింగ్, అమితాబ్ భట్టాచార్య మళ్ళీ ఒకే చోటకు చేరారు. త్వరలోనే ఈ పాటను సోషల్ మీడియాలో రిలీజ్ చేసి మరింత హైప్ పెంచాలని చిత్రయూనిట్ భావిస్తోంది. 'వార్ 2'లో హృతిక్, కియారా పాత్ర మధ్య ప్రేమను చూపించే అందమైన ట్రాక్‌గా ఈ పాటను కంపోజ్ చేస్తున్నారట. ఇక ఇదే 'వార్ 2' నుంచి వచ్చే మొదటి పాట అవుతుందన్న సంగతి తెలిసిందే. థియేట్రికల్ యాక్షన్ ప్యాక్డ్ 'వార్ 2' ఆగస్టు 14న ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషలలో థియేటర్లలో విడుదల కానుంది.

## సూపర్ స్టార్ రజనీకాంత్, కింగ్ నాగార్జున, లోకేష్ కనగరాజ్, సన్ పిక్చర్స్ 'కూలీ' ట్రైలర్ ఆగస్ట్ 2న రిలీజ్

సూపర్ స్టార్ రజనీకాంత్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'కూలీ'కి లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్ (LCU)తో తన విజయాలని కొనసాగిస్తున్నారు. ప్రతిష్టాత్మక సన్ పిక్చర్స్ బ్యానర్ నిర్మించిన కూలీలో రీసెంట్ కుబేర తో బ్లాక్ బస్టర్ అందుకున్న కింగ్ నాగార్జున పవర్ ఫుల్ పాత్రలో



నటిస్తున్నారు. అలాగే బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్‌ఖాన్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు.ఈ రోజు మేకర్స్ బిగ్ అప్డేట్ ఇచ్చారు. ఎంతగానో ఎదురుచూస్తున్న కూలీ ట్రైలర్ ఆగస్ట్ 2న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. రజనీకాంత్, నాగార్జున, అమీర్ ఖాన్, ఉపేంద్ర.. స్టార్స్ అందరూ పవర్ ఫుల్ లుక్స్ లో కనిపించిన ట్రైలర్ ఎనౌన్స్ మెంట్ పోస్టర్ అదిరిపోయింది .

డి. సురేష్ బాబు, దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ యాజమాన్యంలోని ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఏషియన్ మల్టీప్లెక్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ కూలీ మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది.
ఈ చిత్రంలో సత్యరాజ్, సౌబిన్ షాహిర్, ఉపేంద్ర, శ్రుతీ హాసన్, మహేంద్రన్ వంటి ప్రముఖులు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ గ్రాండ్ గా విడుదల చేయనుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు, టీజర్లు, సాంగ్స్ సినిమాపై భారీ క్రేజ్‌ను నెలకొల్పాయి.
'చికిటు', మోనికా సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. కలానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. అనిరుధ్ సంగీతం, గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ ఫిలోమిన్ రాజ్. ఈ చిత్రం 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756